RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 02.04.2024 | సంపుటి : 10 సంచిక : 263 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

విపక్షాలను ఎన్నికల్లో ఓడించేందుకే ఫోన్‌ట్యాపింగ్

గత ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే ఫోన్‌ట్యాపింగ్ పాల్పడ్డట్టు ఒప్పుకున్న రాధాకిషన్‌రావు

- వారి ఆదేశాలతో ప్రతిపక్షనేతల బంధువుల వద్ద నుంచి డబ్బులు స్వాధీనం
- ఎన్నికలప్పుడు 8 సార్లు టాస్క్‌ఫోర్స్ వాహనాల్లో డబ్బులు తరలింపు
- ఎస్ఐబీ మాజీ చీఫ్ ఆదేశాలతోనే ప్రణీత్‌రావు ఫోన్ ట్యాపింగ్
- టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రిమాండ్‌రిపోర్టులో కీలక విషయాలు బహిర్గతం

సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కీలక మలుపులు తిరుగుతోంది. రాధాకిషన్‌రావు రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు సంచలనాత్మక విషయాలు పేర్కొన్నారు. గత ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే తాము నడుచుకున్నామని అన్నట్లు తెలుస్తోంది. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభాకర్ రావును ఎస్ఐబీ చీఫ్‌గా నియమించగా, అదే సామాజికవర్గానికి చెందిన అధికారులను ఏరి కోరి మరీ ప్రభాకర్ రావు తన టీంలో నియమించుకున్నట్లు నివేదికలో పొందుపరిచారు. ప్రతిపక్ష నేతలు, వారి కుటుంబ సభ్యులు, వారి మద్దతుదారులు, వ్యాపారస్తులతో పాటు బీఆర్ఎస్ విమర్శకులు కూడా అధినేత నియంత్రణలోనే ఉండేలా ఈ బృందం నిఘా పెట్టినట్లు రాధాకిషన్‌రావు రిమాండ్ రిపోర్టులో పోలీసులు వెల్లడించారు.

హైదరాబాద్(జనంసాక్షి):ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇటీవల టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును పోలీసులు అరెస్ట్ చేయగా, ఆయన రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక అంశాలను పొందుపరిచారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 2016లో ఎస్ఐబీ చీఫ్‌గా ప్రభాకర్‌రావును నియమించారని, ఆ తరువాత తన వర్గం వారందరిని ఏకం చేసి ఓటీమ్‌గా ఏర్పరిచి ఒక బృందంలోకి బదిలీ చేయించుకున్నారని తెలిపారు. నల్గొండ నుంచి ప్రణీత్‌రావు, రాచకొండ కమిషనరేట్ నుంచి భుజంగరావు, హైదరాబాద్ సిటి నుంచి తిరుపతన్న, సైబరాబాద్ నుంచి వేణుగోపాల్‌రావును ఎస్ఐబీకి బదిలీ చేయించుకున్నారు. కీలకమైన టాస్క్‌ఫోర్స్ డీసీపీ పోస్టులో బీఆర్ఎస్ అధినేత అదేశాలతో 2017లో రాధాకిషన్‌రావును నియమించారు. శాఖాపరమైన వ్యవహారాలతో పాటు రాజకీయ పరంగా నిఘా పెట్టేందుకు అతనికి ఆదేశాలు జారీ చేశారు.వీరు నలుగురూ తరుచూ కలుస్తూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేసినట్లు రాధాకిషన్‌రావు వెల్లడించారు. దీంతో పాటు వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న గట్టుమల్లును, ప్రభాకరావు ఆదేశాల మేరకు ఎస్ఐబీకి బదిలీ చేశారు. వీరి కార్యకలాపాలను ఇతరులు గమనించకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకునే వారని వెల్లడించారు. ముందు జాగ్రత్త చర్యగా సోషల్‌మీడియా యాప్స్ అయిన వాట్సాప్, సిగ్నల్, స్నాప్‌చాట్‌లలో మాత్రమే తరచూ సంప్రతింపులు జరుపుకున్నట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు రాధాకిషన్‌రావు తన సామాజికవర్గాన్ని మిగతా 2లో..

మిగిలిన స్థానాలపై కాంగ్రెస్ కసరత్తు

4 ఎంపీ సీట్లకు అభ్యర్థుల ఎంపికపై ఢిల్లీలో పార్టీ అగ్రనేతలతో సీఎం రేవంత్,భట్టి సమాలోచనలు

ఖమ్మం సీటుకు పోటాపోటీ

న్యూఢిల్లీ(జనంసాక్షి): తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించాల్సిన నాలుగు ఎంపి స్థానాలు కాకరేపుతున్న వేళ సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలు ఢిల్లీ లో బీజీబీజీగా గడుపుతున్నారు సీట్లపై కాంగ్రెస్ అధిష్టనం కసరత్తు చేయనుంది. ఇకపోతే ఖమ్మం సీటులో పోటీ ఎక్కువగా ఉంది. ఇక్కడ మాకు కావల్సిం దంటే.. మాకు కావాల్సిందేనంటూ బడా నేతలు పట్టుబడుతున్నాయి. ఈ క్రమంలోనే సందట్లో సడేమియాలాగా కొత్త వ్యక్తులు రంగంలోకి దిగుతున్నారు. తెలంగాణలో మిగిలిన 4 స్థానాలపై కాంగ్రెస్ కసరత్తు నిర్వహిస్తోంది. కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటి సాయంత్రం భేటీ కానుంది. కరీంనగర్, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ స్థానాల్లో అభ్యర్థులను అధిష్టానం ఖరారు చేయనుంది. ఇప్పటికే మిగతా13 స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ నాయకత్వం ఖరారు చేసింది. ఖమ్మం సీటు కోసం ముగ్గురు మంత్రుల కుటుంబాలు పోటీ పడుతున్నాయి. పోటీ పడుతున్న వారిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుటుంబం నుంచి తుమ్మల యుగంధర్ ఉన్నారు. ఈ ముగ్గురిని కాదని కాంగ్రెస్ నేత వంకాయలపాటి రాజేందప్రసాద్ కొత్తగా తెరపైకి వచ్చారు. మంత్రుల కుటుంబాలను కాదని వంకాయలపాటి రాజేందప్రసాద్ కు మిగతా 2లో..

పార్లమెంట్ ఎన్నికల తర్వాత భారాస ఖేల్ ఖతం

కేసీఆర్ వల్లే ఇరిగేషన్ రంగంసర్వనాశనం • పంటల బీమా అమలు చేయని ఏకైక రాష్ట్రం తెలంగాణ

అబద్దాలతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లిన ఘనుడు ఆయన • కరువు వచ్చిందే బీఆర్ఎస్ పాలనలో: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్(జనంసాక్షి):కెసిఆర్ హయాంలో ఇరిగేషన్ రంగం సర్వనాశనం అయ్యిందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ రంగంలో కేసీఆర్ చేసిన దోపిడీ దేశంలో ఎవరూ చేయలేదన్నారు. జనగామ, సూర్యపేట జిల్లాలో కేసీఆర్ పర్యటించి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శస్తూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కౌంటర్ ఇచ్చారు. నిన్న కేసీఆర్ అన్ని అబద్దాలే మాట్లాడారని మండిపడ్డారు. గాంధీ భవన్‌లో ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీ కంటే కేసీఆర్ హయాంలో తెలంగాణకు ఎక్కువ ద్రోహం జరిగిందన్నారు. పోలీస్ శాఖను ఎక్కువ మిస్ యూజ్ చేసింది కేసీఆరే అని విమర్శించారు. పోలీసులు న్యూట్రల్‌గా ఉండాలని ఇప్పుడు కేసీఆర్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. కరువు వచ్చింది బీఆర్ఎస్ పాలనలోనే అని... దాన్ని సమర్థవంతంగా డీల్ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు.బీఆర్ఎస్ సర్కార్ హయాంలో రైతులకు పంట బీమా కల్పించలేదని.. .దేశంలో పంట బీమా కల్పించని ఏకైక సర్కార్ బీఆర్ఎస్ దేనని విమర్శించారు. వరదలు, కరువుతో పంట నష్టపోతే.. ఒకటి రెండు చోట్లకు వెళ్లి కేసీఆర్ డ్రామా చేశాడని.. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. మైక్ పని చేయకుంటే కరెంట్ పోయిందంటూ కేసీఆర్ అబద్దాలు మాట్లాడారని.. పవర్ విషయంలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. 24 గంటల పవర్ పాలసీని కొనసాగిస్తున్నాం.. రాష్ట్రంలో పవర్ కట్స్ లేవని మిగతా 2లో..

కేజ్రీవాల్‌కు 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ

లిక్కర్ కేసులో తీహాడ్ జైలుకు తరలింపు

న్యూఢిల్లీ(జనంసాక్షి):మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ కస్టడీని కోర్టు మరోసారి పొడిగించింది. ఈ కేసులో 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ రౌజ్ అవెన్యూ కోర్టు సోమవారం ఉత్తర్వులిచ్చింది. దీంతో ఆయనను తిహార్ జైలుకు తరలించారు. ఈ కేసులో మార్చి 21న కేజీవ్రాల్‌ను ఈడీ అధికారులు మిగతా 9లో..

పదేళ్లు సీఎంగా ఉండి ఇంతలా దిగజారుతారా?

కాంగ్రెస్‌పార్టీలో చేరికలను ఆయన తట్టుకోలేకపోతున్నారు

అకౌంటెంట్‌ను సీఎండీ చేసిన ఘనత కేసీఆర్‌దే:ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

దిల్లీ(జనంసాక్షి): సూర్యాపేటలో భారాస అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందించారు. భారాస నేతలు భారీగా కాంగ్రెస్‌లో చేరుతుంటే ఆయన తట్టుకోలేపోతున్నారని ఎద్దేవా చేశారు.ఆయన మాటల్లో కొంచెమైనా వాస్తవాలు లేవన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. పదేళ్లు సీఎంగా ఉన్న వ్యక్తి ఇంతలా దిగజారుతారా?అని ప్రశ్నించారు. కట్టుకథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నించారని మండిపడ్డారు. మైక్ సమస్య వస్తే..కరెంట్ కోతలు అంటూ అబద్ధాలు మాట్లాడారని చెప్పారు."బొగ్గు లభించే ప్రాంతానికి 350 కి.మీ. దూరంలో యాదాద్రి పవర్ ప్లాంట్ పెట్టారు. దూరంగా ఉండటం వల్ల థర్మల్ ప్లాంటుకు బొగ్గు సరఫరా కోసం భారీగా ఖర్చవుతోంది. పర్యావరణ అనుమతులు పొందటంలో ఆలస్యం వల్ల నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. తెలంగాణకు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉంది. విభజన చట్టం ప్రకారమే రాష్ట్రానికి ఎన్టీపీసీ మంజూరయ్యింది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి ప్లాంట్ నిర్మించాల్సి ఉంది. కానీ, కమీషన్ల కోసం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి పవన్ ప్లాంట్ చేపట్టారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం జరుగుతోంది. గతంలో ఎన్నడూ లేనంతగా నమోదైంది. సరఫరా లేకుంటే ఇంత వినియోగం ఎలా మిగతా 2లో..

కవిత మధ్యంతర బెయిల్ పిటీషన్

విచారణ నాలుగో తేదీకి వాయిదా

న్యూఢిల్లీ(జనంసాక్షి): దిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన భారాస ఎమ్మెల్సీ కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ ఏప్రిల్ 4కు వాయిదా పడింది. తన కుమారుడి పరీక్షల దృష్ట్యా ఈ నెల 16 వరకు బెయిల్ మంజూరు చేయాలని మార్చి 26న మిగతా 9లో..

కేసీఆర్ ప్రజల్లోకి రాగానే కాళేశ్వరం నీరు వదిలారు

- ఇన్నాళ్లూ విమర్శలు చేస్తూ కాలయాపన చేశారు
- పార్లమెంటరీ స్థాయి సమీక్షలో కేటీఆర్ విమర్శలు

నల్లగొండ(జనంసాక్షి):కాళేశ్వరంపై అవాకులు చవాకులు పేలినవారే..కెసిఆర్ రైతల బాట పట్టడంతో నీళ్లు విడుదల చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. విమర్శించిన కాళేశ్వరమే నీళ్లు అందిస్తున్నదని అర్థం అయ్యిందన్నారు. ఈ పని ముందే చేసివుంటే రైతుల పంటలు కాపాడుకునే వారిమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఏక్‌నాథ్ షిండేలు ఉన్నారని.. నీ పక్కనే ఉన్న ఖమ్మం, నల్లగొండ బాంబులతోనే నీకు ప్రమాదం పొంచి ఉందని రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మిగతా 2లో..

కడియం రాజీనామా చేసి మాట్లాడాలి

వరంగల్ పార్లమెంటరీ స్థాయి సమావేశంలో హరీశ్ విమర్శలు

వరంగల్(జనంసాక్షి): స్టేషన్ ఘన్‌పూర్ నుంచి అసెంబ్లీకి ఎన్నికైన కడియం శ్రీహరి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కడియం శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వరంగల్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత కార్యకర్తల్లో జోష్ ఎక్కువగా కనబడుతోంది. కసి ఎక్కువగా కనబడుతోంది. స్టేషన్ ఘన్‌పూర్ ఉప ఎన్నికలో పని చేసిన ఉత్సాహం ఇవాళ మీలో కనబడుతోంది. పార్టీకి ద్రోహం చేసిన కడియం శ్రీహరికి గట్టిగా గుణపాఠం చెప్పాలనే కసి కార్యకర్తల్లో కనబడుతుంది. ఆయన బిడ్డకు ఎంపీ టికెట్ తీసుకుని, అందరితో సమావేశాలు పెట్టించి చివరి క్షణంలో పార్టీ మారారు. మిగతా 2లో..

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు వాయిదా

మహబూబ్‌నగర్(జనంసాక్షి): ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు వాయిదా పడింది. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో మిగతా 2లో..

తీరు మారని చైనా

అరుణాచల్‌లో మరో 30 ప్రాంతాలకు కొత్త పేర్లు

న్యూఢిల్లీ(జనంసాక్షి):వాస్తవాధీన రేఖ వెంబడి సరిహద్దు వివాదం కొనసాగుతున్న వేళ చైనా మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడింది. భాంˇత్‌లో అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్ తమదేనంటూ వితండవాదం చేస్తున్న డ్రాగన్ మరోసారి అక్కడి ప్రాంతాలకు అధికారికంగా పేర్లు పెట్టింది. ఈ మేరకు చైనా పౌర వ్యవహారాల శాఖ ఇటీవల ఈ కొత్త పేర్లను విడుదల చేసినట్లు ఆ దేశ అధికారిక పత్రిక 'గ్లోబల్ టైమ్స్' కథనం వెల్లడిం చింది.అరుణాచల్‌లోని మొత్తం 30 ప్రాంతాలకు చైనా తాజాగా కొత్త పేర్లను పెట్టినట్లు తెలుస్తోంది. వీటిల్లో 11 నివాస ప్రాంతాలు, 12 పర్వతాలు, నాలుగు నదులు, ఒక సరస్సు, ఒక పర్వత మార్గం, కొంత భూభాగం ఉన్నాయని సదరు కథనం మిగతా 2లో..

బీజేపీ మతోన్మాదాన్ని అడ్డుకోవడమే లక్ష్యం

అందుకే కావ్య,నేను కాంగ్రెస్‌లో చేరాం :కడియం

హనుమకొండ(జనంసాక్షి):భాజపా మతోన్మాదాన్ని అడ్డుకోవడం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. లౌకికవాదాన్ని నిలబెట్టుకోవాలనే ఆ పార్టీలో చేరినట్లు చెప్పారు. తన కుమార్తె కావ్యతో కలిసి హనుమకొండలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును ఆయన కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అధికార పార్టీలో చేరినట్లు కడియం తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మరోసారి మోసం చేసేందుకే భారాస అధినేత కేసీఆర్ వస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ఆయనకు ఏటీఎంలా మారిందన్నారు. భారాస ప్రభుత్వ మిగతా 2లో..

కాంగ్రెస్‌కు భారీ ఊరట

- రూ.3500 కోట్ల పన్ను నోటీసులు..
- ప్రతిపక్ష పార్టీపై ప్రస్తుతం చర్యలుండవు
- ఆదాయపు పన్ను విభాగం వెల్లడి

దిల్లీ(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల ముందు వరుస ఐటీ నోటీసులతో సతమతమవుతన్న కాంగ్రెస్ పార్టీకి భారీ ఊరట లభించింది. దాదాపు రూ.3500 కోట్ల పన్ను డిమాండ్ల నోటీసులకు సంబంధించి ప్రతిపక్ష పార్టీపై ప్రస్తుతం ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోబోమని ఆదాయపు పన్ను విభాగం వెల్లడించింది.ఈ మేరకు సుప్రీంకోర్టు కు ఐటీ శాఖ తెలిపింది.పన్ను డిమాండ్ల నోటీసులను సవాల్ చేస్తూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఐటీ విభాగం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. "కాంగ్రెస్ రాజకీయ పార్టీ. ప్రస్తుతం దేశంలో ఎన్నికల ప్రక్రియ జరుగుతున్నందున ఆ పార్టీపై ఎలాంటి బలవంతపు చర్యలకు దిగబోం. మిగతా 2లో..

వాణిజ్య వంటగ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు

దిల్లీ(జనంసాక్షి): హోటళ్లు, రెస్టారంట్లు సహా వాణిజ్య అవసరాల కోసం వాడే వంటగ్యాస్ ధరను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు తగ్గించాయి. దేశ రాజధాని దిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.30.50 తగ్గి మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
02.04.2024

మన విజయం ఇతరులకు ఆదర్శం

ఉప్పల శ్రీనివాస్ గుప్త

హైదరాబాద్(జనంసాక్షి): నాగోల్, బండ్లగూడ సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ ఆవరణలో ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ లీగ్ (సౌత్ జోన్ హైదరాబాద్) విజేతలకు బహుమతులు ప్రదానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐవీఎఫ్-అం తర్జాతీయ వైశ్య ఫెడరేషన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త విచ్చేసి, వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ పోటీలు రెండు రోజుల పాటు మార్చి 30 నుండి మార్చి 31 వరకు నిర్వహించినారు. ఈ పోటీలలో మొత్తం ఫైవ్ స్టేట్స్ సౌత్ స్టేట్స్ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక, కేరళ తమిళనాడు నుంచి క్రీడాకారులు 75 మెంబర్స్ పాల్గొన్నారు.. ఈ పోటీలలో అండర్-16, అండర్-18, అండర్-18+ జూనియర్స్ అండ్ సీనియర్స్ ఉమెన్స్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. టూరిజం పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ... శారీరక శ్రమతో కూడిన క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ క్రీడలు క్రీడాకారులకు ఆనందం, ఆరోగ్యం తో పాటు అందరికి స్ఫూర్తి దాయకంగా ఉంటుంది అన్నారు. ఇలాంటి ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంగా.. ఉన్నత ఆశయంతో అంకితభావంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని, క్రీడాకారులను ప్రోత్సహించాలని అన్నారు. క్రీడాకా రులుగా మీరు సాధించిన ప్రతి విజయం ఇతరులకు ఆదర్శం కావాలని, అదేవిధంగా వారిని ప్రోత్సాహించి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాల్సిన భాధ్యతలు ప్రతి ఒక్కరూ తీసుకొవాలని సూచించారు. ఆరోగ్యవంతంగా జీవించాలంటే అనవసరమైన విషయాలు వదిలేసి మంచి అలవాట్లు, సమయపాలన తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆటల పోటీలు క్రీడాస్ఫూర్తిని పెంచుతాయని, గెలుపు ఓటములు ముఖ్యం కాదని, ప్రతి ఆటను స్పోర్టివ్ గా తీసుకోవాలని ప్రతి ఒక్కరూ కొంత సమయం ఆటల కోసం కేటాయిస్తే ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటారని చెప్పారు. క్రీడాకారులు మంచిగా క్రీడలలో రాణించి జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి , దేశానికి , మన తెలంగాణ రాష్ట్రానికి, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తేవాలని కోరారు. నాకు కూడా క్రీడలు అంటే ఇష్టమని , క్రీడలకు, క్రీడాకారులకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో.. కో ఆర్డినేటర్ డా. మాక్స్వెల్ ట్రావెర్, జి.కృష్ణమూర్తి రీజనల్ డైరెక్టర్, ఆర్.జయకుమార్ కమిషనర్ ,ఓబులేష్,నార్మన్ ఇస్సాకు, అలౌసిఎస్, నితీష్,అనిల్, గౌతమ్, రెడ్డి, సుశీల్ రావు, పాషా, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

తీరు మారని చైనా

పేర్కొంది. ఆ పేర్లు ఏంటనే దానిపై స్పష్టత లేనప్పటికీ.. చైనీస్ క్యారెక్టర్లు, టిబెటన్, పిన్‌యిన్ భాషల్లో వీటిని పెట్టినట్లు సమాచారం. చైనా క్యాబినెట్ నిర్ణయం మేరకు 'జాంగ్‌నన్‌లోని భూభాగాల' పేరుతో కొత్త జాబితాను ఆ దేశం విడుదల చేసింది. మే 1వ తేదీ నుంచి కొత్త పేర్లు అమల్లోకి రానున్నట్లు గ్లోబల్ టైమ్స్ తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్ తమ భూభాగమని చాలా ఏళ్లుగా వాదిస్తున్న చైనా.. ఆ ప్రాంతాన్ని 'జాంగ్‌నన్' అని పిలుస్తోంది. అక్కడి ప్రాంతాలకు డ్రాగన్ ఇలా పేర్లు పెట్టడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. 2017లో తొలిసారిగా ఆ రాష్ట్రంలో 6 ప్రాంతాలకు చైనీస్ పేర్లను విడుదల చేసింది. ఆ తర్వాత 2021లో 15 ప్రాంతాలకు రెండోసారి పేర్లు పెట్టింది. ఇక, గతేడాది ఏప్రిల్‌లో 11 ప్రాంతాలకు చైనీస్, టిబెటన్, రోమన్ అక్షరాలతో కూడిన పిన్‌యిన్ భాషల్లో అధికారిక పేర్లను ఖరారు చేసింది. చైనా తీరును గతంలోనే భారత్ పలు మార్లు ఖండించింది. పేర్లు మార్చినంత మాత్రాన ఆ ప్రాంతాలు భారత్‌లో భాగం కాకుండా పోవని, నిజాన్ని మార్చలేరని స్పష్టం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ తమ దేశ అంతర్భాగమేనని తేల్చి చెప్పింది. ఇదిలా ఉండగా.. ఇటీవల ఆ రాష్ట్రంలో మోదీ పర్యటనను బీజింగ్ ఖండించిన విషయం తెలిసిందే. అప్పుడు కూడా న్యూఢిల్లీ గట్టిగా బదులిచ్చింది.

రాహుల్ వ్యాఖ్యలపై ఈసీకి భాజపా ఫిర్యాదు

దిల్లీ(జనంసాక్షి): ఎటువంటి మ్యాచ్ ఫిక్సింగ్ లేకుండా భాజపా 400 సీట్ల లక్ష్యాన్ని అందుకోవడం అసాధ్యమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈవిషయంలో ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని భాజపా ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. అనంతరం కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పురి నేతృత్వంలోని బృందం మీడియాతో మాట్లాడింది."నిన్న జరిగిన ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ.. ఈ లోక్‌సభ ఎన్నికలు మ్యాచ్ ఫిక్సింగ్ అన్నారు. కేంద్రప్రభుత్వం ఎన్నికల సంఘంలో తన మనుషుల్ని మోహరించిందన్నారు. ఈవీఎంల విశ్వసనీయతనూప్ర శ్నించారు. ఎన్నికల తర్వాత రాజ్యాంగంలో మార్పులు చేస్తారని మాట్లాడారు.

విపక్షాలను ఎన్నికల్లో ఓడించేందుకే ఫోన్‌ట్యాపింగ్

అడ్డుపెట్టుకుని, అప్పటి ప్రభుత్వ పెద్దల అండదండలతో సర్వీస్ 2020 ఆగష్టులో ముగిసినా, మరో మూడేళ్లు టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీగానే కొనసాగినట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. మరోవైపు ప్రభాకర్‌రావు ప్రోద్బలంతోనే ఎస్ఐబీలోకి వచ్చిన ప్రణీత్‌రావు అతని అడుగుజాడల్లోనే నడిచాడని, ప్రభాకర్‌రావు ఐజీ అయిన తర్వాత ఎస్ఐబీలో ప్రత్యేక ఎస్ఓటి బృందాన్ని ఏర్పాటు చేశారని స్పష్టం చేశారు. వీరి ముఖ్య లక్ష్యం ప్రతిపక్ష నాయకులతో పాటు బీఆర్ఎస్ రెబల్స్ పై నిఘా పెట్టడమని తేల్చారు. జనంలో పేరున్న నాయకులు, క్యాడర్ ఉన్న వారిని గుర్తించడమే లక్ష్యంగా పనిచేసినట్లు రాధాకిషన్‌రావు విచారణలో వెల్లడించారని రిపోర్ట్‌లో పేర్కొన్నారు. ఎస్ఐబీ, టాస్క్‌ఫోర్స్‌లోనూ పనిచేసేందుకు, ప్రభాకర్‌రావు వారికి అనుకూలంగా పనిచేసే వారిని నియమించుకున్నట్లు వెల్లడించారు. మాజీ అదనపు ఎస్పీ వేణుగోపాల్‌రావు, భుజంగరావు, తిరుపతన్నలు ఇతర అధికారులు ప్రభాకర్‌రావు బృందంలో ఉన్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ మూడోసారి గెలుపొందేందుకు ప్రతిపక్ష నేతలు, వారి మద్దతుదారులు, కుటుంబ సభ్యులు, వ్యాపారస్తులు, బీఆర్ఎస్ విమర్శకులతో పాటుగా గులాబీ పార్టీ నేతలు కూడా అధినేత నియంత్రణలోనే ఉండేలా ఈ బృందం నిఘా పెట్టిట్లు రాధాకిషన్‌రావు రిమాండ్ రిపోర్టులో పోలీసులు వెల్లడించారు. దీంతో పాటు నేరుగా బీఆర్ఎస్ అధినేతకు ఎప్పటికప్పుడు నివేదించినట్టు కూడా పోలీసులు తేల్చారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు 2018 ఎన్నికల సమయంలో ప్రణీత్‌రావు టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావుకు కొంత సమాచారాన్ని పంపాడు. రాంగోపాల్‌పేట పరిధిలోని ప్యారడైస్ వద్ద భవ్య సిమెంట్స్ అధినేత భవ్య ఆనంద్ ప్రసాద్‌కు చెందిన రూ. 70లక్షలు సీజ్ చేశారు. ఆ సమయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఆయన పోటీ చేస్తున్నారు. దుబ్బాక ఉప ఎన్నికల సమయంలోనూ ట్యాపింగ్ చేసిన సమాచారాన్ని ప్రణీత్‌రావు, రాధాకిషన్‌రావుకు పంపగా బీజేపీ నుంచి పోటీ చేస్తున్న రఘునందన్‌రావు బంధువులకు చెందిన కోటి రూపాయలను రాధాకిషన్‌రావు అతని బృందం బేగంపేట పరిధిలో స్వాధీనం చేసుకుంది. మునుగోడు ఉపఎన్నికల సమయంలోనూ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు ప్రణీత్‌రావు తన టాస్క్‌ఫోర్స్ బృందాన్ని రంగంలోకి దింపాడు. శ్రీనాథ్‌రెడ్డి అనే ఇన్స్పెక్టర్ ద్వారా గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెక్కీ నిర్వహించారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అనుచరులు అయిన గుంట సాయికుమార్‌రెడ్డి, మహేష్, వెన్నం భరత్‌లను అడ్డగించి వారి నుంచి రూ. 3.50 కోట్లు స్వాధీనం చేసుకున్నారని రాధాకిషన్‌రావు రిమాండు రిపోర్ట్‌లో వివరించారు. ఈ మొత్తం వ్యవహారంలో నాటి అధికార పార్టీ సుప్రీమ్ ఆదేశాల మేరకు వీరంతా నడిపించి, ప్రతిపక్షాలను దెబ్బతియ్యటం, బీఆర్ఎస్‌కు అన్ని రకాలుగా సహకారం అందిస్తూ, మూడవ సారి అధికారం లక్ష్యంగా పనిచేసినట్టు పోలీసులు అభిప్రాయపడ్డారు.

మిగిలిన స్థానాలపై కాంగ్రెస్ కసరత్తు

టికెట్ ఇచ్చే అవకాశం ఉంది. వరంగల్ స్థానం కోసం జరుగుతున్న సుదీర్ఘ కసరత్తు నిర్వహించనుంది. డి. సాంబయ్య, డా. పరమేశ్వర్, సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ సహా పలువురు నేతలు టికెట్ ఆశిస్తున్నారు. తాజాగా కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కడియం చేరిక నేపథ్యంలో వరంగల్ సీటుపై ఆసక్తి పెరిగింది. మాదిగ వర్గానికి ఈ సీటు ఇవ్వాలని మాదిగ జేఏసీ డిమాండ్ చేస్తోంది. కడియం కుటుంబాన్ని మాదిగ వర్గంగా పరిగణించకూడదని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నుంచి ప్రవీణ్ రెడ్డి, సంతోష్ కుమార్ టికెట్ ఆశిస్తున్నారు. తీన్మార్ మల్లన్న పేరు తాజాగా తెరపైకి వచ్చింది. హుస్నాబాద్ స్థానాన్ని అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొన్నం ప్రభాకర్ కోసం ప్రవీణ్ రెడ్డి వదులుకున్నారు. ముగ్గురిలో అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతోందన్నది ఆసక్తికరంగా మారింది. అసదుద్దీన్ ఓవైసీ పోటీ చేస్తున్న హైదరాబాద్ స్థానం కోసం టెన్నిస్ స్టార్ సానియా మీర్జాతో పాటు షానవాజ్ తుబసం పేర్లను పరిశీలిస్తున్నారు. పెండింగ్ లో ఉన్న ఈ నాలుగు స్థానాలతో పాటు సికింద్రాబాద్ అభ్యర్థి మార్పుపై చర్చించే అవకాశం ఉంది. దానం నాగేందర్ పేరును అధిష్టానం ఇప్పటికే ప్రకటించింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ రాజీనామా చేయలేదు. ఆయనను మార్చే పక్షంలో పరిశీలనలో బొంతు రామ్మోహన్ సహా మరికొందరి పేర్లున్నాయి.

వాణిజ్య వంటగ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు

రూ.1,764.50కు చేరింది. రాష్ట్రాలను బట్టి ఈ తగ్గింపులో మార్పు ఉంటుంది. పట్నాలో గరిష్ఠంగా ఒక్కో సిలిండర్‌పై రూ.33 వరకు తగ్గింది. హైదరాబాద్‌లో రూ.32.50 తగ్గి రూ.1,994.50కు, విశాఖపట్నంలో రూ.32 తగ్గి రూ.1,826.50కు చేరింది. కొత్త ధరలు నేటి నుంచే అమల్లోకి రానున్నాయి. మరోవైపు ఐదు కిలోల ఫ్రీ ట్రేడ్ ఎల్‌పీజీ ధరను సైతం రూ.7.50 తగ్గించారు. మార్చి 1న వాణిజ్య వంటగ్యాస్ ధరను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు పెంచిన విషయం తెలిసిందే. ఒక్కో సిలిండర్‌పై రూ.25 మేర పెంచాయి. ప్రతినెలా 1వ తేదీన గ్యాస్ ధరలను కంపెనీలు సవరిస్తుంటాయి. అంతర్జాతీయ మార్కెట్లోని ధరలకు అనుగుణంగా మార్పులు చేస్తుంటాయి. ఈసారి లోక్‌సభ ఎన్నికలకు ముందు తగ్గింపు నిర్ణయం వెలువడటం ప్రాధాన్యం సంతరించుకుంది.

పదేళ్లు సీఎంగా ఉండి ఇంతలా దిగజారుతారా?

జరి గింది? ఏప్రిల్, మే నెలలోనూ సరిపడా విద్యుత్ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాం. దేశమంతా గ్రిడ్ అనుసంధానం 2013లోనే యూపీఏ ప్రభుత్వం చేసింది. పదేళ్లలో పాలనలో కేసీఆర్ ఎన్ని హామీలు నెరవేర్చారో చెప్పాలి. అందరికీ రెండు పడకగదుల ఇళ్లు నిర్మించి ఇచ్చారా? ప్రతి మండలంలో బాలబాలికలకు ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు, ప్రతి నియోజకవర్గంలో కేజీ టూ పీజీ విద్యాలయాలు నిర్మించారా? దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశారా? రైతులకు రుణమాఫీ ఐదేళ్లలో పూర్తి చేశారా? వర్షాకాలంలో అధికారంలో ఉన్నది ఎవరు? వాననీటిని రిజర్వాయర్లలో నింపే పరిస్థితి లేకుండా చేసిందెవరు? ప్రపంచంలోనే అత్యద్భుతం అని చెప్పిన కాళేశ్వరం కుంగిపోయింది. అన్ని లెక్కలతో చర్చకు రావడానికి నేను సిద్ధం" అని భట్టి విక్రమార్క సవాల్ విసిరారు.

అకౌంటెంట్‌ను సీఎండీ చేసిన ఘనత కేసీఆర్‌దే: భట్టి

విక్రమార్క మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో వాటర్ మేనేజ్‌మెంట్ లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఎండిన పంటలను పరిశీలించిన తర్వాత సూర్యాపేటలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై భట్టి సోమవారం ఢిల్లీలో స్పందించారు.' చలికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. మా పాలనలో ఇంకా వర్షాకాలం రానే రాలేదు. కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ అని డబ్బా కొట్టారు అది కూడా కూలిపో యింది. నీళ్లు ఉంటే ఇప్పటికే అది మొత్తం కూలి పోయేది. కేసీఆర్ హయాంలో అప్పులు చేసి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. యాదాద్రి థర్మల్ ప్రాజెక్టుపై ప్రస్తుతం ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉంది. కేసీఆర్ పదేళ్లలో ఎస్ఎల్‌బీసీ ఒక్క కిలోమీటర్ కూడా తవ్వలే దు. కాళేశ్వరం కార్పొరేషన్ బకాయిలు చెల్లిస్తాం. డిఫా ల్ట్ కాబోము. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ జరుగు తోంది. ఐఐటీలో చదివిన ఐఏఎస్‌లను డిస్కంలకు చీఫ్‌లను చేశాం. కేసీఆర్ మాత్రం ఒక అకౌంటెంట్‌ను సీఎండీ చేశారు' అని భట్టి విమర్శించారు.

కాంగ్రెస్‌కు భారీ ఊరట

దీనిపై తుది తీర్పు వచ్చేదాకా ముందస్తు చర్యలు చేపట్టం" అని తెలిపారు. అనంతరం ఈ పిటిషన్‌పై విచారణను న్యాయస్థానం జులై 24వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల ఐటీ విభాగం కాంగ్రెస్‌కు వరుసగా నోటీసులు పంపిన సంగతి తెలిసిందే. 2017-18 నుంచి 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీలతో కలిపి రూ.1,823 కోట్లు చెల్లించాలని గత శుక్రవారం నోటీసులిచ్చింది. అనంతరం 2014-15 నుంచి 2016-17 మదింపు సంవత్సరాలకు సంబంధించి మరో రూ.1744 కోట్లు కట్టాలని ఇంకో తాఖీదు పంపింది. ఈ నోటీసుల ప్రకారం కాంగ్రెస్ పార్టీ మొత్తం రూ.3,567 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆదాయపుపన్ను బకాయిలు చూపించి కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి ఐటీ అధికారులు రూ.135 కోట్లను రికవరీ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. లోక్‌సభ ఎన్నికల వేళ "పన్ను ఉగ్రవాదం"తో ప్రధాన ప్రతిపక్షాన్ని ఆర్థికంగా కుంగదీయాలని కేంద్రం కుట్రలు పన్నుతోందని కాంగ్రెస్ ఆరోపించింది.

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు వాయిదా

మంగళవారం జరగాల్సిన ఈ ప్రక్రియను జూన్ 2వ తేదీకి వాయిదా వేయాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. గత గురువారం ఈ స్థానానికి ఉప ఎన్నిక పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఉమ్మడి జిల్లా పరిధిలో 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆయా పురపాలక సంఘాల కౌన్సిలర్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎక్స్‌అఫీషియో సభ్యులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను మహబూబ్‌నగర్ బాలుర జూనియర్ కళాశాలలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన ఎమ్మెల్సీకి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. మన్నె జీవన్‌రెడ్డి(కాంగ్రెస్), నవీన్‌కుమార్‌రెడ్డి (భారాస), సుదర్శన్‌గౌడ్ (స్వతంత్ర అభ్యర్థి) బరిలో ఉన్నారు.

బీజేపీ మతోన్మాదాన్ని అడ్డుకోవడమే లక్ష్యం

హయాంలో రైతులను పట్టించుకోలేదని ఆరోపించారు. రాష్ట్రంలో వచ్చిన కరవుకు గత ప్రభుత్వమే కారణమన్నారు. ఆ పార్టీ నేతలు ధర్నా చేస్తే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించారు.

కేసీఆర్ ప్రజల్లోకి రాగానే కాళేశ్వరం నీరు వదిలారు

హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీతో రేవంత్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని, ఈ ఐదేండ్లు ఆయనే పాలించి, హామీలు అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో ఏర్పాటు చేసిన నల్లగొండ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వంద రోజులు గడుస్తున్నప్పటికీ రుణమాఫీ చేయలేదు. రైతుబంధు ఇవ్వలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం పై గ్రామాల్లో రైతులు కుతకుత ఉడుకుతున్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టండి అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంటడు. చెప్పుతో కొట్టమన్న ఆయన అహంకారానికి ఓటు అనే ఆయుధంతో వేటు వేయండి. రైతుబంధు దుబారా అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటుండు. అహంకారంగా మాట్లాడే ఈ జిల్లా నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రూ. 2 లక్షల రుణమాఫీ కావాలంటే, రూ. 15 వేల రైతుబంధు ఇవ్వాలంటే, వరి ధాన్యానికి బోనస్ రూ. 500 ఇవ్వాలంటే బీఆర్ఎస్‌కు ఓటేయాలి. కాంగ్రెస్‌కు ఓటేస్తే.. తాము ఏవీ అమలు చేయకున్నా.. మళ్లీ మాకే ఓటేశారని తప్పించుకు తిరుగుతారు. సీఎం రేవంత్ జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నా అంటుండు. తనకు తెలిసి జేబు దొంగలు తిరుగుతారు ముఖ్యమంత్రులు తిరుగరని కేటీఆర్ తెలిపారు. పేగులు కట్ చేసి మెడలో వేసుకుంటా అంటుండు. అది ముఖ్యమంత్రి చేసే పనా.. అది బోటి కొట్టేడు చేసే పని. సెక్రటేరియట్‌లో లంకె బిందెలు ఉన్నాయకున్నా.. ఇక్కడ ఖాలీ బిందెలు ఉన్నాయి. అయినా లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారు.. అని కేటీఆర్ ప్రశ్నించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెళ్లి నితిన్ గడ్కరీ వద్ద నేనొస్తా నేనొస్తా అని అంటున్నారట. రుణమాఫీ చేయ్. 18 ఏండ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 2500 ఇస్తానని చెప్పావు. రైతుబంధు రూ. 15 వేలు ఇస్తా అన్నావు.. దాని కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఆటో డ్రైవర్లు రోడ్ల మీద పడి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. ఆటో డ్రైవర్లకు నెలకు రూ. 10 వేలు ఇచ్చి ఆదుకోవాలి. దమ్ముంటే ఈ పనులు చేసి చూపించు అని కేటీఆర్ సవాల్ చేశారు. పొంకనాల పోతిరెడ్డి మాటలు విని ప్రజలు మోసపోయారు. నిజం నిలకడ మీదనే తెలుస్తుంది. ఇదే తెలంగాణ ప్రజలు ప్రేమతో, దయతో పదేండ్లు బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగాన్ని తలపించింది. ఇక బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే.. బీజేపీకి బీ టీమ్ బీఆర్ఎస్ అని రాహుల్ గాంధీ నుంచి రేవంత్ దాకా మాట్లాడారు. ఇవాళ రాహుల్ మాట్లాడుతూ.. మోదీ దొంగ అంటడు. రేవంత రెడ్డేమో మోదీ మా పెద్దన్న అని అంటుండు. అదానీ ఫ్రాడ్ అని రాహుల్ అంటుంటే.. అదానీ మా ఫ్రెండ్ అని రేవంత్ అంటుండు. లిక్కర్ స్కాం లేదు.. కేజీవ్రాల్‌ను అరెస్టు చేయడం అన్యాయం అని రాహుల్ అంటుండు. లిక్కర్ స్కాం నిజమే. కవిత అరెస్టు కరెక్ట్ అని రేవంత్ అంటుండు. గుజరాత్ ఓ ఫేక్ మోడల్ అని రాహుల్ అంటడు.. తెలంగాణను గుజరాత్ మోడల్‌లా చేస్తా అని రేవంత్ అంటున్నాడు. రేవంత్ రాహుల్ కోసమా, మోదీ కోసమా పని చేసేది. ఒక్క ఓటు కాంగ్రెస్‌కు వేసినా అది బీజేపీకి పోతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఇదే రేవంత్.. షెల్టర్, భవిష్యత్, కేసుల నుంచి బయటపడటం కోసం బీజేపీలో చేరుతారు. ఈ మాట పదిసార్లు అన్నాను. కానీ ఈ విషయంలో మాత్రం రేవంత్ స్పందించడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ నిన్నటి పర్యటన వీడియోలు చూస్తే నల్గొండ జిల్లాలో ఎలా ఓడిపోయామో తెలియడం లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పదేళ్ల నిజం ముందు వంద రోజుల అబద్దాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మోసపోయినోళ్లు బీఆర్ఎస్ ఓటేయాలని.. రుణమాఫీ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలన్నారు. కరెంటు, నీళ్లు ఇవ్వక పోయినా, పంటలు ఎండినా కాంగ్రెస్‌కే ఓటు వేస్తే ఐదేళ్లు తప్పించుకుంటారన్నారు. తప్పు ప్రజలది కాదు. కేసీఆర్ మనల్ని నమ్ముకున్నాడు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి మనం తీసుకెళ్లలేకపోయాం. అందువల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని కేటీఆర్ తెలిపారు. తుంగతుర్తి, సూర్యాపేటలో కేసీఆర్ పర్యటన సందర్భంగా జనంలో ఆ ఎమోషన్ చూస్తుంటే.. అసలు నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఎందుకు ఓడిపోయిందనేది అర్థం కాలేదు. ఓటమి గల కారణాలపై ఈ వంద పది రోజుల్లో వేల మందితో కూర్చొని మాట్లాడుకున్నాం. ఏం జరిగిందని విశ్లేషించుకున్నాం. నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ సభలకు హాజరైనప్పుడు.. ఆ జనాన్ని చూసి బీఆర్ఎస్ గెలుస్తుందని నమ్మాం. ర్యాలీలు, సభలకు వచ్చిన జనాలను, వారి ఉత్తేజాన్ని చూసిన తర్వాత నల్లగొండలో 12 లో 8 సీట్లు గెలుస్తామన్న విశ్వసాంతో ఉన్నాం. కానీ ఫలితాలు దానికి భిన్నంగా వచ్చాయన్నారు.

కడియం రాజీనామా చేసి మాట్లాడాలి

ఇలాంటి ద్రోహులకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు హరీశ్‌రావు. పార్టీ మారడమంటే కార్యకర్తల మనోస్థైర్యాన్ని దెబ్బతీయడం, పార్టీని అవమానపరచడమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో శ్రీహరికి ఏం తక్కువ చేయలేదు. డిప్యూటీ సీఎంగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ, ఎంపీగా అవకాశాలు ఇచ్చింది పార్టీ. ఆయన జీవితాంతం రుణపడి ఉన్న కూడా పార్టీకి తక్కువే. పార్టీ మారేది లేదు.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని పలు వేదికలపై చెప్పారు. అవసరమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటాను కానీ పార్టీ మారనని పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. ఇప్పుడు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. నీతి, నిజాయితీ, విలువలు ఉంటే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. పలు సందర్భాల్లో కడియం శ్రీహరి రేవంత్ రెడ్డిని దొంగతో పోల్చారు. సెక్రటేరియట్‌లో లంకె బిందెలు ఉన్నాయనకున్న రేవంత్ మాటలకు కడియం కౌంటర్ ఇచ్చారు. రేవంత్ ఓ దొంగ అని తీవ్ర విమర్శలు చేసిన కడియం.. ఇవాళ అదే దొంగతో కాంగ్రెస్ కండువా కప్పించుకున్నాడు. ఈ వయసులో ఇంత దిగజారుడు రాజకీయాలు అవసరమా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమం ప్రారంభించిన నాడు పట్టుమని పది మంది లేరు. జయశంకర్ సార్ దీవెనతో ఉద్యమాన్ని ప్రారంభించి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు కేసీఆర్. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తప్పకుండా అధికారంలోకి వస్తుంది. చరిత్ర చూస్తే కాంగ్రెస్ గవర్నమెంట్ ఏ రాష్ట్రంలో కూడా ఐదేండ్లు కంటే ఎక్కువ లేదు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఐదేండ్లు మాత్రమే ఉంది. హిమాచల్ ప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు హరీశ్‌రావు. రాష్ట్రంలోని బీజేపీ నేతలకు హరీశ్‌రావు చురకలంటించారు. వీళ్లే భక్తులు అన్నట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మనం కూడా దేవుళ్లను పూజిస్తామని, తాను రెండు నిమిషాల్లోనే హనుమాన్ చాలీసా చదివేస్తానని హరీశ్‌రావు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. పదేండ్ల బీజేపీ పాలనలో తెలంగాణకు చేసిందేమీ లేదు. బీజేపీ మ

ఖైరతాబాద్ కాంగ్రెస్ కా కాన్‌దాన్

- నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు నాయకులు కరువు
- పార్లమెంటు ఎన్నికల్లో గట్టిదెబ్బ ఖాయం!

ఖైరతాబాద్, ఏప్రిల్ 01 (జనంసాక్షి) : ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘోర ఓటమి కావడంతో ఆ పార్టీ నాయకులు ఇంకా జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారం లేకపోవడంతో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ వైపు చూస్తుండడంతో ఒక్కొక్కరు పార్టీని వీడుతున్నారు. ముఖ్యంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఏకంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెసులో చేరడంతో ద్వితీయ శ్రేణి నాయకులు అయోమ యంలో పడ్డారు. పార్టీని నడిపించే నాయకులు లేకపోవడంతో నియోజకవర్గంలోని కార్యకర్తలు డీల పడిపోయారు. ఇన్నాళ్లు బీఆర్ఎస్ పార్టీని నమ్ముకొని దానం నాగేందర్‌ని గెలిపిస్తే ఎవరికి చెప్పకుండా కాంగ్రెస్‌కు వెళ్లిపోవడంతో నియోజకవర్గంలో పార్టీ బలహీన పడిపోయింది.

పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తుండడంతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావు కు మద్దతుగా ప్రచారం చేయ డానికి కార్యకర్తలు కరవడంతో బీఆర్ఎస్ అధిష్టానం పార్టీని చక్కదిద్దడంలో ప్రయత్నాలు మొదలు పెట్టిన ముందుకు సాగడం లేదు. పార్టీలో ఎవరు ఉంటారో తెలియని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ అధికారం రావడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి విజయా రెడ్డి పార్టీని బలోపేతం చేయడానికి కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నది. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగేందర్ ను అధిష్టానం పెద్దగా పట్టించుకోకపో వడంతో అతని అనుచరుల సైతం అయోమయంలో పడ్డారు. పార్టీ వీడి రెండుకి చేరిన రేవడిగా తయారయ్యారు. నియోజకవర్గంలో ఉన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేరింది. పార్లమెంటు ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ దూకుడుగా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో వెళ్తుండడం బీఆర్ఎస్ పార్టీకి మైనస్ గా మారింది. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని నడిపించే నాయకుడే లేకపోవడంతో కాంగ్రెస్ జోరు కొనసాగుతుంది. దీంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి విజయ రెడ్డి తో కలిసి పనిచేయడానికి సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ దూకుడుతో బీఆర్ఎస్ పార్టీ బేజారు అవుతుంది. ఇప్పటికే ఫోన్ టాపింగ్ కేసులో ఆ పార్టీ అగ్రనేతలు అరెస్టయ్యే అవకాశం ఉండడంతో ? బీఆర్ఎస్ పార్టీ నీ వీడడానికి నాయకులు, కార్యకర్తలు సిద్ధమవుతున్నారు. దీన్నిబట్టి నియోజకవర్గంలో పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ కూడా గల్లంతయ్యి అవకాశాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో మరో అగ్రనేత కేకే త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్న ప్రచారం జరుగుతుండడంతో బీఆర్ఎస్ పార్టీకి పుండు మీద కారం చల్లినట్లు అవుతుంది. ఇక బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో కనుమరుగయ్యే పరిస్థితి తలెత్తుతుంది.

చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి

కేసీఆర్ గిఫ్టిగా ఇద్దాం

- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి

చేవెళ్ల, ఏప్రిల్ 1 (జనంసాక్షి) : చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించి కేసిఆర్ కు గిఫ్టుగా ఇద్దామని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్ లో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తో పాటు ఎమ్మెల్సీలు దయానంద్ గుప్తా, సురభి వాణిదేవి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ గా, ఎమ్మెల్సీగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీగా గెలుపొందిన నాయకులు పార్టీని వదిలిపోయారని, బీసీ నేతకు కేసిఆర్ అవకాశం కల్పించాలని కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని సూచించారు. 96 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, ఆ కులాల సమస్యలను అప్పటి ప్రభుత్వం తీసుకువెళ్లిన ఘనత జ్ఞానేశ్వర్‌కు దక్కుతుందన్నారు. అంత మంచి వ్యక్తిని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా పంపించినందుకు బీఆర్ఎస్ అధినేత కేసిఆర్‌కు చేవెళ్ల గడ్డ నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. తెలంగాణ అంటే తపన, ఆరాటం, తెలంగాణ ప్రజలు బాగుండాలని నిరంతరం ఆలోచించే ఏకైక వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. ఈ నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ వచ్చినంక కరెంటు కట్ అవుతుంటే రైతులు కన్న ఎక్కువ కేసీఆర్ బాధపడుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోదాను మరిచి మాట్లాడు తున్నారని, ఇంకా ఆయన పిసిసి అధ్యక్షుడిగా, ప్రతిపక్ష నాయ కుడిగా ఉన్నట్లు మాట్లాడడం ప్రజలు గమనిస్తున్నారని తెలిపా రు. కెసిఆర్ నిషాన చెరిపేస్తామని మాట్లాడుతున్నారని, అది సాధ్యం కాదన్నారు. బీఆర్ఎస్ నుంచి కొంతమంది వెళ్ళిపోతున్నారని అన్నారు.

కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలో కేంద్ర సీఐఎస్ఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 01 (జనం సాక్షి) : రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ కు విచ్చేసిన సీఐఎస్ఎఫ్ బలగాలతో సోమవారంనాడు త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌ల పరిధిలో, గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కరీంనగర్ గాంధీ చౌరస్తా వద్ద ప్రారంభమై కిసాన్ నగర్, ప్రవిస్తా రోడ్ మీదుగా కార్ఖానాగడ్డ, నాఖా చౌరస్తా పలు ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ నందు సీఐఎస్ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు, స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సీఐఎస్ఎఫ్ సేవలు వినియోగించనున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్, కంపెనీ కమాండంట్ విక్రాంత్, అసిస్టెంట్ కమాండంట్ విజేందర్, ఇన్స్పెక్టర్‌లు జాన్ రెడ్డి (త్రీ టౌన్), ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రంలో అధికారంలోకి రానున్న కాంగ్రెస్

- కెసిఆర్ అప్పుల తెలంగాణ చేశాడు
- అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ కు రైతులు గుర్తుకు రాలేదు
- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- వరంగల్ ఓసిటీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం

వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 01 (జనం సాక్షి) : రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించి కేంద్రంలో అధికారంలోకి రానున్నట్లు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ నగరంలోని ఓ సిటీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, కడియం కావ్య లతో కలిసి మంత్రి కొండా సురేఖ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 10 సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ప్రగతి భవన్, ఫామ్ హౌస్ లకే పరిమితయుమయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 117 రోజుల్లోనే 5 గ్యారెంటీలను అమలు చేసిందని వివరించారు. గత ప్రభుత్వం ఎలాంటి హామీల నెరవేర్చలేదని సురేఖ అన్నారు. అప్పుల తెలంగాణ చేసిన ఘనత కేసిఆర్ కి దక్కింది అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. లిక్కర్ స్కామ్ లో కవిత జైలుకి వెళ్లడం కేటీఆర్ ఫోన్ టాపింగ్ లో కూడా జైలుకు వెళ్లే అవకాశం ఉన్నట్లు వివరించారు. గత ప్రభుత్వం పర్వాలకు పంటలు మునిగిపోతే నష్టపరిహారాన్ని రైతులకు ఇవ్వలేదని గుర్తు చేశారు. మొత్తం మీద కేసీఆర్ ప్రజలను మోసం చేసే పరిపాలన చేశారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ కు రైతులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బిజెపి కూడా కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల నిర్ణయం ప్రకారమే పరిపాలన జరుగుతుందని అన్నారు. సాంకేతిక కారణాల వల్ల కరెంటు పోవడం జరుగుతుందని వివరించారు. గత ప్రభుత్వం చేసిన కుంభకోణాలపై విచారణ జరుగుతుందని తప్పు చేసిన వారు ఎవరైనా జైలుకేల్లక తప్పదని మంత్రి కొండా సురేఖ చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి కేటీఆర్ చేసే వ్యాఖ్యలు సరైనవి కావని ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. కాంగ్రెస్ ఎల్లవేళలా ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను బాధను తీర్చుతుందని కొండా సురేఖ వివరించారు.

రాజకీయ పక్షాలన్నీ వికలాంగుల

మ్యానిఫెస్టో అంశాలను చేర్చాలి

- విశాఖలో దివ్యాంగుల హక్కుల సంఘాల డిమాండ్

మంథని, ఏప్రిల్ 1 (జనంసాక్షి) : దేశంలో ఉన్న దాదాపు కోటి మందికి పైగా జనాభా ఉండి ఓటర్ల లో 20 శాతం పైగా ఉన్న 21 రకాల వైకల్యం కలిగిన దివ్యాంగుల హక్కుల కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక మ్యానిఫెస్టోను అన్ని రాజకీయ పక్షాలు కూడా రాబోయే ఎన్నికల్లో తమ తమ పార్టీల మ్యానిఫెస్టోలో చేర్చాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ పట్టణం లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో వికలాంగుల నెట్వర్క్ పూర్ణమిధం నిర్వహణలో నేషనల్ సెంటర్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఫర్ డిసెబుల్డ్ పీపుల్ న్యూ ఢిల్లీ వారి సౌజన్యంతో నేడుఏర్పాటు చేసిన దక్షిణ భారత ప్రాంతీయ సదస్సులో "రాజకీయ క్షేత్రంలో దివ్యాంగుల పాత్ర" అన్న అంశంపై జరిగిన సెమినార్ లో రెండు రాష్ట్రాల ప్రతినిధులు,పలు వికలాంగుల హక్కుల సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెమినార్ లో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ.. వికలాంగుల హక్కులలో భారత దేశం గణనీయమైన ప్రగతి సాధించినప్పటికీ ,వికలాంగులను రాజకీయంగా చేర్చుకోవడం ఒక సవాలుగా మారి,10 మిలియన్లకు పైగా నమోదిత ఓటర్ల తో రాబోయే ఎన్నికల్లో గణనీయమైన ఎన్నికల శక్తిని సూచిస్తారని,అందుకు వారికి రాజ్యాధికారం లో భాగస్వామ్యం కల్పించాలని,దేశంలో కోటికి మందికి పైగా జనాభా ఉన్న వికలాంగుల అభివృద్ధి కోసం సమగ్రమైన మ్యానిఫెస్టోను దాదాపు 15 వేల మంది వ్యక్తుల సలహాలతో తయారు చేశామని,ఇది సక్రమంగా అమలు కావాలంటే ప్రతి రాజకీయ పార్టీలు కూడా వికలాంగుల కోసం తమ మ్యానిఫెస్టోలో ఈ పది అంశాలను చేర్చాలని పలువురు డిమాండ్ చేశారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో కూడా 21 రకాల వికలాంగులను పోలింగ్ బూత్ ల వారీగా గుర్తించి...వారి వారి వైకల్యాలు బట్టి అనుకూల ఓటింగ్ సౌకర్యాలు కల్పించాలని ఎన్నికల అధికారులను కోరారు. ఈ సందర్భంగా వికలాంగుల మ్యానిఫెస్టో పోస్టర్ ను ప్రతిని అవిష్కరించారు. ఈ సెమినార్ కార్యక్రమంలో న్యూ ఢిల్లీ కి చెందిన ఎన్.సి.పి.ఇ.డి.పి. ప్రతినిధి అక్షయ్, జాతీయ వికలాంగుల నెట్వర్క్ తెలుగు రాష్ట్రాల ఇంచార్జీ నల్గొండ శ్రీనివాసులు, సంస్థ ప్రతినిధి ఇనుముల సతీష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జీ జీలకర్ర రమణ, పూర్ణమిధం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కావ్య పూర్ణిమ, వైజాగ్ వాలంటీర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.సతీష్ తదితరులతో పాటు పలు వికలాంగ సంఘాల ప్రతినిధులు,ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు

- 'వెలిచాల' గెలుపే లక్ష్యంగా మంత్రి పొన్నం వ్యూహరచన

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 01 (జనం సాక్షి) : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్రావును ప్రకటించడంతో గత కొన్ని రోజులుగా ఉన్న ఉత్కంఠకు తెరపడింది. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి సమావేశమై కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వెలిచాల పేరును ప్రకటించడంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సఫలీకృతమయ్యారు. రెడ్డి, వెలమ, బీసీ సామాజికవర్గాలకు చెందిన అభ్యర్థులలో ఎవరికి అవకాశం కట్టబెట్టాలన్న విషయంలో పలు సర్వేలు, అభిప్రాయ సేకరణ చేస్తూ తర్జనభర్జన పడ్డ కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం చివరికి వెలిచాల రాజేందర్ రావు కే అభ్యర్థిత్వాన్ని కట్టబెట్టాలని నిర్ణయం తీసుకుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలతో కలిసి వెలిచాల రాజేందర్రావుకే టికెట్ ఇవ్వాలని కోరుతూ... ప్రతిపాదన చేశారు. అనూహ్యంగా తీన్మార్ మల్లన్న పేరు తెరపైకి వచ్చి జోరుగా చర్చ సాగినా చివరకు మంత్రి పొన్నం ప్రతిపాదన వైపే కాంగ్రెస్ పెద్దలు మొగ్గు చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపాదానో మూర్షీ, సహ ఇన్చార్జి రోహిత్ చౌదరి కూడా వెలిచాల రాజేందర్రావు అభ్యర్థిత్వానికి ఓకే తెలిపారు. వెలిచాల రాజేందర్ రావుకు కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంతో రాష్ట్రంలో వెలమ సామాజికవర్గానికి కూడా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఒక స్థానం కేటాయించినట్లు చర్చ జరుగుతుంది.

నేటి నుండి ప్రచారానికి సర్వం సిద్ధం

కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జిగా మంత్రి పొన్నం ప్రభాకర్ ను అధిష్టానం నియమించడంతో వెలిచాల అభ్యర్థిత్వం అప్పుడే దాదాపుగా ఖరారు అయింది. మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనతో నేటి (ఈనెల 2) నుండి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేందుకు వెలిచాల రాజేందర్ రావు సర్వం సిద్ధం చేసుకున్నారు. ఏయే అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏయే రోజు ప్రచారం నిర్వహించాలో పక్కా ప్రణాళికతో ముందుకు సాగనున్నారు.

పార్లమెంటు ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

- వేసవిని దృష్టిలో పెట్టుకుని పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి
- బొమ్మెర పోతన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

పాలకుర్తి, ఏప్రిల్ 01 (జనంసాక్షి) : మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికలను సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ పిఓ,పిఓలకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పి ఓ, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణ మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, పాలకుర్తి నియోజకవర్గం ఏఆర్ఓ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు మంచినీటితోపాటు కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంల పట్ల ప్రతి అధికారి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఈవీఎంల పట్ల పవర్ పాయింట్ చేసి అవగాహన కల్పించారు. బమ్మెరలో పోతన మందిరాన్ని టూరిజం ప్యాకేజీ ల పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. బడ్జెట్ సరిపడా నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. టూరిజం ప్యాకేజీ లో చేపడుచున్న బొమ్మెర పోతన పర్యాటక పనులను పరిశీలించారు. పోతన సాగు చసిన పొలంతో పాటు వ్యవసాయ బావిని, అక్షరాభ్యాస కేంద్రాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం తగదని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ డి ఎస్ వెంకన్న, తహసీల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎలక్షన్ డిటి రామారావు, రోడ్లు, భవనాల శాఖ డీఈ జీవన్ కుమార్, ఈఈ హుస్సేన్, ఆర్ఐలు శరత్ చంద్ర, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయని
ప్రజాప్రతినిధులను రీకాల్ చేయాలి



సార్వత్రిక ఎన్నికల్లో 'అసెంబ్లీ 'లోకసభ సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులు గెలిచిన తర్వాత తాము ఎన్నికల సమయంలో ఓటర్లకు ఇచ్చిన వాగ్దానాలు హామీలుమేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను నిర్ణీత కాల వ్యవధిలో అమలు చేయడంలో విఫలమైతే చట్టసభకు ఎన్నికైన అభ్యర్థి అధికార దుర్వినియోగానికి అవినీతికి పాల్పడితే ఎన్నుకున్న నియోజక వర్గ "ఓటర్లు కౌన్సిల్ గా" ఏర్పడి ప్రజాభిప్రాయం ద్వారా పదవీచ్యుతున్ని చేసే "రీకాల్ చేసే విధానాన్ని" చట్ట రూపంలోఅమలు చేయడానికి ప్రజా ప్రాతినిధ్య చట్టానికి సవరణచెయ్యాలి. రీకాల్ విధానం సుపరిపాలన అభివృధి చెందిన దేశాలలో రీకాల్ విధానం అమలులో ఉంది.ఆ దేశాలలో చట్టసభ సభ్యుల్లో పారదర్శకత జవాబు దారీతనం .వుండడం వల్ల సుపరిపాలన 'సుస్తిరాభివృద్ధి సంక్షేమం' ప్రగతి 'పురోగతి పరుగులు పెడుతుంది.

ఎన్నికల సంఘం పరిధిలోకి చేర్చి చట్ట ప్రకారం నేర ఛరితుల అభ్యర్థిత్వాన్ని రద్దు చేసే సమగ్రమైన ఎన్నికల సంస్కరణలు న్యాయ సంస్కరణలు చేపట్టే అధికారం సి.ఇ.సి కి దాఖలు పరచాలి. చట్ట సభలకు ఉత్తమ ప్రజా ప్రతినిదులు ఎన్నిక కావటానికి న్యాయ పాలన సంస్కరణలు ప్రభుత్వం చేపట్టాలి. ఆదునిక డిజిటల్ సాంకేతిక తతో అభ్యర్థుల ఎంపిక ప్రతి రాజకీయ పార్టీఎన్నికలకు 6 నెలల ముందు ఆధునిక డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఉత్తమ అభ్యర్థుల గుర్తింపు ఎంపిక కొరకు నియోజక వర్గ ఓటర్ల అభిప్రాయాలను సేకరించాలి. ఓటర్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలి. నియోజక వర్గంలో ఓటర్ల ప్రథమ ప్రాధాన్యం పొందిన అభ్యర్థికి టికెట్లు ఇచ్చే విధానాన్ని అమలు చేస్తే టికీట్ కొరకు డబ్బులు ఇచ్చి కొనుక్కునే సంస్కృతికి తెరబడుతుంది. మేధావులు రాజ్యాంగం పట్ల చట్టాల పట్ల అవగాహన వున్న రాజనీతి వేత్తలు చట్ట సభలకు ఎన్నికై మెరుగైన సమాజ ఆవిర్భావానికి దోహదపడే అవకాశాలు ఏర్పడతాయి. ప్రజా విశ్వాసం వున్న ఉత్తమ వ్యక్తులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైతె రాజ్యాంగ లక్ష్యాలు ఉద్దేశాలు నెరవేరి సమాజం సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. ఈ విధానం ద్వారా ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని రాజకీయాలలో ధనికులు ప్రాబల్యాన్ని కార్పొరేట్ సంస్థలఅధినేతల ప్రవేశాన్ని అడ్డుకోవచ్చు.

సిఇసి ఎన్నికలు ప్రశాంతగా నిర్వహించాలి

ఓటర్లు సరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉండేలా ఎన్నికల సంఘం వెబ్‌సైట్లలో అన్ని అంశాలను పొందుపరచాలి. ఓటరు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రశాంత వాతావరణములో ఓటు వేసే పరిస్థితులు సి .ఇ.సి కల్పించాలి .అప్పుడే ఓటరు సరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉంటుంది.గెలిచిన అభ్యర్థి అవినీతికి పాల్పడినట్లైతే ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఓటర్లు రీకాల్ చేసుకొని మరొకరిని ఎన్నుకునే వెసులుబాటు కల్పించాలి. దీనివల్ల అధికార దుర్వినియోగం రాజకీయ అవినీతిని అరికట్ట వచ్చును. ప్రస్తుతం కొన్ని దేశాల్లో "రీకాల్ సిస్టమ్ "అమలులో ఉంది. ఇలాంటి దేశాలలో మాత్రమే సుపరిపాలన పరుగులు పెడుతుంది. ప్రభుత్వం మెరుగైన ప్రజా ప్రాతినిధ్య చట్టాల కోసం రాజ్యాంగ నసవరణ చెయ్యాలి.

పాలిటికల్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు చెయ్యాలి

కేంద్ర' రాష్ట్ర 'ప్రభుత్వాలు ఉద్యోగుల నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్' స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్స్ నిర్వహించిన అర్హత పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు ఉద్యోగాల్లో నియమించిన విధంగా ప్రభుత్వం "అల్ ఇండియా పొలిటికల్ సర్వీస్ కమిషన్" ఏర్పాటు చేసి పరీక్షల్లో అర్హత పొందిన అభ్యర్థులు మాత్రమే సార్వత్రిక ఎన్నికల్లో చట్ట సభలకు జరిగే ఎన్నికల్లో పోటీ చేసే విధంగా విధి విధానాలు రూపొందించాలి. మేధావులు, యువత రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించాలి. యువత తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఆసక్తి చూపాలి . సమర్థులను చట్ట సభలకు సభ్యులుగా ఎన్నుకోవాలి. జాతి తల రాతను మార్చేది రాజకీయాలే అన్న స్పృహ ఓటర్లలో ముఖ్యంగా యువతలో కలుగాలి.దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచే శక్తి యువతరందే అన్న వాస్తవాన్ని విస్మరించరాదు. యువత దేశ భవిత అన్న వాస్తవాన్ని మరువరాదు.యువత నవ రాజకీయాలకు నేతృత్వం వహించి ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్య లక్ష్యాల సాధనకు పునరంకితం కావాలి.

- నేదునూరి కనకయ్య
తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు
కరీంనగర్ 9440245771

ఒంటరి బిఆర్ఎస్!

బిఆర్ఎస్ రాష్ట్రంలో, దేశంలోని అన్ని కూటముల నుంచి దూరమై పోయిందా? బిఆర్ఎస్‌ను ఎవరూ దగ్గరికి రానీయడం లేదా?మాజీ సీఎం కేసీఆర్ తో కనీసం మాట్లాడడానికి కూడా ఇష్టపడడం లేదా? ఎందుకు ఇలాంటి పరిస్థితి వచ్చింది! ఇదే నేపథ్యంలో బిఆర్ఎస్ ఖాళీ అవుతున్నది! దీనికి ఆధినేత అధికారంలో ఉన్నప్పుడు పాల్పడిన విధానలే కారణమా?

దేశంలో ఒకప్పుడు విపక్షాలను ఏకం చేసి ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటుకు కొన్ని రాష్ట్రాలు తిరిగి, అక్కడి సీఎం లను కలిసిన మాజీ తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రస్తుతం దాదాపు ఒంటరిగా అయిపోయారు. ఆదివారం ఢిల్లీ లోని రామ్ లీల మైదానం లో జరిగిన ఇండియా కూటమి బహిరంగ సభలో ఢిల్లీ సీఎం కేజీరీ వాల్, ఝార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సురేన్‌ల అరెస్ట్‌ల మీద మాట్లాడిన నాయకులు, ప్రస్తుతం జైలులో ఉన్న తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కూతురు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురించి ఒక్కరు కూడ మాట్లాడలేదు. కనీసం సంఘీభావం తెలిపిన వారు లేరు! మొత్తంగా కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీ,ఆర్జెడి,తృనముల్ కాంగ్రెస్, ఉద్దవ్ ఠాక్రే కు చెందిన శివసేన, శరద్ పవార్, ఆమ్ ఆద్మీ పార్టీ, సిపిఐ, సిపిఐ(ఎం), సిపిఐ ఎమ్మెల్, మాజీ జమ్మూ, కశ్మీర్ సీఎం లు ఫారుక్ అబ్దుల్లా, మఫ్టీ మహమ్మద్, ఝార?ండ్ ముక్తి మోర్చా,డిఎంకె పార్టీ ల నేతలు,పంజాబ్ సీఎం, ఝార?ండ్ సీఎం లు పాల్గొన్నారు.ప్రముఖులే అందరూ పాల్గొన్నారు.అయినా మాట్లాడిన వారిలో ఎవ్వరు కూడ కనీసం కవిత పేరు ఎత్తలేదు! బిఆర్ఎస్ అధికారం లో ఉన్న కాలం లో ఫోన్ టాపింగ్ చేసిన కేసు కూడా సీఎం కేసీఆర్ పాలన మీద ఎన్నో అనుమానాలను ప్రజల ముందు ఉంచింది. ల్యాండ్ స్కాములు సైతం ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. అహంకారం తో కూడిన మాజీ సీఎం కెసిఆర్ పాలనకు సంబందించిన అరాచక, అవినీతి, అశ్రీత పక్షపాత వ్యవహారం, తానా షాహిగిరి కి సంబందించిన విషయాలు వారి ప్రభుత్వం కుప్ప కూలిన నేపథ్యంలో వెలుగు చూడడంతో, ఆ పార్టీ ని వీడుతున్న వారి సంఖ్య కూడ పెరిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులను వెతికే పరిస్థితి ప్రస్తుతం కనిపిస్తున్నది.

నియంతల పరిస్థితి ఇంతే

ప్రపంచంలో నియంతల కు పట్టిన గతే ప్రస్తుతం బిఆరెస్ కు పట్టింది. అధికారం పదవులు ఎప్పటికి శాశ్వితం కావు! విషయం కేసీఆర్ కు తెలియదు అని అనుకోలేము! తాను అధికారం లో ఉన్నపుడు విపక్షం ను తొక్కి పెట్టిన కేసీఆర్ ఇటీవల ఒకసారి ప్రతిపక్షం ఉండాలని, లేకుంటే అధికారం లో ఉన్నవాళ్లు సరిగా పని చేయరని అన్నారు. ఇప్పుడు కేసీఆర్ కు విపక్షం లో ఉన్నందుకు, విలువలు, విపక్షం ప్రాధాన్యత గుర్తుకు వచ్చిందా!అప్రజాస్వామ్య పాలన చేసిన మీరు, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడడం విస్మయం, విచిత్రమే మరి! ఫక్తు అధికారం లో ఉన్న వారి మీద బురుద జల్లే పనిని పెట్టుకోకుండా, మీ అధికారం ను జనం ఎందుకు? వద్దు అనుకున్నారో? తెలుసుకునే ప్రయత్నం చేస్తే మంచిది. ఇప్పటికైనా నేల మీదికి వచ్చి, నిజంగా గత మీ పాలన కోసం, ఇప్పుడు పాలన కోసం, విపక్షం లో మీరు ఉన్నారు, మీ పార్టీ గురించి జనం ఏమి అనుకుంటున్నారో తెలుస్తుంది. ఇప్పటి కైనా ఆత్మ విమర్శ చేసుకునే ప్రయత్నం చేయండి!ప్రస్తుతం బిఆర్ ఎస్ తన స్వయం కృతాపరాదం కారణంగా రాష్ట్రం లోనే కాదు,

కవిత అరెస్ట్ మీద స్పందన కరువు!

భారతదేశం రాజకీయాల్లోను ఒంటరి అయ్యింది!కవిత అరెస్ట్ మీద కనీస స్పందన లేదు!రామ్ లీల మైదానంలో అంత పెద్ద సభ లో మీ పేరు ఎత్తే వారు కనిపించక పోవడం ఆందోళన కలిగించే విషయమే! ఎందుకంటే కేజీరీ వాల్ అరెస్ట్ కూడ కవిత అరెస్ట్ అయిన మద్యం స్కాం కేసుకు సంబందించిన ఆరోపణ లోనే, కేసు అదే! అయినా కవిత పేరు ఎత్తలేదు!దీనికి కారణం ను కేసీఆర్ తెలుసుకోవాలి! గత అనుభవాల నుంచి గుణపాఠాలు నేర్చుకుంటే మంచిది!ఎందుకో గాని కేసీఆర్ మాటల్లో ఇప్పుడు ఆ పంచ్ లేదు! పసలేని ఆయన మాటలు వినే పరిస్థితి తెలంగాణ సమాజం లో కనిపించడం లేదు. నిజాయితీ తో కూడిన మాటలు అస్సలు బిఆర్ఎస్ నేతల్లో కనిపించడం లేదు!తన, తన పార్టీ భవిష్యత్తు పైన ఇప్పుడు కేసీఆర్ ఆందోళన పడే పరిస్థితి రావడం, నిజంగా ఆందోళనకరమైన పరిణామమే, అనక తప్పదు!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

మొబైల్ మాయలో నేటి యువత

ప్రపంచంలో అనేక విషయాల మార్పులతో పాటు,శాస్త్ర సాంకేతికతలో, వైజ్ఞానిక రంగంలో నూతన ఒరవడికి దారులు ఏర్పాడ్డాయి.ప్రస్తుత్త కాలంలో అతి ప్రధానంగా తీవ్రమైన ప్రభావం చూపుతూ సమాజానికి అదుపుతప్పిన సరికొత్త అలవాట్లను పరిచయం చేస్తున్న సాంకేతిక సాధనాలలో ఒకటి మొబైల్. దీనిని చరవాణి,దూరవాణి,సెల్ ఫోన్ అని వివిధ పేర్లతో పిలువబడుతున్న దీని లక్ష్యం మాత్రం ఒక్కటే. దూరంగా ఉన్న వాళ్ల క్షేమ సమాచారాన్ని, వివిధ విషయాలను తెలుసుకోవడం.కానీ నేటి కాలంలో ఈ మొబైల్స్ వల్ల దూరంగా ఉన్న వాళ్ల విషయాలను తెలుసుకోవడం దేవుడుయేరుగు పక్కన ఉన్న వారిని, చుట్టూ ఉన్న పరిసరాలను పట్టించుకోవడమే కరువుయింది. ఈ మధ్య కాలంలో అనగా కొన్ని సంవత్సరాల నుండి మొబైల్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. ఒక సర్వే ప్రకారం మన భూలోక జనాభా 7 బిలియన్లు అయితే అందులో 5బిలియన్ల మొబైల్స్ వాడకంలో ఉన్నాయాట! ఈ ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒకరికి సెల్ ఫోన్ అనేది ఒక అత్యవసర వస్తువుగా మారిపోయింది. నేటి సమాజంలో ఉన్నతమైన స్థాయిలో ఉన్న వ్యక్తిని మొదలుకొని స్కూల్ కి వెళ్ళే పిల్లవాడికి,కాలేజీ కి వెళ్ళే యువతీయువకులకి, వృద్దాప్యదశలో ఉన్న వృద్ధుల వరకూ మొబైల్స్ వినియోగం ఊపందుకుంది. మంచి ఆలోచనాలతో, ఒక గొప్ప ఆశయంతో కనుగొని మొబైల్స్ ను వాడుకోవడానికి శాస్త్రవేత్తలు అందుబాటులోకి తీసుకచ్చారు. కానీ నేటి తరాన్ని,సమాజాన్ని ప్రస్తుత్తం ఆ మొబైల్స్ దారుణంగా వాడుకుంటున్నాయి.గంటల కొద్దీ అనవసరమైన విషయాల గురించి, పనికిమాలిన అవసరాల గురించి చాలా మంది మొబైల్స్ తో ఆడుకుంటున్నారు. మొబైల్స్ కి అనుసంధానం అయిన వివిధ సోషల్ మీడియాకు సంబంధించిన ఫేస్ బుక్,వాట్సాప్,ఇన్ స్టాగ్రామ్ ఇలా మొదలైన వాటిలో విద్వేషపూరితమైన, అసందర్భమైన విషయాలను అనేక రకాలుగా పోస్టు పెడుతూ వికృతనాదాన్ని పొందుతున్నారు. కొంత మంది మాత్రం ఎదుటి వాళ్ల మనోభావాలను విలువలను గాలికి వదిలేసి స్టేటస్ లు, ఫోటోలు, వీడియోలు అప్‌లోడ్ చేస్తూ రాక్షసానాదం పొందుతున్నారు. మితిమీరిన పోకడలతో, ఎక్కువ సమయం మొబైల్ వినియోగం పై ప్రతి ఒకరం దృష్టి పెట్టి,ఎవరికి వారు నిత్య జీవితంలో మొబైల్ వాడకం పట్ల నియంత్రణ కలిగి ఉండి ఉన్నతమైన విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని అలవర్చుకోని మంచి నడవడికకు నాందిఅవ్వాలి.అవసరాలకు అనుగుణంగా సాంకేతికతను, మొబైల్స్ ను వినియోగించాలి.అది అందరికీ ఆర్యోగకరం, ఆదర్శనీయం. వీని వాడకం తగ్గించాలి. అవసరం మేరకే వాడేలా నిర్ణయం తీసుకోవాలి.వారం లో ఒక్క రోజు అయిన పూర్తిగా సెల్ ఫోన్ ముట్టకుండా వుండాలి.సొల్లు కబుర్లు మానివేయాలి. ముఖ్య విషయములు మాత్రమే మాట్లాడాలి. చిన్న పిల్లలకి సెల్ ఫోన్లు ఇవ్వకుం డా తల్లి దండ్రులు జాగ్రత్త పడాలి.

- కామిడి సతీష్ రెడ్డి,
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
9848445134

ఫిత్రా పరమార్థం

పవిత్ర రమజాన్ మాసంలో ఆచరించబడే అనేక ఆరాధనల్లో 'ఫిత్రా" ఒకటి. ఫిత్రా అన్న పదం ఇఫ్తార్ నుండి వచ్చింది. ఫిత్ అంటే శాబ్దిక అర్థం ఉపవాస విరమణ అన్నమాట. 'సదఖయే ఫిత్' అంటే రోజా విరమణకు సంబంధించిన దానం అని అర్థం. ధర్మ శాస్త్ర పరిభాషలో "సదఖయే ఫిత్' అంటే ఉపవాస దీక్షలు పాటించేటప్పుడు జరిగిన లోపాలకు, పొరపాట్లకు పరిహారంగా రమజాన్ నెలలో విధిగా చెల్లించవలసిన దానం అన్నమాట. రోజాలు విధిగా నిర్ణయించిన నాటి నుండే ఫిత్రాలు కూడా తప్పనిసరిగా చెల్లించాలని ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఆదేశించారు. ఆ కాలంలో ప్రజలు ముఖ్య ఆహారంగా వినియోగించే పదార్థాలనే పరిగణనలోకి తీసుకొని ఫిత్రాలు చెల్లించేవారు. హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ(ర) ఇలా చెప్పారు: "ప్రవక్త వారి కాలంలో మేము ఈదుల్ ఫిత్ (పండుగ) దానంగా ఒక 'సా' పరిమాణమంత పదార్థాలను ఇచ్చే వాళ్ళం. ఆ కాలంలో యవలు, ఎండుద్రాక్ష, ఖర్జూరం, జున్ను తదితరాలు ముఖ్య ఆహార పదార్థాలుగా ఉండేవి."

'సా' అంటే పావుతక్కువ రెండు శేర్లు

మారిన కాలాన్ని, నేటి పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకొని ఏ రూపంలో అయినా ఫిత్రాలు చెల్లించవచ్చు. ఫిత్రాల వల్ల రెండు రకాల లాభాలున్నాయి. ఒకటి రోజాలను ఎంత నిష్టగా పాటించినా, మానవ సహజ బలహీనత వల్ల ఏవో చిన్న చిన్న పొరపాట్లు జరుగుతూనే ఉంటాయి. వాటికి పరిహారంగా ఈ ఫిత్రాలు ఉపయోగపడతాయి. వీటి వల్ల రోజాలు పవిత్రతను, పరిపూర్ణతను సంతరించుకొని స్వీకార భాగ్యానికి నోచుకుంటాయి. రెండు- ఫిత్రాల వల్ల సమాజంలోని పేద, బలహీన వర్గాలకు కాస్తంత ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది. తద్వారా వారు కూడా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోగలుగుతారు. ఈ కారణంగానే ప్రవక్త మహనీయులు ఫిత్రా దానాన్ని 'తూమతుల్లిల్ మసాకీన్' అన్నారు. అంటే 'దీనులు, నిరుపేదల భృతి' అని అర్థం. అందుకే ప్రవక్త మహనీయులు ఫిత్రా దానాలను ఉపవాసులకే పరిమితం చేయకుండా, ఈ పరిధిని విస్తరించారు. అంటే ఉపవాసం ఉన్నా లేకపోయినా అందరూ ఫిత్రా చెల్లించాలి. కుటుంబంలో ఎంత మంది ఉంటే, వారందరి తరపున కుటుంబ యజమాని ఫిత్రా చెల్లించాలి. పండుగ నమాజు కంటే ముందు జన్మించిన శిశువు తరపున కూడా తల్లిదండ్రులు ఫిత్రా చెల్లించాలి. పండుగ కంటే ముందే ఈ బాధ్యత నేరవేర్చుకోవాలి. కనీసం ఒక వారమో, మూడు నాలుగు రోజుల ముందో చెల్లిస్తే లబ్దిదారులు పండుగ సామగ్రి కొనుక్కోవడానికి వీలుగా ఉంటుంది. పండుగ సంతోషంలో అందరినీ భాగస్వాములను చేయడమే గదా అసలు ఉద్దేశ్యం. ఆహార పదార్థాలు, వస్త్రాలు, నగదు ఏ రూపంలో అయినా ఫిత్రా చెల్లించవచ్చు. కనుక పవిత్ర రమజాన్ మాసంలో చిత్తశుద్ధితో అన్ని రకాల ఆరాధనలు ఆచరిస్తూ, ఫిత్రాలను కూడా బాధ్యతాయుతంగా నెరవేర్చాలి. ఈ పవిత్ర నెలలో ఏదో ఒక రకంగా, ఎంతోకొంత ప్రయోజనం చేకూర్చి, తమ పరిధిలో కొందరి మోముపైనైనా చిరునవ్వులు చూడగలిగితే అంతకంటే మహా భాగ్యం ఇంకేముంటుంది. అల్లాహ్ అందరికీ రమజాన్ మాసాన్ని సద్వినియోగం చేసుకునే సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుకుందాం.

- ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్
మజ్లిస్ తహఫుజీ ఖత్మె నబువ్వత్ రిలీజియస్ ట్రస్టు
ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు
హిర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ.. ప్రిన్సిపాల్
మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్, రేకుర్తి
కరీంనగర్

ఎలక్టోరల్ బాండ్లు.. కార్పొరేట్ల ఎన్నికల పండుగలు

అవినీతిని అంతమొందిస్తాననీ, బయట స్విస్ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనం తెప్పించి భారతీయ సహోదరుల ఖాతాల్లోకి నేరుగా వేసేస్తానన్న ప్రధాని మాటలు ఇంకా ప్రజలు మరిచిపోలేదు. బయట నల్లధనం మాట అటుంచి, అది వస్తుందా లేదా అన్నమాట పక్కన పెట్టి, మనదేశంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎలక్టోరల్ బాండ్ల విషయంలో ఏం జరుగుతోంది? అత్యంత భారీ స్థాయిలో కార్పొరేట్లు ఎలక్టోరల్ బాండ్లు కొన్నారు. దాన వీర శూర కర్ణుల్లా రాజకీయ పార్టీలకు దానం చేశారు.

1950లో రాజ్యాంగం అమలు చేసుకున్నాం . భారతదేశాన్ని ఇలా పరిపాలించడానికోసమా? మరి ప్రజా సంక్షేమం ఎక్కడికి వెళ్ళింది? ప్రజలకు ఏవేవో రాయితీలు ఇచ్చేస్తే సరిపోతుందా? కార్పొరేట్లు, రాజకీయ పార్టీలు కుమ్మక్కై విపరీతమైన డబ్బుతో ఎన్నికల ప్రజాస్వామ్యాన్ని అత్యంత కాన్ఫీ వ్యవహారంగా మార్చేస్తూ, ఒక పరిశ్రమగా మార్చేస్తూ ప్రజలకు ఏవేవో చిన్నచిన్న రాయితీలు పడేస్తూ కొనసాగించడమేనా ప్రజాస్వామ్యం అంటే? భారతదేశ ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యమని, ఈ ప్రజాస్వామ్యం నుండి బయటి దేశాలు చాలా నేర్చుకోవాలని మనం అప్పుడప్పుడు వింటుంటాం. ఇలాంటి ప్రజాస్వామ్యం కోసమా ప్రజలు వేచి చూసేది? నేర్చుకోవాల్సింది? కార్పొరేట్లు దానధర్మాలు చేయడం అన్నది ఊరికేనా? ఏ రకమైన ప్రయోజనాలు వారికి ఉండవా? ఇంత అధిక స్థాయిలో కార్పొరేట్లు ఎలక్టోరల్ బాండ్లు కొని ఆయా పార్టీలకు దానం చేయడం ఏ విధమైన ప్రయోజనాల కోసం? ప్రజా వ్యతిరేకమైన కార్పొరేట్ అనుకూలమైన పాలసీ నిర్ణయాలలో ఏ రకమైన పాత్రను ఈ ఎలక్టోరల్ బాండ్లు పోషించాయి? ఈరోజు భారతీయ పౌరుడి మెదడులో వస్తున్న ప్రశ్నలు ఇవి.

ఫిబ్రవరి 15 సుప్రీంకోర్టు జడ్జిమెంట్లో భారత ప్రభుత్వం కొనసాగిస్తున్న ఎలక్టోరల్ బాండ్లు చట్ట వ్యతిరేకమని తెలిపింది. అయితే అలా జడ్జిమెంట్ ఇచ్చే లోగానే కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉంది. ఎలక్టోరల్ బాండ్ల పేరు మీద కార్పొరేట్ల డబ్బు పార్టీల అకౌంట్లోకి వెళ్ళిపోతూనే ఉంది. వేలు, లక్షలు కాదు. కోట్లలోనే. భారత దేశ ప్రజాస్వామ్యంలో 1950 నుండి ఇంత అధిక స్థాయిలో, అధిక మొత్తంలో పార్టీలకు విరాళాలు అందడం అన్నది జరగలేదు.

దేశం మొత్తం మీద ఎన్నో రాష్ట్రాలలో లాటరీలను నిర్వహిస్తున్న ఒక లాటరీ కంపెనీ ఈ విరాళాల్లో మొదటి శ్రేణిలో ఉంది. ఇది మరింత ఆశ్చర్యం కలిగించే విషయం. వాస్తవ జీవితాన్ని పక్కకు తోసి, కార్మికుడి, మధ్యతరగతి ప్రజల డబ్బుల్ని లాటరీ పేర్ల మీద కాజేసే విధానం అనేదే ప్రజా వ్యతిరేక విధానం. సాధారణ మనిషి దగ్గర నుండి మనిషి బలహీనతలను సొమ్ము చేసుకుని లాటరీ వ్యాపారాలను కొనసాగిస్తూ దోపిడీ చేయడం అనేది ప్రజా వ్యతిరేకతతో కూడుకున్నది. మార్చి 2018 నుంచి జూలై 2021 వరకు 7380.638 కోట్ల రూపాయల విలువైన 14363 ఎలక్టోరల్ బాండ్లు అమ్మకాలు జరిగాయి. ఇప్పటివరకు అన్ని పార్టీలు కలిసి 12 వేల కోట్ల రూపాయలు సంపాదించాయి. బీజేపీ కి 6566.11 , కాంగ్రెస్ కి 1123.29 కోట్లు ఈ బాండ్లు అందించాయని ఏ డి ఆర్ రిపోర్ట్ ద్వారా తెలుస్తోంది.

ఈ ఎలక్టోరల్ బాండ్లలో అత్యధికంగా ప్రయోజనం పొందింది కేంద్రంలోనూ, కొన్ని రాష్ట్రాల్లోనూ ఉన్న బిజెపియే. ఆ తర్వాత, ఇతర పార్టీలు కూడా ప్రయోజనం పొందాయి.. ఒక్క ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ మొత్తంగా కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్లు కొని వివిధ రకాల పార్టీలకు అందజేసింది. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి 542 కోట్లు, డిఎంకె కి 509 కోట్లు, వైఎస్ఆర్‌సిపికి 149 కోట్లు, బిజెపి కి వంద కోట్లు, కాంగ్రెస్ పార్టీ కి 50 కోట్లు ఫండింగ్ చేసింది. ఒక లాటరీ కంపెనీ ఇంత అధిక స్థాయిలో బాండ్లను కొని రాజకీయ పార్టీలకు సంతోష పెట్టడంలో ఏ రకమైన ప్రయోజనాలు ఉంటాయి అనేది మనం అర్థం చేసుకోవచ్చు. ఒక ప్రైవేటు ఆసుపత్రి, 36 ఫార్మా కంపెనీలు 93 కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్లు కొని పార్టీలకు దానం చేశాయి. ఇది మరింత ఆశ్చర్యం కలిగించే విషయం. ఫార్మా కంపెనీలు మందుల ధరలను సాధారణ మనిషికి అందుబాటులో ఉంచి, సామాజిక న్యాయం చేయాల్సి ఉండగా, అలా ప్రభుత్వాలు ఆయా కంపెనీలకు సూచనలు ఇవ్వాల్సి ఉండగా ఇంతేసి డబ్బు దానధర్మాలు చేసే ఫార్మా కంపెనీలు ఆయా మందుల ధరలను తగ్గించాల్సింది విడిచి ధరలు ఆకాశానికి అంటేలా చేస్తాయి కదా. ఇవే కాకుండా, మైనింగ్, ఇంజినీరింగ్ కంపెనీలు కూడా ఈ దారిలోనే రేసుగుర్రంలా పయనించాయి. ఇదిలా ఉంటే, పశ్చిమ బెంగాల్లోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కూడా బాగానే ప్రయోజనం పొందింది. లాటరీ రారాజు ఇక్కడ కూడా విన్యాసాలు చేశాడు. బీర్ భూమ్ లోని తృణమూల్ పార్టీ నాయకుడు,ఆయన కుటుంబం మూడు సార్లు లాటరీ గెలిచారంటే మాటలా? కార్పొరేట్లు అందించే ఈ డబ్బు ఎవరిది? కంపెనీలు తమ దగ్గర పనిచేస్తున్న కార్మికులకు గత పది సంవత్సరాల్లో జీతాలను ఏరకంగా పెంచాయి? పెంచాలని కనీసం అనుకున్నాయా లేదా? ఇంత విపరీతంగా కార్పొరేట్ కంపెనీలు కోట్ల కొలది రూపాయలు పార్టీలకు పండింగ్ చేయడం అనేది ఒక రకంగా కార్మికులకు అన్యాయం చేయడమే కదా. శ్రామికుల అదనపు విలువలను కొట్టేసి, వాటిని విచ్చలవిడిగా స్వేచ్ఛగా అనుభవించే ప్రజాస్వామ్యంలో న్యాయం ఎవరికి ఉంటుంది? ఇటీవలి ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ రిపోర్ట్ ప్రకారం భారతదేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగింది. వందల కొలది పోస్టులకు లక్షలమంది అభ్యర్థులు దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. ఆ ప్రక్రియ పూర్తయ్యేటప్పటికి సంవత్సరాలు పట్టేస్తున్నాయి. ఎన్నెన్నో సంస్థల్లో పదవీ విరమణ తర్వాత ఆయా స్థానాల్లో కొత్తవారు చేరడం లేదు. చేరినా చాలా తక్కువ సంఖ్యలో చేరుతున్నారు. సామాజిక పరిస్థితులు ఇలా ఉంటే, ఇటు రాజకీయ పార్టీలు, అటు కార్పొరేట్లు ఎన్నికల వ్యవస్థని కార్పొరేట్ల పండుగగా మార్చేసుకుని కార్మిక చట్టాలను కుదించి కార్పొరేట్లకు అనుకూలంగా మార్చేసుకుని ప్రజాస్వామ్యాన్ని పండుగ చేసుకుంటున్నారు. విపరీతమైన దానాలను స్వీకరించిన పార్టీలతో, పెద్ద చేపలతో వామపక్ష పార్టీలు, మిగిలిన చిన్న చిన్న పార్టీలు ఎలా పోటీ చెయ్యగలవు? దారి తప్పిన ప్రజాస్వామ్యాన్ని ప్రజానుకూలంగా మార్చాల్సిన అవసరం ఉంది.

- కేశవ్
అధ్యాపకులు, జాగృతి సమీక్ష సంపాదకులు
కోల్‌కతా

పిల్లలతో పుస్తకాలు చదివిద్దాం!!

పుస్తకాల ప్రపంచంలో పసిడి కలలు, చిన్నారి మనసులో విహరించే ఊహల ఊయలలు అద్భుతాల జలపాతంలో అక్షరాలు. రంగు రంగుల చిత్రాలతో కళ్ళకు విందు, కల్పనల ఊయలల

జలమండలిలో 16 మంది ఉద్యోగులు పదవీ విరమణ

హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనం సాక్షి):

జీవితంలో పదవీ విరమణ అనేది ఒక ముఖ్యమైన ఘట్టమని ఎండీ సుదర్శన్ రెడ్డి అన్నారు. జలమండలి పరిధిలో పనిచేస్తున్న ఇద్దరు జనరల్ మేనేజర్లు సహా.. 16 మంది ఉద్యోగులకు పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎండీ సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ సమయంలో అందులోనూ జలమండలి లాంటి అత్యవసర సేవల విభాగంలో పనిచేసిన వారికి సొంత వారితో సమయం గడిచే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. ఉద్యోగ రీత్యా కుటుంబ సభ్యులతో గడపలేని వాళ్లు.. రిటైర్మెంట్ తర్వాత ఆ లోటును పూడ్చుకోవచ్చన్నారు. భవిష్యత్తులో మరింత సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన వారిని అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, ఆపరేషన్స్ డైరెక్టర్స్ స్వామి, విజయరావు, సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వసూళ్లలో జీహెచ్ఎంసీ కొత్త రికార్డు

జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్

హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనం సాక్షి):

ఆస్తిపన్ను వసూళ్లలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) గత ఏడాది గణాంకాలను అధిగమించి అద్భుతమైన వసూళ్లను సాధించిందని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది రూ. 257 కోట్లకు పైగా ఆస్తిపన్ను అదనంగా వసూలైందన్నారు. 2023-2024 సంవత్సరం సవరించిన బడ్జెట్ అంచనాల మేరకు రూ.1810 కోట్లు కాగా, ఇప్పటివరకు 1917 కోట్ల రూపాయల పన్ను వసూలైందన్నారు. గత సంవత్సరం 2022-2023 లో ఆస్తి పన్ను సేకరణ రూ. 1660 కోట్లతో పోలిస్తే 15.5 శాతం పెరిగిందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్తి పన్ను బకాయిలపై వన్ టైమ్ సెటిల్‌మెంట్ పథకం అమలు ద్వారా ఆస్తి పన్ను పై 90 శాతం వడ్డీ మాఫీ ని ప్రారంభించడంతో మంచి ఫలితాలు వచ్చాయని తెలిపారు. పన్ను చెల్లింపుదారులను ప్రోత్సహించడంతో ఈ ఏడాది దాదాపు రూ.300 కోట్ల పన్ను వసూళ్లు జరిగిందని తెలిపారు. చివరి రోజున 123 కోట్ల రూపాయల పన్ను వసూళ్లు నమోదు అయిందని తెలిపారు. బిల్ కలెక్టర్లు, టాక్స్ ఇన్‌స్పెక్టర్లు పలువురు బిఎల్ఓలు, బిఎల్ఓ సూపర్‌వైజర్ల వంటి కీలకమైన ఎన్నికల విధులు నిర్వహిస్తున్నప్పటికీ లక్ష్యాన్ని అధిగమించామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పన్ను బకాయిల వసూళ్లు సమిష్టి కృషితో సులభతరమైందని అన్నారు. బిల్ కలెక్టర్‌లు, టాక్స్ ఇన్ స్పెక్టర్‌లు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ల సహకారం, డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కేంద్ర పన్నుల విభాగం, ఐటి, ఆర్థిక విభాగాలు కీలకమైన పాత్ర పోషించాయని పేర్కొన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

- **జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రతిమాసింగ్**
- **యాచారం, గున్గల్ గ్రామాల్లో అకస్మిక పర్యటన**

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1 (జనం సాక్షి):

వేసవిలో గ్రామాల్లో తాగునిటి ఎద్దడి తలెత్తకుంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. సోమవారం యాచారం మండల వరిధిలోని గుస్గల్, యాచారం, గాండ్లగూడ గ్రామాల్లో అమె ఆకస్మికంగా వర్యటించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈసంవత్సరం వర్షాలు సకాలంలో కురవక పోవడంతో భూగర్భజలాలు అడుగంటి పోయాయి. చేరువు కుంటలని ఎండిపోయాయని అన్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడే పరిస్థితులున్నాయని అన్నారు. అందుకు అనుగునంగా ఎలాంటి చర్యలు తిసుకుంటున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు అందిచే బోరు మోటార్లు ఎండి పోతె గ్రామ పంచాయతి నుండి ప్రత్యేకంగా తాగునిటి సమస్యను పరిష్కరించేవిదంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.మే నేలలో తాగునిటి సమస్య తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని అన్నారు. ఈవిషయాన్ని అందరు అర్థం చేసుకోవాలన్నారు.మిషన్ భగీరథ కింద కట్టిన వాటర్ ట్యాంకులు, ఎవిధంగా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. నర్సరీలు ఎండి పోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తాగునీటి ఎద్దడిపై ప్రభుత్వం సీరియస్ గా ఉంది ఈవిషయాన్ని అదికారులు గుర్తించాలని అన్నారు. విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. గాండ్ల గుడ గ్రామ ప్రజలు కేవలం కృష్ణా వాటర్ పైనే అధారపడి ఉన్నారని అన్నారు అవి బంద్ అయితే ఇబ్బంది అవుతుందని అన్నారు. ప్రత్యామ్నాయంగా కళాశాల ఆవరణలో ఉన్న బోరును వాడుకోవాలని అమే సూచించారు. అనంతరం డిపిఒ అయా గ్రామా పంచాయతీల్లో పంచాయతీ రికార్డులను వలిశిలించారు. ఈకార్యక్రమంలో జిల్లా డిపిఒ సురేశ్ మోహన్, డిఎల్పిఒ సాధన, అండబ్యుస్ డిఈ అనిరుధ్, ఎంపిడిఒ నరేంధర్ రెడ్డి, ఎంపిఒ ఉమారాణి, ఆర్ డబ్ల్యుస్ ఎఈ రజిత, పంచాయతి కార్యదర్శులు తిరుపతయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్‌కు నీటి కష్టాలు రానివ్వం

కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి

జవహర్ నగర్, ఏప్రిల్ 1 (జనం సాక్షి):

జవహర్ నగర్ కార్పొరేషన్ లో నీటి కష్టాలు రానివ్వమని, ప్రజలు నీటిని వృథాగా వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి హెచ్చరించారు. కార్పొరేషన్ లోని పలు కాలనీలలో కమిషనర్ సోమవారం పర్యటించి నీటి ఎద్దడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ నీటి ఎద్దడి రాకుండ ముందస్తు చర్యలు తీసుకుంటామని, నీటి సమస్య తీవ్రంగా ఉంటే ప్రత్యామ్నయ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వృథా నీటిని తగ్గించి నీటి ఎద్దడి లేని నగరంలా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. రోడ్లపై నీరు కనిపించిందంటే జరిమానా విధిస్తామని తెలిపారు. అనంతరం నీటి సమస్యలు వచ్చినప్పుడు వెంటనే పరిష్కరించాలని సైట్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

ఎన్నికల విధుల్లో అలసత్వం ప్రదర్శించరాదు

ఎన్నికల విధుల్లో బీఎల్ వోలు అలసత్వం ప్రదర్శించరాదని కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అధ్యక్షతన బీఎల్ వోలకు వృద్ధులకు, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని దివ్యాంగులు, వృద్ధులు ముందస్తుగానే ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. బీఎల్‌వోలు దివ్యాంగులు, వృద్ధులకు అవగాహన కల్పించి ఓటింగ్ శాతాన్ని పెంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది బీఎల్‌వోలు పాల్గొన్నారు.

జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి

అంజన్ కుమార్ యాదవ్

ఎల్బీనగర్ ఏప్రిల్ 1 (జనం సాక్షి)

జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యకు కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న అవార్డు ప్రకటించాలని టిపిసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కెహెచ్ఎస్ జగదాంబ ఆధ్వర్యంలో సోమవారం రాంనగర్ గుండులోని ట్రస్ట్ కార్యాలయంలో జాతీయ పతాక 103 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంజన్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య చరిత్ర భావితరాలకు తెలిసే విధంగా ప్రభుత్వము ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి పార్టీ అంశాల్లో పొందు పరచాల్సిన అవసరం ఉందని అన్నారు. పింగళి వెంకయ్య చేసిన కృషిని పింగళి చారిటబుల్ ట్రస్ట్ ప్రజలకు తెలియజేసినందుకు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య చిత్రపటాలను, జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కే హెచ్ ఎస్ జగదాంబ పలువురు ప్రముఖులకు సత్కారం నిర్వహించారు. డాక్టర్ లైన్ బాబు మిరియం నేషనల్ చైర్మన్ అండ్ ఫౌండర్ గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ మాట్లాడుతూ.. తెలుగు వాళ్ళు జాతీయ జెండా సృష్టికర్త పింగళి వెంకయ్య తెలుగు రాష్ట్రాల్లో పుట్టడం మనకెంతో గర్వకారణం. కేంద్ర ప్రభుత్వం వారు భారతరత్న అవార్డుకు చేయాలని ప్రజలు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కె. శ్యామలరావు సభ్యులు శ్రీకాంత్, అనుదీప్, వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల బాబురావు, పొన్నాడ సుబ్రహ్మణ్యం, వరదరాజు, కర్ణం సురేష్, ఆనంద్, విజయ యాదవ్, నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పీవీ వ్యక్తి కాదు.. ఒక శక్తి

- **చరిత్రను తిరగ రాసిన మహానుభావుడు**
- **భారతరత్న స్వర్గీయ పివి తనయుడు పీ.వీ ప్రభాకర్ రావు**

హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనం సాక్షి):

మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ పీవీ నరసింహారావు వ్యక్తి కాదు ఒక శక్తి చరిత్రను తిరగరాసిన మహా వ్యక్తి అంటూ ఆయన కుమారుడు పీవీ ప్రభాకర్ రావు అన్నారు. పీవి నరసింహారావుకి భారతదేశ ప్రభుత్వం ప్రకటించిన భారతరత్న అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా శనివారం నాడు అందుకొని హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా టీ.వై.జే.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు సోమవారం నాడు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పీ.వీ నరసింహారావు ఒక ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు సాగుతూ తనకు తాను దిశా నిర్దేశం చేసుకుంటూ ఉన్నత స్థితికి చేరుకొని యావత్ భారతదేశం గర్వించదగ్గ వ్యక్తిగా చరిత్రలో నిలిచారని అన్నారు. మా తండ్రికి దక్కిన గౌరవ పురస్కారాన్ని తన చేతులమీదుగా అందుకోవడం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఎవరైనా జీవితంలో లక్ష్యాలను నిర్దేశించుకొని తల ఎత్తుకొని జీవించేలా ముందుకు సాగాలని చెప్పేవారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ సభ్యులందరూ ఈరోజు ఉన్నత స్థితిలో ఉన్నారు అంటే తమ బాల్యంలో పీ.వీ తమకు బోధించిన బోధనలే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు, పీ.వి ప్రభాకర్ రావు కుమార్తె జర్నలిస్ట్ దివ్య, ఉమ్మడి మెదక్ జిల్లా టీ.వై.జె.ఎఫ్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఏఐ, ఎంఎల్ 'ఏఐ డేస్ 2024' కాన్ఫరెన్స్

హైదరాబాద్ ఏప్రిల్ 1 (జనం సాక్షి)

భారతదేశంలో అతిపెద్ద కాన్ఫరెన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్)పై 'ఏఐ డేస్ 2024' హైదరాబాద్‌లోని జేఎన్టీయూలో ఆదివారం ముగిసింది. దీనిని 'ఏఐ4సొసైటీ' థీమ్‌తో నిర్వహిస్తున్నారు. భాగస్వాముల సహకారంతో స్వేచ్ఛ ఈ రెండు రోజుల కాన్ఫరెన్స్ నిర్వహించింది. ఈ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వం ఐసీ, ఐటీ, ఈసీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ హాజరయ్యారు. ప్రఖ్యాత కంప్యూటర్ సైంటిస్ట్, ఇంజనీర్ డాక్టర్ కృష్ణ పాలెం, స్వేచ్ఛ వ్యవస్థాపకుడు వై కిరణ్ చంద్ర, స్వేచ్ఛ కార్యదర్శి ప్రవీణ్ చంద్ర పాల్గొన్నారు. ఈ సదస్సులో రెండు వేల మందికిపైగా ఐటీ నిపుణులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, విద్యార్థులతో పాటు ప్రముఖ టెక్ కంపెనీల నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ఏఐ, ఎంఎల్ నిపుణులు హాజరయ్యారు. ఈ సదస్సుతో హైదరాబాద్ ఏఐ రాజధానిగా మారేందుకు మార్గం సుగమం అవుతుంది. ఏఐ డేస్ వివిధ రంగాలకు చెందిన నిపుణులను ఒకచోటకు చేర్చింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హెల్త్‌కేర్, అగ్రిటెక్, ఫిన్‌టెక్, సెమీ కండక్టర్స్, ఎడ్యుటెక్, వివిధ స్టార్టప్‌లు - సమాజ శ్రేయస్సు కోసం ఏఐని నిర్మించడంలో ముందుకు సాగే మార్గం కోసం గూగుల్, ఫేస్‌బుక్ (మెటా) మైక్రోసాఫ్ట్, క్వాల్కామ్, మైక్రాన్, ఓజోనెటెల్, టెక్ వేదిక, డిజీక్వాన్టా, ఆర్కా మీడియా వర్క్స్ వంటి ఇతర సంస్థల స్పీకర్‌లు చర్చలలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏఐ పాలన, విధానపరమైన అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి.

ఏప్రిల్ ఫస్ట్ ఫూల్ కాదు కూల్ చేద్దాం!

డాక్టర్ టి సురేందర్ సేవ్ ఎర్త్ ఫౌండేషన్

ఎల్బీనగర్ ,ఏప్రిల్ 1 (జనం సాక్షి)

ఏప్రిల్ ఫస్ట్ రోజు ఇతరులను ఫూల్ చేయాలని ఎవరు చెప్పారో నాకైతే తెలియదు నేనెప్పుడూ అలా చేయలేదు. ప్రస్తుతం ఎండలు దంచి కొడుతున్నాయి వాతావరణం బాగా వేడెక్కుతుంది కాబట్టి మనం వాతావరణంను కూల్ చేద్దాంమని అందుకోసం ప్రతి ఒక్కరం తమ తమ కార్యాలయాలు, ఇంటి ఆవరణలో మొక్కలు నాటుదాం అని సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ టి సురేందర్ అన్నారు. ఇంటి వద్ద స్థలం లేకపోతే కనీసం కుండీలలో అయినా పండ్లు, పువ్వులు, కూరగాయలు, ఆకు కూరల మొక్కలు నాటుదాం ప్రతి రోజూ వాటికి ఉదయం సాయంత్రం తగినంత నీరు పోసి వాటిని ప్రాణంగా రక్షిద్దాం తద్వారా వాతావరణం కూల్ అవుతుంది. ఉదయం లేవగానే ఆ మొక్కలని చూస్తే మనసు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. కంటి చూపు మెరుగుపడుతుంది కావున మనం ఇతరులను ఫూల్ చేయకుండా వాతావరణాన్ని కూల్ చేద్దాం అని ఆయన తెలియజేశారు.

భక్తుల ఇంటికే భద్రాద్రి శ్రీ సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలు

రూ.151 చెల్లిస్తే విశిష్టమైన రాములోరి తలంబ్రాలు పొందే సదావకాశం

హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనం సాక్షి):

శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామచంద్రుల కల్యాణో త్సవ తలంబ్రాలను భక్తులకు అందజేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) యాజమాన్యం నిర్ణయించింది. గత ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్ల వద్దకు చేరవేసే పవిత్ర కార్యానికి శ్రీకారం చుట్టింది. ఎంతో విశిష్టత కలిగిన ఈ తలంబ్రాలు కోరుకునే భక్తులు టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో రూ.151 చెల్లించి.. వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. శ్రీ సీతారామ చంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు టీఎస్ఆర్టీసీ హోం డెలివరీ చేస్తుంది. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం భద్రాద్రి శ్రీ సీతా రాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ఆవిష్కరించారు. తలంబ్రాల బుకింగ్‌ను ఆయన ప్రారంభించారు. 'నియమ నిష్టలతో ధాన్యాన్ని గోటితో ఒలిచి తీసిన కోటి బియ్యం గింజలను తలంబ్రాలుగా ఎన్నో ఏళ్లుగా రాములోరి కల్యాణంలో ఉపయోగిస్తున్నారు. విశిష్టమైన ఈ తలంబ్రాలను భక్తుల ఇంటికి చేర్చాలని రెండేళ్ల క్రితమే టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఈ ప్రయత్నా నికి భక్తుల నుంచి మంచి స్పందన వచ్చింది. సంస్థపై ఉన్న విశ్వాసంతో భక్తులు భారీ సంఖ్యలో తలంబ్రాలను బుక్ చేసుకుంటున్నా రు. 2022లో దాదాపు 89 వేల మంది భక్తులకు తలంబ్రాలను బుక్ చేసుకోగా.. గత ఏడాది 1.17 లక్షల మంది భక్తుల కు తలంబ్రాలను సంస్థ అందజేసి ంది." అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ అన్నారు. భద్రాద్రి లో ఈ నెల 17న అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని టీఎస్ఆర్టీసీ కోరుతోందన్నారు. రాష్ట్రంలోని అన్ని టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్లలో తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా భక్తుల వద్ద నేరుగా ఆర్డర్లను స్వీకరిస్తారని తెలిపారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లైన 040-23450033, 040-69440000, 040-69440069ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి.రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణకాంత్, సీటీఎం(మార్కెటింగ్ కమర్షియల్) శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా ప్రభుత్వ భూముల అమ్మకాలు

- **గుట్టుచప్పుడు కాకుండా అడ్డగోలుగా కొనుగోలు**
- **నిర్వీర్యం చేస్తున్న పివోటి 1977 చట్టం**
- **పిర్యాదు చేసిన స్పందన లేని జాయింట్ కలెక్టర్**
- **రక్షించాల్సిన అధికారులే భూకబ్జాదారులుగా మారుతారా?**

ఇబ్రహీంపట్నం , ఏప్రిల్ 01(జనం సాక్షి):

గుట్టుచప్పుడు కాకుండా అడ్డగోలుగా కొనుగోలు,విచ్చలవిడిగా ప్రభుత్వ భూముల అమ్మకాలతో మండలంలో అందరిని అవాక్కయయ్యేలా చేస్తుంది. వివరాల్లోకి వెళితే..యాచారం మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ భూములను గుట్టుచప్పుడు కాకుండా అమ్మడం కొనడం జరుగుతుంది. ముఖ్యంగా మొండిగౌరెల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 127 లలో కొంతమంది భూకబ్జాదారులు 11 ఎకరాలను కబ్జా చేసి యాచారం గ్రామానికి చెందిన సర్వే నెంబర్ వేసి 8 ఎకరాలను అమ్మడం జరిగింది.మిగిలిన 3 ఎకరాల భూమిని 58,మరియు 59 జీవో కింద నమోదు చేసుకోవడం జరిగింది. ఈ విషయంపై రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్‌కీ పిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని ఆరోపిస్తున్నారు. యాచారం మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామ రెవిన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 567 లలో గుంటలు గుంటలుగా చేసి విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారని మండిపడుతున్నారు.అయితే ఈ విషయం అధికారులకు తెలిసి జరుగుతుందా ? తెలియక జరుగుతుందా ?అనేది పలు అనుమానాలకు తావు ఇస్తుంది. ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన ప్రభుత్వ అధికారులే భూకబ్జాదారులకు మద్దతుగా నిలుస్తున్నారు?1977 చట్టాన్ని పట్టించుకోని ప్రభుత్వ భూ యజమానులు, కొనుగోలుదారులు ప్రభుత్వ భూముల అమ్మకాలు కొనుగోలు తెలిసి తెలియనట్లుగా ప్రభుత్వ అధికారులు మారడం జరుగుతుందని అంటున్నారు. ప్రభుత్వ భూముల అమ్మకాలు కొనుగోలు వ్యవహారం లో ప్రభుత్వ అధికారులు చేతివాటం చూపిస్తుండటం విశేషం.. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన ప్రజాప్రతినిధులే ప్రభుత్వ భూమినే కబ్జా చేస్తుంటే ఎవరికీ చెప్పాలో తెలియక ప్రజలు ఆందోళనకు గురైతున్నారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మాకు న్యాయం జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. భూ చట్టం ప్రకారం లీజ్‌కు ఇచ్చిన అమ్మిన చట్టరీత్యా నేరం కావున అమ్మిన లేదా కొనుగోలు చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని కోరుకుంటున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
02 ఏప్రిల్ 2024

పార్లమెంట్ ఎన్నికలను విజయవంతం చేయాలి

కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 1 (జనం సాక్షి):

పార్లమెంట్ ఎన్నికలకు అవగాహన కలిగి ఎన్నికలు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మీటింగ్ హాల్‌లో జిల్లా అధికారలతో కన్వెర్జెన్స్ మీటింగ్‌పై సమీక్షా చేస్తూ ట్రైనింగ్‌టూ ఎలక్షన్ స్టాఫ్, పిఓ, ఏపిఓలకు ఈనెల 2న గురుకులపాట శాల ఎర్రగుట్ట యాదగిర్ రోడ్ నారాయణపేటలో నిర్వహించే శిక్షణకు అందరు హాజరు కావాలిఅని సూచించారు. ఏపీక్ కార్డులు తీసుకోరావాలి అని ఆదేశించారు. హెల్ప్ డెస్క్‌లో ఏపిఓలు ఎపిక్ కార్డులు రేపు ఇవ్వాలని అన్నారు. ఫారం 12 పోస్టల్ బ్యాలెట్ కొరకు పూర్తిచేసి ఇవ్వాలని ఇతర ఎన్నికల సిబ్బంది ఉంటే వారు డ్యూటీలో ఉన్న వివరాలు అందజేయాలన్నారు.

ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 1 (జనం సాక్షి):

ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 09 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ ఎస్సై లకు సూచించారు. భూములకు సంబం ధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించు కోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతు న్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు

డీఎస్సీ ద్వారానే మెడికల్ కాలేజీ సిబ్బంది భర్తీ

కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 1 (జనం సాక్షి):

జిల్లా ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల సిబ్బంది నియామకం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ హాల్లో నారాయణపేట మెడికల్ కళాశాల కొరకు తాత్కాలిక ఉద్యోగుల నియామకం తదితర అంశాలపై సమీక్షించారు. మెడికల్ కళాశాలలోని పోస్టులకు నోటిఫికేషన్ ద్వారా ఇవ్వాలన్నారు.జిల్లా ఎంపిక కమిటీ ద్వారా ఉద్యోగులను ఎంపిక చేయాలన్నారు. ఎంతమంది అవసరం ఉంటుందో అడిగి తెలుసుకున్నారు. మెరిట్ ప్రకారం ఇవ్వాలని రోస్టర్ పద్ధతిన చూడాలన్నారు.జిల్లా ఎంపిక కమిటీలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డిఎంహెచ్ఓ, వెటర్నరీ,సోషల్ వెల్ఫేర్ అధికారి తదితరులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకిషన్, డిఎంహెచ్వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, సూపరింటెండెంట్ రంజిత్, ఆర్ఎంఓ పాల్గొన్నారు.

టెట్ పరీక్ష ఫీజులు తగ్గించాలి

బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే.రామకృష్ణ డిమాండ్

నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 01(జనం సాక్షి):

బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం టెట్ పరీక్ష ఫీజులు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. గతంలో టెట్ పరీక్ష ఒక పేపర్ రాస్తే 200, రెండు పేపర్లు రాస్తే 300 రూపాయల ఫీజు ఉండేదని, కానీ ఇప్పుడు ఒక పేపర్‌కు 1000 రూపాయలు, అదేవిధంగా రెండు పేపర్లు రాస్తే 2000 ఫీజు పెట్టడం సరికాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షల ఫీజులు తగ్గించి తక్కువ ఫీజులతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. కానీ ఎన్నికల హామీకి విరుద్ధంగా టెట్ పరీక్షలకు అధిక ఫీజులు పెట్టారని. ఈ తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు సన్నద్ధమవుతున్నారని, ఇప్పటికే బి ఆర్ ఎస్ పాలనలో పరీక్ష ఫీజులు కట్టి కోచింగ్ తీసుకొని పరీక్ష పేపర్లు లీకేజ్ అవడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు చాలా ఆర్థిక భారంతోఉన్నారని, టెట్ పరీక్ష ఫీజు దరఖాస్తుల ప్రక్రియ అయిందని, కాబట్టి పేద విద్యార్థుల పట్ల ఈ ప్రభుత్వం ఆలోచించి పాత ఫీజునే తీసుకోవాలని, అదేవిధంగా పరీక్ష సెంటర్లను కూడా నిరుద్యోగులకు అందుబాటులో ఉండే విధంగా సెంటర్ల సంఖ్య కూడా పెంచాలని దీనివల్ల నిరుద్యోగుల పెనుబారం తగ్గనుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండాలని, ప్రభుత్వం, అధికారులు పెంచిన టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

నీటి కష్టాలు కాకుండా తగు చర్యలు

- కోహేడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

కోహెడ ఏప్రిల్ 01 (జనం సాక్షి):

మండలంలోని ఫంక్షన్ హాలులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి బిసి, రవాణా మంత్రి హాజరు అయ్యారు. మండలంలో ఉన్న ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో అందరూ కష్టపడి పనిచేయాలని కార్యకర్తలకు మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎండాకాలంలో ఈసారి ముందుగానే భూగర్భ జలాలు పడిపోయ్యయని అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ కరువు తెచ్చిందని కేసిఆర్ అంటున్నారని ఆయన కేసిఆర్‌పై మండి పడ్డారు. కాంగ్రెస్ వచ్చిన తరువాత వర్షాకాలం వచ్చిందా మీరు ఉన్నప్పుడే వర్షాకాలం ఉండేది కాదా అని ఘాటుగా అన్నారు. కరువుకు మీరు కూడా కారణం కాదు. రాష్ట్రంలో కరువు ఉంది. కరువుకు కాంగ్రెస్ అంటే పద్ధతి కాదని మనమే గ్రామాల్లో చెప్పాలి అని కాంగ్రెస్ నాయకులకు సూచించారు.ఎక్కడైన తాగు నీటి సమస్య ఇబ్బంది ఉంటే చెప్పండి అని నాయకులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించింది. నా దగ్గర ఉన్న నిధులతో అవసరమైన ప్రాంతాల్లో బోర్లు వేయిస్తానని హామీ ఇచ్చారు.నీళ్ళు ఉన్న బావులను కిరాయి కి తీసుకొని నీళ్ల కరువు రాకుండా చూసుకునే బాధ్యత మీదేనని నాయకులకు సూచించారు.అందుకు ఏం కావాలన్నా ఇచ్చే బాధ్యత నాదని మంత్రి అన్నారు.సమస్య పరిష్కరించే బాధ్యత మనందరిది అని గుర్తు చేశారు. అలాగే శనిగరం గ్రామంలో ఉన్న నీటి ఇబ్బందులు తొలగించాలని అక్కడ మాట్లాడారు. జియలజిస్ట్‌కి చూపించి బోర్లు వేయించాలని చెప్పారు. నన్ను మీరు ఎప్పుడైన కలవవచ్చు అని చెప్పారు. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుందని జూన్‌లో స్కూల్‌లు ప్రారంభమయ్యే లోపు పాఠశాల గదులకు కలర్స్ వేయాలని తెలిపారు. అలాగే టాయిలెట్స్ నిర్మాణం చేయాలన్నారు. వేరే ఏ సమస్య ఉన్న పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న నాయకుడు స్కూల్‌కి వెళ్లి అక్కడ ఉన్న సమస్యలు ఏవైనా ఉంటే నా దగ్గరకు తీసుకురావాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు నీరు హుస్నాబాద్, అక్కన్న పేట్, చిగురు మామిడి మండలాలకు వెళ్తాయి. అలాగే దేవాదుల నీళ్ళు ఎల్కతుర్తికి వెళ్తాయి అని అన్నారు. కోహేడకి అందుబాటులో ఉన్న ప్రాజెక్ట్‌ల నుండి సాగు నీళు ్ళ రావడానికి అధ్యయనం చేయాలని చెప్పారు. భవిష్యత్‌లో కోహేడకి సాగు నీళ్ళు వచ్చి మంచి పంటలు పండాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామానికి, మండలానికి, నియోజకవర్గానికి సంబంధించిన ప్రజలకు ఈ సమస్య వచ్చిన నేను ఇరవై నాలుగు గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, జిల్లా నాయకులు బస్వారాజు శంకర్ సీనియర్ నాయకులు బండిపెల్లి నారాయణ గౌడ్, నాయకులు వేల్పుల వెంకటస్వామి ,గోరిట్యాల లక్ష్మణ్, జగన్ రెడ్డి, సుధాకర్, మల్లారెడ్డి, సతీష్, రాచూరి శ్రీనివాస్ రావు, బోయిని జయరాజు మీడియా కో ఆర్డినేటర్ రఫీ, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, యువత నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అదనపు కలెక్టర్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

యాసంగి 2023-24 సీజన్‌కు సంబందించి వరి ధాన్యం కొను గొలు కేంద్రాలను అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎస్.మోహన్ రావు సోమవారం భూత్పూర్ మండలంలో మద్ది గట్ల గ్రామం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లాలో యాసంగి సీజన్ సంబంధించి వరి కొనుగోలు కేంద్రాలకు 1,32,676 మెట్రిక్ టన్నులు వరి ధాన్యం వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు. జిల్లాలో 190 వరి ధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అందులో పి.ఏ.సి ఎస్ ద్వారా 87, ఐకెపి ద్వారా 98 ,డిసిఎంఎస్ ద్వారా 4, మెప్మా ద్వారా 1 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా 60 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు, మిగతా కొనుగోలు కేంద్రాలు వరి కోతలు ననుసరించి షెడ్యుల్ ప్రకారం ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా త్రాగు నీరు, నీడ వసతి కల్పించేలా టెంట్, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు ఆయన చెప్పారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాల ప్రకారం విక్రయించి గ్రేడ్-ఏ ధాన్యంకు క్వింటాల్‌కు 2203 రూపాయలు, సాధారణ రకం కు 2183 రూపాయలు గా ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారిణి ఏ. పద్మ, పౌరసరఫరాల సంస్థ డిఎం.ప్రవీణ్, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

మాజీ ఎమ్మెల్యే, బిజెపి మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు

దౌల్తాబాద్ ఏప్రిల్ 1(జనం సాక్షి)

భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దుబ్బాక మాజీ ఎమ్మెల్యే,బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు అన్నారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో విఆర్ఆర్ గార్డెన్‌లో దుబ్బాక నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకటి అని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు ఒక్కరికి అందుతున్నాయని తెలిపారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు బాలేష్ గౌడ్, సంతోష్ కుమార్, పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ
- బిజెపి మండల నూతన ఇన్చార్జిల నియామకం

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 01(జనం సాక్షి)

పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా గెలుపే లక్ష్యంగా మండల నూతన ఇన్చార్జిలు పని చేయాలని వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అన్నారు. సోమవారం నాడు బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు డి. నారాయణ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రెండు మున్సిపాలిటీలు ఏడు మండలాలకు నూతన మండల ఇన్చార్జిలను నియమించారు. వనపర్తి మున్సిపాలిటీకి ఓబీసీ మోర్చా మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం, వనపర్తి రూరల్ మండలానికి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్ది రాజు, పెబ్బేరు మున్సిపాలిటీ, సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెబ్బేర్ రూరల్ మండలం అక్కల రామన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగాపూర్ మండలం ఏ.సీతారాములు, జిల్లా ఉపాధ్యక్షులు ఖిల్లా ఘనపూర్ మండలం డి.నారాయణ, జిల్లా అధ్యక్షులు సహ ఇంచార్జ్ కదిరే మధు యూమర్చ, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దమందడి మండలం చిత్తారి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి 8.గోపాల్, పేట మండలం ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రేవల్లి మండలం శ్రీనివాస్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ నూతనంగా మండల ఇన్చార్జిలుగా నియమితులైన నాయకులందరూ వెంటనే వారి వారికి కేటాయించిన మండలాల అధ్యక్షులతో సమన్వయం చేసుకుంటూ పోలింగ్ బూత్ కమిటీల పరిశీలన ప్రారంభించాలన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా క్రియాశీలకంగా లేని బూత్ అధ్యక్షుడు కార్యవర్గాలను వెంటనే మార్చాలని, బూత్ లెవల్ ఏజెంట్ నియామక ప్రక్రియ ప్రారంభించాలని ప్రతి పోలింగ్ బూత్ లో కూడా రానున్న 41 రోజులకు కార్యక్రమ రూపకల్పన చేసుకుని జాతీయ పార్టీ ప్రతి పోలింగ్ బూత్ కేంద్రానికి పంపించిన లాభార్థి జాబితాతో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలుసుకునే లాభార్థి సంపర్క అభియాన్ ప్రారంభించాలన్నారు. తద్వారా ఇన్చార్జిలుగా నియమితులైన మండల ఇన్చార్జులు వారి మండలాలలో భారతీయ జనతా పార్టీకి మెజారిటీ వచ్చే దిశగా కార్యకర్తలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.

ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు పోరాడుదాం

ఎమ్మార్ పీస్ జిల్లా అధ్యక్షుడు కర్రెప్ప

నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ (జనం సాక్షి):

మాదిగల ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు పోరాడుదాం అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కరెప్ప అన్నారు.సోమవారం నారాయణపేట లో జరిగిన పట్టణ మాదిగల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ దశాబ్దాల కల అని అన్నారు. అందుకోసం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం సాగిస్తున్నారని అన్నారు.అయినప్పటికీ రాజకీయ పార్టీలు మాదిగలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని నిర్లక్ష్యం చేశాయని అన్నారు. కానీ ఇటీవల ప్రధాని నరేంద్రమోడీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు ప్రకటించి కమిటీ వేశారని తప్పకుండా మాదిగల వర్గీకరణ జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అయినప్పటికీ తమ డిమాండ్ నెరవేర్చే పార్టీకే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలు మద్దతు ఇస్తామని ప్రకటించారు.

పట్టణ ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

నారాయణపేట పట్టణ ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా అరవింద్, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి భిమేష్, కార్యదర్శి ఏళ్లప్ప, అధికార ప్రతినిధి వెంకటేష్, కోశాధికారి మహేష్, కార్యవర్గ సభ్యులుగా 8మంది ఎన్నికయ్యారు.

వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

- చిన్న పిల్లలు, వృద్ధులు అవసరమైన జాగ్రత్తలు పాటించాలి
- వడదెబ్బ నుండి రక్షించుకుందాం' పోస్టర్ ఆవిష్కరణ
- జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగినందున వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సైతం వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో వడదెబ్బ నుండి రక్షించుకుందాం పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగినందున ప్రజలకు ముఖ్యంగా చిన్నపిల్లలకు, వృద్ధులు అవసరమైన జాగ్రత్తలు పాటించేలా అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వడదెబ్బ నుండి రక్షించుకోవడానికి చేయవలసినవి చేయకూడనివి, వడ దెబ్బకు గురైన వారికి చికిత్స విధానం, చికిత్స , వడదెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఆశ బస్తీ దవఖాన, పట్టణ ఆరోగ్య కేంద్రం లలో సరిపోయే విధంగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఉంచాలని ఆదేశించారు. బస్తీ దవఖాన, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ మరియు ఐవి ఫ్లూయిడ్స్, ఇతర మందుల వివరాలను ప్రతిరోజు ఉదయం 9 గంటల వరకు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు ఆదేశించారు. వడదెబ్బ నివారించడానికి ఒక ఓరియంటేషన్ ట్రైనింగ్ సిబ్బందికి ఇప్పించలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు, డిఆర్‌డిఓ నర్సింహులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ, అసంక్రమిక వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ సంధ్య కిరణ్మయి, మాతృ సంరక్షణ పోషణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ డాక్టర్ తిరుపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ భర్తపై కలెక్టర్‌కు ఫిర్యాదు

వనపర్తి బ్యూరో ఏప్రిల్01 (జనం సాక్షి)

శ్రీరంగపురం మండల పరిధిలోని తాటిపాముల గ్రామ ఐక్య మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మమ్మ ఎంపిటిసి భర్త వెంకటయ్య నాయుడు ఇద్దరు కలిసి గ్రామంలో మహిళ సంఘాలలో పెద్ద ఎత్తున కుంభకోణం జరిగిందని పలు సంఘాల మహిళలు సోమవారం నాడు వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహిళల డబ్బులు కట్టించుకొని మోసం చేయడానికి కారణమైన ఎంపీటీసీ భర్త వెంకటయ్య నాయుడు, గ్రామ ఐక్య మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మమ్మ కు మద్దతు ఇచ్చి గ్రామంలో ఉన్న మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు .మహిళా సంఘాలలో ఎంపిటిసి భర్త వెంకటయ్య నాయుడు పెత్తనం చెలాయిస్తూ ఎక్కడైనా వెళ్లి ఫిర్యాదు చేసుకోమని మహిళా సంఘాల సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.గతంలో బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ ఈరోజు అధికారం లేదని రెండు రోజుల క్రితమే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని మహిళలని చూడకుండా మమ్మల్ని ఇబ్బంది పెట్టి మమ్మల్ని నష్టపరిచిన వారిపై చర్య తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ స్పందించి డిఆర్డిఓతో మాట్లాడారు. మూడు రోజుల్లో ఉన్నత సాయి అధికారుల సమక్షంలో కమిటీ వేసి తాటిపాముల గ్రామంలో ఈ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

ఇంకెన్నాళ్ళు బలికావాలి

చాలా బాధతో చిట్టమ్మ కేసే చూసుకుంటూ ఉండిపోయాను. వెళుతూ... వెళుతూ... చిట్టమ్మ ఒకసారి వెనక్కి తిరిగి చూసి "రాధకి పెళ్లయింది తెలుసా అమ్మ" అని అడిగింది. "తెలియదు చిట్టమ్మ" అన్నాను గట్టిగా... "దగ్గర సంబంధాలు వద్దని దూరంగా ఇచ్చేమమ్మ కొడుకు కూడా పుట్టాడు" అంది. "అవునా... బాగున్నారా" అని అడిగాను. "మంచిగా ఉన్నారమ్మ" అని అనుకుంటూ వెళ్లిపోయింది. తర్వాత ఎప్పుడు చూసినా ఒంటిమీద గాయాలతోనే చిట్టమ్మ కనబడుతూ ఉండేది. చుట్టుపక్కల వారు చిట్టమ్మ ఓర్పు, సహనం గురించి చెప్పుకునే వారు కానీ ఆమె మొగుడిని నిలదీయాలంటే భయపడేవారు.

ఆడపిల్లలు వారి జీవితాన్ని కుటుంబాలకి ఎంత పణంగా పెడతారు. పక్కనే తల్లిదండ్రులు ఉన్నా పెళ్లి అనే కట్టుబాటుకి కట్టుబడి పోతారు. పుట్టింట్లో ఉన్నా ఇలాగే కష్టంపై బ్రతకాలి కదా అని మానసికంగా బలంగా మారిపోతారు. ఈ దేశంలో తాగుబోతులను తయారు చేస్తున్న ప్రభుత్వాలు బాగుపడుతున్నాయి. ఈ తాగుబోతులతో చిట్టమ్మ లాంటి మహిళలు నరకం అనుభవిస్తున్నారు. ఒకసారి మా అమ్మ వాళ్ళ ఊరువెళ్లి పదిరోజులు పోయిన తర్వాత వచ్చాను. వచ్చిన తర్వాత ఇల్లంతా చిందరవందరగా ఉండడంతో ఇల్లు సర్దుకునే సరికే రెండు రోజులు పట్టింది. ఒకరోజు పని అంతా అయిన తర్వాత పాత పేపర్లు అన్నీ ముందేసుకుని చదువుతూ ఉండగా ఒక న్యూస్ దగ్గర నా కళ్ళు ఆగిపోయాయి. వడ్డెర గేర్‌లో ఒకమహిళ ఆత్మహత్య అని ఉంది. తెలిసిన గేర్ కాబట్టి ఎవరా... అని చదవడం ప్రారంభించాను. మహిళ పేరు చిట్టమ్మ అని ఉంది. నాకు గుండె పగిలిపోయింది. మన చిట్టెమ్మ నేనా.. అయ్యి ఉండకపోవచ్చు, అని న్యూస్ మొత్తం చదివాను. అందులో పెద్దగామేటర్ లేదు. ఆమెకు ఇద్దరు పిల్లలు అని, ఉరివేసుకొని అత్మహత్య చేసుకుందని మాత్రమే ఉంది. వెంటనే ఫోన్ తీసుకుని చిట్టెమ్మ పనిచేసే ఓనర్‌కు ఫోన్ చేశాను. నేను విషయం చెప్పి అడగ్గానే "అవును శ్రీదేవి ఆ చిట్టమ్మనే! దుర్మార్గుడు చంపేశాడు. ఆడి చేతిలో చచ్చిపోయింది" అని ఏడవడం మొదలు పెట్టింది. నేను వెంటనే ఫోన్ పెట్టేసి రూరల్ సిఐకి ఫోన్‌చేసి విషయం అడిగాను. "ఆ అమ్మాయి నాకు బాగా తెలుసు అని, విషయం నాకు ఆలస్యంగా తెలిసిందని భర్తను అరెస్టు చేశారా లేదా" అని అడిగాను. "ఎవరి మీద ఫిర్యాదు చేయడానికి అక్కడ ఎవరూ ముందుకు రాలేదని మేమే ఫిర్యాదు రాశామని పోస్టుమార్టం రిపోర్ట్ వస్తే తప్పకుండా భర్తను అరెస్టు చేస్తామని" చెప్పాడు.

నాకు ఏడుపు వస్తుంది. నా కంఠం దుఃఖంతో పూడుక పోయింది. "ఒక్కసారి ఆమె శరీరాన్ని అంతా చూడండి. వాడు కొట్టని చోటులేదు. ఆమె శరీరం అంతా గాయాలు. చిట్టెమ్మ ఎవరు చెప్పినా మారే రకం కాదు. ఈ జన్మకి నా తలరాత ఇంతే అనుకుంటా" అని వెళ్ళిపోయింది. భర్తను, అత్తను వెంటనే అరెస్టు చేయండి." అని చాలా ఆవేశంతో అన్నాను.

"లేదు మేడం, ఆ ఇంట్లో అదే సమయంలో చిట్టెమ్మ కొడుకు కూతురు ఉన్నారు. కాబట్టి వాళ్ళ స్టేట్మెంట్ కూడా రాసుకున్నాము. పాప భయపడి ఏమీ చెప్పలేక పోతుంది. బాబు మాత్రం ధైర్యంగానే ఉన్నాడు". "అమ్మా, నాన్న కొట్లాడుకున్నారు. నాన్న బయటకు వెళ్లిన తరువాత అమ్మ ఇంట్లో ఉరివేసుకొని చని పోయింది" అని చెప్పాడు. "మీరు ఇంకా ఏమైనా మాట్లాడాలి అనుకుంటే స్టేషన్‌కి రండి" అని ఫోన్ పెట్టేసాడు.

నాకు ఆ రోజంతా బ్రెయిన్ పనిచేయలేదు. నేను చిట్టెమ్మను కాపాడుకోలేకపోయానా! అనే న్యూనతా భావంతో మళ్లీ మళ్లీ గుర్తు వచ్చి ఏడుపు వచ్చింది. మనసంతా భారంతో భారతమ్మ ఇంటికి వెళ్లాను. భారతమ్మ నన్ను చూడగానే దుఃఖం అపుకోలేక ఏడ్చేసింది.

"నా బిడ్డను నేను కాపాడుకోలేకపోయాను తల్లి" అని గట్టిగా ఏడవడం మొదలుపెట్టింది. రా! బిడ్డ ఆడితో ఉంటే నీ పాణాలు పోతాయి అని ఎన్నిసార్లు చెప్పినా వినలేదమ్మ నా బిడ్డ. నా కడుపే కాలిపోయింది..." అని ఏడుస్తూనే ఉంది. నాకు కళ్ళు తిరిగినట్లు అయ్యి అక్కడే ఒక చెట్టు కింద కూలబడ్డాను. "ఆడపిల్ల పుట్టింట్లో ఉంటే అందరూ కాకుల్లా పొడుచుకు తింటారు అమ్మ.... నేను వచ్చి అక్కడ ఉంటే మిమ్మల్ని కూడా వాడు సతాయిస్తాడు. వద్దు నా గురించి ఆలోచన చేయకు అని చెప్పేది." అంటూ భారతమ్మ ఏడుస్తూనే ఉంది. కంప్లైంట్ ఎందుకు ఇవ్వలేదమ్మా అని అడిగాను. "అమ్మా మేము ఇద్దామనే అనుకున్నాము. ఈ కులపోలు, బంధువులు అందరూ కూడా తల్లి పోయింది నువ్వు కంప్లైంట్ ఇస్తే ఆ బిడ్డలకి తండ్రి కూడా ఉండడు అని నా నోరు మూయించారు" అని చెప్పింది. "అ పిల్ల గాడితో కూడా అలాగే చెప్పించారు. ఈ బంధువులంతా కలిసి ఆడిని కాపాడుకున్నారు."

"ఈ పోలీస్ స్టేషన్ల వెంట తిరిగే శక్తి నాకు ఉంటే నా బిడ్డను ఎప్పుడో కాపాడుకునే దాన్ని. నాకు చేతకాలేదమ్మా." అని ఏడుస్తూనే ఉంది. ఎక్కువసేపు అక్కడ ఉండ బుద్ధి కాలేదు. వెంటనే లేచి వచ్చేసాను. ఈ భూమి మీద జీవులకు మరణాలు సహజం. కానీ మహిళల మరణాల వెనకాతల చాలా కారణాలు ఉంటాయి. ఆడపిల్లల చుట్టూ, వాళ్ళ ఆలోచనల చుట్టూ చాలా కుట్రపూరితమైనటువంటి సంకెళ్ళను బిగించారు. మన కళ్ళకు కనిపించని నిర్బంధాలు, అణిచివేతలు, ఆచారాలు అనే సంకెళ్ల తో నిత్యం బ్రతకాలి. మహిళల చుట్టూ హింస, మతం, ఆచారాలు, సాంఘిక దురాచారాలు, సాంప్ర దాయాలు ఇవన్నీ పోక కత్తెర లాగా చుట్టిముట్టి ఉంటాయి. ఎక్కడో ఒక దగ్గర ఆమె జీవితం బలి కావాల్సిందే. ఎంతో ధైర్యంగా ఎదుర్కొందామని చూస్తే పిల్లలను గుది బండలుగా తగిలిస్తారు. కుటుంబ భారాన్ని ఆమెపై నెట్టేస్తారు. ఒకవేళ ఇవన్నీ కాదని బయటకు వచ్చి బ్రతకాలి అనుకుంటే, అక్రమ సంబంధాలు అంటకట్టడంతో ఆమె వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తారు. పతివ్రతల లిస్టులో నుంచి ఆమెను తీసేస్తారు.

ఆ మధ్యన నేను బేబీ అనే సినిమా చూశాను. అందులో హీరోయిన్ ఒకేకాలంలో ఇద్దరు పురుషులతో (పేమాయణం సాగించడం, తర్వాత ఇద్దరినీ కాకుండా మరొక వ్యక్తిని పెళ్లి చేసుకోవడాన్ని దర్శకుడు చాలా బాగా చూపించాడు. ఆడపిల్లల ప్రేమలు, పెళ్లిళ్లు చాలా పర్ఫెక్ట్‌గా

రేపటి సంచికలో

'మహిళా రైతు' ఎందరికో ఆదర్శం

వ్యవసాయంలో నూతన విధానాలను అనుసరించిన ఓ మహిళా రైతు చేతితో వడ్లు వెదజల్లే ప్రక్రియతో అధిక దిగుబడులు సాధిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. పొలంలో మహిళ రైతు చేసిన కృషిని గుర్తించిన శాస్త్రవేత్తలు ఆమెను జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా ప్రోత్సహించారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెద్దగా చదువుకొని మహిళా.. నూతన సాగు విధానంతో సిరులు పండిస్తోంది. ఆమె చేస్తున్న కృషికి అవార్డులన్ని దాసోహం అంటున్నాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా.. ఎంతో మందికి ఆదర్శనంగా నిలుస్తోన్న కరీంనగర్ జిల్లా కొండపల్కల గ్రామానికి చెందిన రూపిరెడ్డి లక్ష్మి.. కథ మీకోసం.

ఇంట్లో ఇల్లాలిగానే కాదు.. ఓ మహిళ అనుకుంటే అంతరిక్షానికి కూడా వెళ్లగలదు అని నిరూపిస్తున్నారు. అన్ని రంగాల్లో.. ఎవ్వరికీ తాము తక్కువ కాము అని.. తమ శక్తిని సమాజానికి చాటిచెప్తున్నారు. అయితే.. పారిశ్రామిక వేత్తలుగా కొందరు.. అనుకున్న ఉద్యోగాల్లో రాణిస్తూ మరికొందరు.. రాజకీయాలు, సినిమాలు ఇలా తమకు నచ్చిన రంగాల్లో అత్యున్నత స్థాయిని అధిగమిస్తున్నారు మహిళలు. ఈ నేపథ్యంలోనే ఓ మహిళ మాత్రం.. వ్యవసాయ రంగంలో అద్భుతాలు సృష్టిస్తూ.. అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. మహిళా రైతుగా తాను చేస్తున్న కృషి.. అటు శాస్త్రవేత్తలను సైతం ఆశ్చర్యపరుస్తోంది. వ్యవసాయంలో ఆమె సాధిస్తోన్న అద్భుతాలకు అవార్డులు సైతం దాసోహం అంటున్నాయి. ఆమె ఎవరో కాదు.. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం కొండాపల్కల గ్రామానికి చెందిన రూపిరెడ్డి లక్ష్మి. కొన్నేళ్ల ముందు అందరిలాగే ఆమె కూడా ఒక సాధారణ గృహిణి. పెద్దగా చదువుకోని లక్ష్మి.. ఇప్పుడు రాష్ట్రంలోనే కాదు.. దేశంలోనే ఎందరో అన్నదాతలకు ఆదర్శంగా నిలుస్తోన్న మహిళా రైతు.

భర్త ప్రోత్సాహంతో..

వ్యవసాయ కుటుంబంలో పుట్టిన లక్ష్మి.. పెద్దగా చదువుకోలేదు. కానీ.. వ్యవసాయం అంటే మాత్రం అమితమైన ప్రేమ. అందుకే.. తమకున్న పొలంలో తన భర్తతో కలిసి వ్యవసాయం చేసింది. అయితే.. అందరిలా కాకుండా.. వినూత్న రీతిలో వ్యవసాయం చేసి అద్భుత ఫలితాలు సాధించింది. తన భర్త తిరుపతి రెడ్డి ప్రోత్సాహంతో వ్యవసాయం సాగులో.. వెదజల్లే పద్ధతి పాటిస్తూ.. అధిక దిగుబడులు సాధించింది. ఆమె పాటించిన పద్ధతి.. సాధించి ఫలితాలు శాస్త్రవేత్తలను సైతం విస్మయ పరిచాయి. పొలం దున్నటం మొదలుకొని విత్తనాలు వెదజల్లి, కలుపు మొక్కలు తీసి, మందులు పిచికారి కొట్టడం, పండిన వరిని మార్కెట్ తరలించే వరకు అన్ని పనులు లక్ష్మి ఒక్కతే చేయడం విశేషం.

ఇందుకోసం లక్ష్మీ.. ట్రాక్టర్ నడపడంతో పాటు బైక్, కారు నడపటం కూడా నేర్చుకుంది.

వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇప్పటికే అనేక అవార్డులు, ప్రశంసా పత్రాలు లక్ష్మి అందుకుంది. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి 92 వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా 2019-20 సంవత్సరానికి ICAR ప్రకటించిన జగ్జీవన్ రామ్ అభినవ జాతీయ పురస్కారం రూపొ

ండ్డి లక్ష్మికి దక్కడం ఆమె వ్యవసా యంలో చేసిన కృషికి ఫలితమే. అదే కాకుండా 2019 రాష్ట్ర స్థాయిలో రైతురత్న, యూనివర్సిటీ అఫ్ అగ్రి కల్చర్ సైన్సెస్ బెంగళూరు, ఇండియన్ సైన్సు కాంగ్రెస్ అసోసియేషన్ కలకత్తా వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన 107 ఇండియన్ సైన్సు కాంగ్రెస్ మహిళ రైతుగా రూపిరెడ్డి లక్ష్మి పాల్గొంది.

రైతే రాణి.. ఆశయం కోసం..

తాను చేస్తున్న కృషికి అవార్డులు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్న లక్ష్మి.. ఎప్పటి నుంచో వస్తోన్న రైతే రాజు అనే నానుడిని.. రైతే రాణిగా మార్చాలని ఆశయం పెట్టుకుంది. తన ఆశయం మరింత మంది మహిళా రైతులకు ఆదర్శం కావాలని లక్ష్మి ఆకాంక్షిస్తోంది. అయితే.. వెదజల్లే పద్ధతిన వరి పండించినప్పుడు.. లక్ష్మికి మొదట్లో అనుకున్నంత పంట రాలేదు. అయినా.. నిరుత్సాహపడలేదు. తన ప్రయత్నాన్ని ఆపలేదు. గ్రామంలో కూడా కొంతమంది రైతులు లక్ష్మి గురించి వెటకారంగా మాట్లాడారు. అయినప్పటికీ నిరుత్సాహ పడకుండా భర్త సహకారం అందించడంతో లక్ష్మి తిరిగి సాగులో వెదజల్లే పద్ధతిన వ్యవసాయం చేయడం.. అధిక దిగుబడులు సాధిస్తోంది. అయితే వ్యవసాయంలో చేసే ప్రతి పనికి కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట శాస్త్ర వేత్తల పూర్తి సహాయ సహకారాలు ఉన్నాయి అని లక్ష్మి చెబుతోంది.

విద్యార్థులకు సైతం పాఠాలుగా..

ఇటలీ, జర్మనీ, ఫ్రాన్స్ దేశాల నుంచి వ్యవసాయ నిపుణులు అధికారులు రైతులు కొండపల్కలలోని లక్ష్మి వ్యవసాయ క్షేత్రానికి వచ్చి ఆమె అనుసరిస్తున్న నూతన సాంకేతిక విధానాలను అడిగి తెలుసుకున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల వ్యవసాయ విద్యను అభ్యసిస్తోన్న విద్యార్థులు నేపాల్ దేశంలో విద్యను అభ్యసిస్తోన్న విద్యార్థులు సైతం ఆమె క్షేత్రంలో పర్యటించి వ్యవసాయ సాగు పద్ధతులు తెలుసుకున్నారు. గత సంవత్సరం చివర్లో జరిగిన ఢిల్లీలో జరిగిన జాతీయ కిసాన్ మేళ కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి నలుగురు రైతులకు అవకాశం రాగా అందులో లక్ష్మీ ఒక్కరే మహిళ రైతు కావడం విశేషం.

జాతీయ స్థాయిలో గుర్తింపు..

ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరీలో కేంద్ర సివిల్ సర్వీసెస్ శిక్షణ అధికారులకు వ్యవసాయం, సాంకేతికత, నూతన సాగుపై అవగాహన కల్పించడానికి తెలంగాణ నుంచి ఒక్క రూపిరెడ్డి లక్ష్మికి మాత్రమే ఆహ్వానం రాగా ఇంట్లో ఉన్న పరిస్థితుల కారణంగా తాను హాజరు కాలేకపోయింది. ఇలా ఒక మహిళ రైతు అనుకున్నది సాధించే వరకు అన్ని తానే అయి పనిచేస్తే గుర్తింపు తానంతట అదే వస్తుంది అని ఆ మహిళ రైతు లక్ష్మి చెప్తోంది. తాను నమ్మిన విధంగా వ్యవసాయ క్షేత్రంలో చేసిన కృషి ఫలితంగానే ఇప్పుడు ఆమె రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సాధించాలని కోరుకుందాం.

హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్ విభాగంలో బదిలీలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 1 : హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని అర్బన్ ఫారెస్ట్రీ విభాగంలో బదిలీలు చేపట్టారు. అటవీ శాఖ నుంచి డిప్యూటేషన్‌పై వచ్చి విధులు నిర్వహిస్తున్న వివిధ హోదాల్లో ఉన్న అధికారులు బదిలీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఔటర్‌రింగు రోడ్డుతో పాటు నగరంలోని హుస్సేన్‌సాగర్, పలు పార్కులు, నగర శివారు ప్రాంతాల్లో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్కులను విజయవంతంగా చేపట్టడంలో హెచ్ఎండీఏ అర్బన్ ఫారెస్ట్రీ విభాగం అధికారులు క్షేత్ర స్థాయిలో కీలకంగా పనిచేశారు. హైదరాబాద్ మహానగరానికి మణిహారంగా ఉన్న ఔటర్ రింగు రోడ్డు 158 కి.మీ పొడవునా పచ్చదనం పెంపొందించేందుకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిరంతర పర్యవేక్షణ, పచ్చదనం ఉండేలా నిర్వహణను అర్బన్ ఫారెస్ట్రీ విభాగం చేపట్టింది.

సుస్థిర పాలనా.. సమగ్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం : ఈటల

ఎల్‌బి నగర్ ఏప్రిల్ 1 (జనం సాక్షి) : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్‌లోని రెడ్డి గార్డెన్స్ నుంచి నందనవనం వరకు నిర్వహియించిన రోడ్ షో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ స్థిరమైన ప్రభుత్వం సమర్ధ పాలనా అట్ట అడుగు వర్గాలభివృద్ధి బీజేపీ కే సాధ్యం అన్నారు ప్రధాని మోడీ అవినీతి రహిత పాలనా అందిస్తున్నారని ఈటల పేరుకొన్నారు. దేశం ప్రపంచం లో మూడవ స్థానంలో అర్థికం గా ఎదుగు తున్నాడని వారు పేరు కొన్నారు అన్ని రంగాలలో దేశం పురోగతి సాధించ్చిందని వారు పేరుకొన్నారు. కాంగ్రెస్ మాట్లాగారాడితో ప్రజలను మోసం చేస్తున్నాడని విమర్శించారు. బిఆర్ఎస్‌కు ఓటు వేస్తె వృధా అని అపార్టీ గల్లీలో లేదు ఢిల్లీలో లేదు అనిపేరుకొన్నారు.వనస్థలిపురం డివిజన్లో హస్తినాపురం డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వాయించారు ఇట్టి కార్యక్రమాన్ని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటరులు మొద్దు లచ్చిరెడ్డి రాగులా వేంకటేశ్వర

రెడ్డి మాజీ కాన్సిలర్ అంజనకుమారగౌడ్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావురఘు రామ్ నేత జైపాలిరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు,శరత్ రమేష్ కార్యకర్తలు అందరూ హాజరై రోడ్ షో కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది

రెండో ప్రపంచ యుద్ధ వీరుడు
102 ఏళ్ల సుబేదార్ ధాన్సియా మృతి

న్యూఢిల్లీ: రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొని వీరోచితంగా పోరాడిన మాజీ సైనికుడు సుబేదార్ ధాన్సియా మార్చి 31న మరణించారు. మిజోరమ్‌కు చెందిన ఆయన 102 ఏళ్ల వయసులో తుది శ్వాస విడిచారని ఇండియన్ ఆర్మీ తెలిపింది. కీలకమైన కోహిమా యుద్ధంలో సుబేదార్ ధాన్సియా పోషించిన కీలక పాత్ర మిత్ర కూటమి దళాల విజయానికి దోహదపడిందని సీనియర్ ఆర్మీ అధికారి తెలిపారు. క్లిష్టమైన జెస్సామిలో ఆర్మీ బలగాల మోహరింపు సమయంలో 1వ అస్సాం రెజిమెంట్ వారసత్వాన్ని చాటడంలో ముఖ్య పాత్ర వహించారని ఆర్మీ అధికారి కొనియాడారు. భారత ఆర్మీ చరిత్రలో విజయ చిహ్నంగా ఆయన మిలిగిపోతారని అన్నారు. కాగా, పదవీ విరమణ తర్వాత కూడా సమాజం, దేశం పట్ల అంకితభావం, స్ఫూర్తిని సుబేదార్ ధాన్సియా కొనసాగించారని ఆర్మీ పేర్కొంది. తన అనుభవాలను తెలియజేయడంతోపాటు, విద్య, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఆయన చురుకుగా పాల్గొన్నట్లు వెల్లడించింది.

ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు

శంషాబాద్, ఏప్రిల్ 1(జనంసాక్షి) :

శంషాబాద్ మున్సిపల్ కార్యాలయం నుంచి సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్‌లో బాగంగా పారిశుధ్య కార్మికులు, నగర దీపికలు మరియూ మెప్మా సిబ్బంది మున్సిపల్ కమిషనర్లు సుమన్ రావు, బండ్లగూడ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్రతో కలిసి మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మంచి నాయకున ఎన్నుకుని అవకాశం ఓటు ద్వారా రాజ్యాంగం మనకు కల్పించింది అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య , ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువత పట్టుదల కృషితో ఎదగాలి

స్వయంకృషిని నమ్ముకుని జీవితంలో స్థిరపడాలి : జెడ్పిటిసి దశరథ్ నాయక్

తలకొండపల్లి/కడ్తాల్ ఏప్రిల్ 1(జనం సాక్షి):

యువత స్వయంకృషితో ఎదిగి జీవితంలో ఆర్థికంగా స్థిరపడాలని గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో నెనాపత్ శివ నూతనంగా ఏర్పాటు చేసిన జెసిబి శాస్త్ర ఎంటర్ప్రైజెస్ షాపును స్థానిక నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ యువత ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూడకుండా స్వయంకృషితో సొంత కాళ్ళ పై నిలబడే ప్రయత్నం చేయాలని సూచించారు.అప్పుడే జీవితంలో ఎన్ని అడ్డంకులు వచ్చినా వాటిని అధిగమించే శక్తి వస్తుందని అన్నారు.స్వయంకృషితో వ్యాపారం మొదలుపెట్టి అంచలంచెలుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీక్య నాయక్,డైరెక్టర్ వీరయ్య,సేవ్య నాయక్,నరసింహ,మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్,రాములు నాయక్,తులసిరామ్ నాయక్,సులోచన సాయిలు,మాజీ ఉప సర్పంచ్ శారదాపాండు,మాజీ వార్డు సభ్యులు శ్రీను,భీమన్ శ్రీను,శంకర్,నాయకులు రాజు ప్రేమ్ ప్రశాంత్,శీను,లక్ష్మణ్,పాండు తదితరులు పాల్గొన్నారు.

శాంతి కోసం నీరు

బ్రోచర్‌ను ఆవిష్కరించిన తనికెళ్ల భరణి

మహేశ్వరం, ఏప్రిల్1, (జనం సాక్షి) :

జలమండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జల సంరక్షణ అవగాహన కార్యక్రమాలలో భాగంగా ప్రముఖ సీనియర్ సినీ నటులు తనికెళ్ల భరణి నీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని జల సంరక్షణ కోసం జలమండలి సహకారంతో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల గురించి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ వనమాలి, సేవా రత్న, ఇండియన్ ఐకాన్ అవార్డ్ ల గ్రహీత డాక్టర్ టి సురేందర్ తెలియజేయడం జరిగింది. అనంతరం తనికెళ్ల భరణి చేతుల మీదుగా బ్రోచర్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్న జలమండలి మరియు సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులను అభినందిస్తూ... ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని నీటి వృధాను అరికట్టాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే ఇతర ప్రాంతాల్లో వస్తున్న నీటి కష్టాలు మనకు కూడా సంభవించే అవకాశం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయకుండా భవిష్యత్ తరాల కోసం సహజ వనరులను సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గాంధారి ప్రభాకర్, డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, విజయ ప్రతాప్ మహారాజ్, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో
ముస్లిం సోదరులకు దావత్ -ఈ -ఇఫ్తార్ విందు

వికారాబాద్ రూరల్ ఏప్రిల్ 1 (జనం సాక్షి) :

ముస్లిం సోదరులు కఠోర దీక్షలతో ఉపవాసాలు పాటికి శాంతి సందేశాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ముస్లిం సోదరులదే అని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు సోమవారం వికారాబాద్ లోని చిగుళ్ల పల్లి గ్రౌండ్స్ లో తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితగా వస్తున్న ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి అన్ని మండలాలు మరియు గ్రామాల నుండి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొని తమ ఉపవాస దీక్షను విరమించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నవాబ్ మహమూద్ ఆలం ఖాన్, ముజాఇద్ ఆలం ఖాన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ అజమతుల్లా ఖాన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఫహీం భాయ్, చేవెళ్ల ఎంపీ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి, కిషన్ నాయక్,వహీద్, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చైర్మన్.మంజుల రమేష్ అయూబ్ అన్సారీ, ముక్తార్ షరీఫ్,వెంకట్ రెడ్డి, పరుశరామ్ నాయక్,శ్రీనివాస్ ముదిరాజ్, రఘుపతి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అసిఫ్, సర్ఫరాజ్, జాఫర్, కరీం, రహీం తదితరులు పాల్గొన్నారు

ఐఐసీటీలో ఉద్యోగ అవకాశాలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 1 : కెమిస్ట్రీతోపాటు లైఫ్ సైన్సెస్‌లో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ చేసిన విద్యార్థులకు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో ఉద్యోగాలను కల్పిస్తోంది. రీసెర్చ్ అసోసియేట్, సీనియర్ ప్రాజెక్టు అసోసియేట్, ప్రాజెక్టు అసోసియేట్ వంటి పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 5, 8న జరి

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
02 ఏప్రిల్ 2024
తెలంగాణ

దేశంలో నరేంద్రమోడీ గాలీ వీస్తుంది

- రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపికి ఓటు వేయాల్సిందే
- నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్, ఏప్రిల్ 1 (జనంసాక్షి):
దేశంలో నరేంద్ర మోడీ గాలీ వీస్తుందని నల్గొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణములోనీ బీజేపీ కార్యాలయం నందు సూర్యాపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు బోబ్బాబాగ్యా రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శానం పూడి సైదిరెడ్డి మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 70 సంవత్సరాలలో చేయలేని అభివృద్ధి ని 4 సంవత్సరాలలో చేసి చూపించానని అన్నారు. దేశంలో మోడీ హవా కొనసాగుతుందని ప్రజలు మూడో సారి కూడా మోడీ ని కోరుకుంటున్నారాని అన్నారు. దేశం గురుంచి ఆలోచించే ప్రతి వ్యక్తి మోడీకి ఓటు వేయాలని అనుకుంటున్నారు. 60 సంవత్సరాలలో జరగని అభివృద్ధి మోడీ ప్రభుత్వంలో జరిగింది. పెండింగులో ఉన్న సమస్యలను పూర్తి చేసిన వ్యక్తి మోడీ, ఎన్నో సంవత్సరాలుగా ఉన్న 370 రద్దు, రామాలయం లాంటి వాటికి పరిష్కారం లభించింది. ఆక్రమిత పాకిస్తాన్ కూడా మన దేశంలో చేరడానికి సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది లక్షల కోట్ల రూపాయలు కేటాయించిన వ్యక్తి మోడీనే అన్నారు. 6 గ్యారెంటీ 60 అబద్ధాలు ఆడి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. పదవికి గ్యారంటీ లేని వారు 6 గ్యారంటీ లు అమలు చేస్తారా, కేంద్రంలో 400 పార్లమెంట్ సీట్లు గెలిచి మూడో సారి బీజేపీ అధికారంలోకి రాబోతుంది. నల్లగొండ జిల్లాలో బీజేపీ గెలిస్తే జిల్లాకు నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేసుకోవచ్చు. నల్గొండ పార్లమెంట్ గెలిస్తే కేంద్రం నుంచి నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేసి చూపిస్తానారు. అమెరికా లాంటి దేశంలో కూడా మోడీకి మంచి పేరు, పలుకుబడి ఉందనీ , రాష్ట్రంలో పేరుకే మంత్రులు కానీ ఒక్కరు కూడా పని చేసే పరిస్థితి లేదన్నారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉత్తమ్ ఇక్కడ స్థానికంగా ఉండి పంటలు ఎండి పోతున్న నీళ్లు విడుదల చేయలేదు. ఒక్క ఎకరానికి 30,000 వేల రూపాయలు పంట నష్టం ఇవ్వాలని డిమాండ్, బీఆర్ఎస్ పార్టీలో ఇవ్వాళ నిలబడటానికి అభ్యర్థులు కరువు, ఇండియా కూటమి మొత్తం కలిపి కూడా 50 సీట్లు రావడం కూడా కష్టంగా ఉంది. నేను రాజకీయాలకి వచ్చిన దగ్గర నుంచి యువత కోసం పని చేసినా, వచ్చే ఎన్నికల్లో400 సీట్లలో నల్లగొండ పార్లమెంట్ సీటు ఉండాలని కోరుతున్నా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే బీజేపీ పార్టీ కి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి కృష్ణయ్య, అంబాల నరేష్ టౌన్ పార్టీ అధ్యక్షుడు ఇంటి రవి, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆధార అభిమానాలు చురగొన్న

వందరోజుల కాంగ్రెస్ ప్రజా పాలన

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం బ్యూరో,ఏప్రిల్ 01 జనంసాక్షి):
వందరోజుల కాంగ్రెస్ ప్రజా పాలన తెలంగాణ ప్రజల ఆధార అభిమానాలు చురగొన్నదని వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత సాయి సమావేశం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కర్మన్ఘాట్ లోని కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్ లో జరిగినది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి గారు, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రామ్ రెడ్డి రాంరెడ్డి, టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా రేవంత్ రెడ్డిని ఘన విజయంతో గెలిపించినట్లుగానే ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని కూడా గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికలలో తుక్కుగూడలో నిర్వహించిన సోనియా గాంధీ సభతో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. అదే తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీతో నిర్వహిస్తున్న భారీ బహిరంగ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ లో జరుగుతున్న అభివృద్ధి మోడల్ దేశమంతటికి ఆదర్శం గా నిలుస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా అమలు కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాయన్నారు. వందరోజుల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన నీతి నియమాలతో ముందుకెళ్తుందని ఆయన పేర్కొన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీ ని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. డివిజన్ స్థాయి లో సమావేశాలు నిర్వహించాలన్నారు. సమన్వయం లోపాలు లేకుండా కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం ద్వారా పార్లమెంట్ పరిధిలో ని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమగ్ర అభివృద్ధి జరుతుందన్నారు. మూసీని ప్రక్షాళన, సమగ్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ను సుసంపన్న రాష్ట్రం గా తీర్చదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

సి అండ్ ఎండి ఎన్ బలరాంను సన్మానించిన అధికారుల సంఘం

- ఈ ఏడాది 70.02 బొగ్గు ఉత్పత్తి సాధించి..
- 69.80 టన్నుల బొగ్గును రవాణా చేసి చరిత్ర సృష్టించింది..

మణుగూరు, ఏప్రిల్ 01 జనంసాక్షి):
ఈ ఏడాది సింగరేణి సీఎం డి బాధ్యతలు తీసుకున్న మొదటి సంవత్సరంలోనే బొగ్గు ఉత్పత్తి.లక్ష్యం 70.మిలియన్ టన్నులు. సాధించటం.. తో..పాటు.అదే..స్థాయిలో..700 లక్షల టన్నుల బొగ్గు రవాణా..చేసి..రికార్డు..సృష్టించిన.. సందర్భంగా ఎన్.బలరాం ని.. సి ఎం ఓ ఏ ఐ సింగరేణి విభాగం అధికారుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ సింగరేణి భవన్ లో.. సోమవారం కలసి అభినందించి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే.. సంస్థ. డెరెక్టర్లు డి.సత్యనారాయణ, డైరెక్టర్ (ఈ%ఉ%యం), ఎన్.వి.కె.శ్రీనివాస్ డైరెక్టర్(పా%ఉ% ఆపరేషన్స్), జి.వెంకటేశ్వర్ రెడ్డి (పి.పి), ఆల్విన్.ఇ.డి.(కోల్ మూవ్ మెంట్) .కలసి.. అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సింగరేణి చరిత్రలో ఎంతో లేని విధంగా దాదాపుగా 70.02 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి గత రికార్డులను బద్దలు కొట్టిందని అన్నారు. దీంతోపాటు 69.80 టన్నుల బొగ్గును రవాణా చేసి మరో మైలు రాయిని దాటిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘము అధ్యక్షుడు టి.లక్ష్మీ పతి గౌడ్.పి.నర్సింహులు జనరల్ సెక్రెటరీ..పోనుగోటి శ్రీనివాస్, వైస్ ప్రసిడెంట్, కిరణ్ రాజ్ కుమార్ జాయింట్ సెక్రటరీ.,అదికారులు పి. మోహనరావు , డా. విష్ణు , మదార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఎండిపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించిన ఎంపీ నామ నాగేశ్వరరావు

వైరా, ఏప్రిల్ 01 జనంసాక్షి):
రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్ల రాష్ట్రంలో తాగు, సాగు నీటి ఇబ్బందులు తలెత్తి, పంటలు ఎండిపోయి ప్రజలు, రైతులు అల్లాడిపోతున్నారని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొణిజర్ల మండలం తీగల బంజరలో ఎంపీ నామ సోమవారం పర్యటించి, ఎండిపోయిన మొక్కజొన్న చేలను ఎమ్మెల్సీ తాతా మధు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నామ మీడియాతో మాట్లాడుతూ గత పదేళ్ళలో ఎన్నడూ ఈ దుస్థితి లేదని అన్నారు. ఉన్నకాస్త పొలంలో మొక్కజొన్న సాగుచేస్తే నీళ్ళందక ఎండిపోయిందని బాధిత రైతు భూక్య శ్రీను దంపతులు ఆవేధన వ్యక్తం చేశారని చెప్పారు.నష్ట పోయిన రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు రైతు పక్షంగా ఉండి, పోరాడుతానని స్పష్టం చేశారు. ముందస్తు కార్యాచరణ లేకపోవడం వల్లనే ఈ దుస్థితి దాపురించిందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నిక ల్లో తనను మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే ఖమ్మం జిల్లా వాణిని లోక్ సభలో వినిపించి, జిల్లా మరింత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పటివరకు రాజకీయలకతీతంగా పని చేసి, తెలంగాణా, ఖమ్మం జిల్లా అభివృద్ధికి పని చేశానని గుర్తు చేశారు.నీళ్లు, పెండింగ్ నిధులు, ప్రాజెక్టులు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల జడ్పీటీసీ పోట్ల కవిత , ముత్యాల సత్యనారాయణ, బాణా ల వెంకటేశ్వరరావు, కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు , చల్లా మోహన్ రావు,డాక్టర్ కాపా మురళి, బోడేపూడి బాబు, పారుపల్లి రవి, విజయ్, వీరన్న, పొగుల శ్రీను, పాసం గులపాటి శ్రీను, బోడపోతుల బాబు,దరిపల్లి రామారావు, భూక్యా మాన్ సింగ్, రవీందర్ , చిత్తారు సింహాద్రి యాదవ్, మోరంపూడి ప్రసాద్, చీకటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ లు

మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండటౌన్, ఏప్రిల్ 01(జనంసాక్షి):
మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో జిల్లా వ్యాప్తంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి చాలనాలు విధించడంతో పాటు కోర్టులో హాజరు పరుస్తున్నట్లు జిల్లా యస్.పి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చ్ నెలలో జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 457 మంది పట్టుబడగా వీరిని కోర్టు లో హాజరుపరచగా 07 గురికి ఒక రోజు, 04 గురికి రెండు రోజులు, ఒక్క రికి మూడు రోజుల జైలు శిక్ష మరియు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన వ్యక్తులకు జరిమానా విధించారని తెలిపారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ యువత, ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తామని తెలిపారు. మద్యం తాగి వాహనా లు నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలలో పట్టుబడిన వారందరి రోడ్డు ప్రమాదాల పట్ల ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో వారి ఫ్యామిలీ అధ్యర్యంలో అవగాహన కల్పించడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఎల్ సి డి ప్రాజెక్టర్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని వివరించారు. ప్రతీ వాహన దారులు వాహనానికి సంబందించిన సరియైన పత్రాలు వెంట ఉంచుకోవాలని పేర్కొన్నారు.మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులకు చర్యలు తప్పవని అన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో, పబ్లిక్ ప్లేస్ లలో మద్యం తాగితే చర్యలు తప్పవు అని హెచ్చరించారు.రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారం చేస్తూ బాధితులకు అండగా ఉండాలి

జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండటౌన్, ఏప్రిల్ 01 (జనంసాక్షి):
జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పై వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యల తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమని చర్యలు చేపట్టాం

కలెక్టర్ హరిచందన

నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 1,(జనంసాక్షి):
నల్గొండ జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కి వివరించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో తాగునీరు , యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలఏర్పాటు, వేసవిలో ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సంద ర్భంగా నల్గొండ జిల్లాకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ఇదివరకే సమ్మర్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని, ప్రజలు తాగునీటి ఇబ్బందికి గురికాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, నల్గొండ మున్సిపాలిటీపై ప్రత్యేక శ్రద్ధ వహించామని ,ఉదయ సముద్రం రిజర్వాయర్ కు ఇంకా తాగునీటి సరఫరా ఉన్నందున నల్గొండ పట్టణానికి సైతం తాగునీటికీ ఇబ్బంది లేదని ఆమె తెలిపారు.అలాగే జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇదివరకే ప్రారంభించడం జరిగిందని, అవసరమైన అన్ని ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తామని ఆమె ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి పూర్ణచందర్, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, పంచాయతి రాజ్, గ్రామీణ అభివృద్ధి, ఆర్డబ్ల్యూఎస్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాట్లపై శిక్షణా కార్యక్రమం

అధికారులకు పూర్తి అవగాహన కలగి ఉండాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్1(జనంసాక్షి)
పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలల్లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పాలేరు, మధిర, సత్తుపల్లి సెగ్మెంట్ ల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో ఖమ్మం, వైరా నియోజకవర్గ పీవో, ఏపీవో లకు శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఫారం-12ఏ, ఫారం-12 ద్వారా ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోస్టల్ బ్యాలెట్ లు పొంది, ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ఏవేని పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని, ఎన్నికల నిర్వహణ వంద శాతం విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. శిక్షణా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఇవిఎం యంత్రాలతో హాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, తహశీల్దార్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

తైక్వాండో పోటీలలో హుజూర్ నగర్ కి చెందిన విద్యార్థులకు గోల్డ్ మెడల్

- గోల్డ్ మెడల్ అందుకుంటున్న నున్నగొప్పుల జై వర్షన్ రెడ్డి

హుజూర్ నగర్ , ఏప్రిల్ 1 (జనంసాక్షి):
తెలంగాణ స్టేట్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో నల్గొండ ఇండోర్ స్టేడియంలో జరిగిన తైక్వాండో పోటీలలో హుజూర్ నగర్ కి చెందిన విద్యార్థులు సబ్ జూనియర్ కేటగిరి, క్యాడేట్ కేటగిరిలో వివిధ మెడల్స్ ని సాధించారని కోచ్ అంబేద్కర్ అన్నారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు ఎన్. జై వర్షన్ రెడ్డి, ఎన్. నాగ చరిత, జి.గౌతం కృష్ణ, ఎం. విశ్వక్సేన, సి.హెచ్.షణ్ముఖ ప్రియా,సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులు ఎన్. నాగరోహన్, జి. హర్షిత్, శ్రీ వర్షిత్, బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థులు కీర్తి నిరుప్, అగస్త్య లు ఉన్నారు.

నల్గొండ బిఆర్ఎస్‌లో జోష్ నెలకొన్నది

ఓటమిపై బాధపడొద్దు - రెడ్డి పుష్పంతో పోరాటం చేద్దాం

నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 1 (జనంసాక్షి):
నల్గొండ జిల్లా పార్టీ లో జోష్ నెలకొన్నదని, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. సోమవారం రోజు, నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఓటమిపై బాధ పడొద్దు, రెట్టింపు ఉత్సాహం తో పోరాటం చేద్దాం మన్నారు.మేము ఇచ్చిన ఉద్యోగాల కు, సీఎం రేవంత్ ఆర్డర్ పత్రాలు ఇచ్చి గొప్పలకు పోతున్నాడని విమర్శించారు.ఉద్యోగాలు ఇచ్చి కూడా మనం ప్రచారం చేసుకోలేకపోయాం. నిరుద్యోగులను,ఉద్యోగులను రెచ్చగొట్టి కాంగ్రెస్ లాభం పొందిందని,కేసీఆర్ ఉన్నన్నీన్నాళ్ళు అన్నదాతలకు, స్వర్ణయుగం అయిందనీ పేర్కొన్నారు.నల్గొండ లో చివరి బూములకు కూడా నీల్లిచ్చిన ఘనత కేసీఆర్ దని,ఇకనైనా మనం చేసిన పనులను ప్రజలకు చెప్పుకుందాం,ఉమ్మడి నల్గొండ లో 3 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసినం,కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలకు ప్రజలు బోల్తా పడ్డారు.కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది,మళ్ళీ ఉల్లల్లో బోర్లు బండ్ల మోతలు వినబడుతున్నాయని చెప్పారు. రైతుల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ మోసం చేసింది,ఇవ్వాళ బ్యాంక్ లు అన్నదాతలను పిడిస్తున్నాయని,రైతుబందు ఇవ్వకుండా మోసం చేశారు. కోమటిరెడ్డి అన్నదాతలను చెప్పుతో కొడతాం అంటాడు, ఉత్తమ్ మేమో రైతు బంధు దుబారా అంటున్నాడు,ఇప్పుడు అన్నదాతలు కాంగ్రెస్ వాళ్ళను చెప్పుతో కొట్టాలని కోరారు. ఎంపీ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలనీ కార్యకర్తలు. నల్గొండ ఎంపీ ని గెలుస్తాం,రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్న అంటున్నాడు, నువ్వేమైన జేబు దొంగవా అని అడుగుతున్ననీ ఎద్దేవ చేశారు.రేవంత్ కు నల్గొండ ఖమ్మం కాంగ్రెస్ నేతలతోనే డేంజర్ ఉన్నది. నాయనా అది ముందు చూసుకో,ని పార్టీలోనే ఎక్ నాథ్ షిండే లు వున్నారు రేవంత్ జాగ్రత్తగా ఉండు.పొంకణాల రెడ్డి రేవంత్ రెడ్డి,420 హామీలు నెరవేర్చే దాకా నిన్ను వదలం,పోరాటం చేస్తాం,పార్లమెంటు ఎన్నికల తర్వాత బీజేపీ లోకి పోయే మొట్టమొదటి వ్యక్తి రేవంత్ రెడ్డినని తెలిపారు. కేస్ లు తప్పించుకునెందుకు బీజేపీ లో చేరుతాడని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, నలగొండ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర

పసిడి పైపైకి..

10 గ్రాములు రూ.70 వేలు పైనే!

దిల్లీ(జనంసాక్షి):బంగారం ధర మళ్లీ పెరిగింది. పసిడి ధర సరికొత్త గరిష్ఠాలకు చేరింది. బులియన్ మార్కెట్లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి (24 క్యారెట్లు) ధర సోమవారం సాయంత్రం నాటికి రూ.70,978 పలుకుతోంది.అంతక్రితం రోజుతో పోలిస్తే రూ.వెయ్యికి పైగా పెరగడం గమనార్హం. అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ పెరగడంతో దేశీయంగానూ ధరలు పెరుతున్నాయి. వెండి సైతం కిలో రూ.1,120 మేర పెరిగి రూ.78,570కి చేరింది.ఇటీవల అమెరికాలో వెలువడిన ద్రవ్యోల్బణ గణాంకాలు ఆశించిన స్థాయిలో ఉన్నాయి. దీంతో జూన్ నుంచి వడ్డీ రేట్లు తగ్గించొ చ్చన్న అంచనాలు బలపడ్డాయి. పసిడికి గిరాకీ బాగుందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌లో సీనియర్ అనలిస్ట్ దిలీప్ పర్మార్ తెలిపారు. దీనికితోడు చైనా నుంచి డిమాండ్ పెరగడమూ మరో కారణమన్నారు. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్స్ (31.10 గ్రాములు) 2,265.73 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. త్వరలో పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ సహా అమెరికా నుంచి వెలువడాల్సిన కీలక గణాంకాలు ఫెడరల్ రిజర్వ్ పరపతి విధాన నిర్ణయాలను నిర్దేశించొచ్చని బీఎన్‌పీ పారిబాస్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ సింగ్ తెలిపారు.ప్రాంతాన్ని బట్టి బంగారం ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. వాస్తవ ధర కోసం దగ్గర్లోని బంగారం దుకాణదారుడిని సంప్రదించగలరు.

పెట్రోల్, డీజిల్ వాహనాలకు.. స్వస్తి పలకడం సాధ్యమే!

నాగ్‌పూర్(జనంసాక్షి): భారత్‌ను 'గ్రీన్ ఎకానమీ'గా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా హైబ్రిడ్ వాహనాలపై జీఎస్టీ తగ్గించడంతోపాటు 36 కోట్ల పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి దేశానికి విముక్తి కలిగించాలని కోరుకుంటున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.పెట్రోల్, డీజిల్ వాహనాలను వదిలించుకోవడం సాధ్యమేనా? అనే ప్రశ్నకు బదులిస్తూ.. 'శాతం సాధ్యమే' అని ధీమా వ్యక్తం చేశారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేంద్ర మంత్రి ఈ విధంగా మాట్లాడారు.'ఇంధనం దిగుమతికి భారత్ రూ.16 లక్షల కోట్లు ఖర్చు పెడుతోంది. ఈ డబ్బును రైతుల జీవితాలను మెరుగుపరిచేందుకు ఉపయోగించుకోవచ్చు. తద్వారా గ్రామాలు వృద్ధి చెందడంతోపాటు యువతకు ఉపాధి కూడా లభిస్తుంది. హైబ్రిడ్ వాహనాలపై జీఎస్టీని ఐదు శాతానికి, ఫ్లెక్స్ ఇంజిన్లపై 12 శాతానికి తగ్గించే ప్రతిపాదనను ఆర్థికశాఖ ఆమోదం కోసం పంపించాం. ప్రస్తుతం అది పరిశీలనలో ఉంది' అని గడ్కరీ తెలిపారు. జీవ ఇంధనం వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా ఇంధన దిగుమతికి ముగింపు పలకవచ్చని దృఢంగా విశ్వసిస్తున్నానని అన్నారు. ప్రత్యామ్నాయ ఇంధనాల కోసం 2004 నుంచి ప్రయత్నాలు చేస్తున్నానని, ఐదారేళ్లలో పరిస్థితులు మారతాయని గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది కష్టమే కానీ, అసాధ్యం కాదన్నారు. ఇదే తన దార్శనికత అని చెప్పారు. ఈ లక్ష్యాన్ని చేరేందుకు ఎంతకాలం పడుతుందనే విషయంపై స్పష్టత లేనప్పటికీ.. ప్రస్తుతం విద్యుత్ వాహనాలు మార్కెట్‌లోకి వస్తున్న తీరును చూస్తే భవిష్యత్తు కాలం జీవ ఇంధనానిదేనని తెలిపారు.'హైడ్రోజన్‌తో నడిచే కారులో తిరుగుతున్నాను. చాలా మంది ఇళ్లలోనూ ఎలక్ట్రిక్ కార్లు చూస్తున్నాం. గతంలో ఇది అసాధ్యమని చెప్పినవాళ్లే.. ఇప్పుడు తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారు. 20 ఏళ్లుగా నేను చెబుతున్న మాటలను నమ్మడం మొదలుపెట్టారు. టాటా, అశోక్ లేలాండ్‌లు కూడా హైడ్రోజన్‌తో నడిచే ట్రక్కులను ప్రవేశపెట్టాయి. ఎల్ఎన్‌జీ/సీఎన్‌జీతో నడిచే ట్రక్కులూ ఉన్నాయి. దేశంలో 350 బయో-సీఎన్‌జీ ఫ్యాక్టరీలు ఉన్నాయి. రానున్న రోజుల్లో భారీ మార్పు వస్తుంది. బజాజ్, టీవీఎస్, హీరో వంటి సంస్థలు ఫ్లెక్స్ ఇంజిన్లతో కూడిన బైకులు తయారు చేసేందుకు యత్నిస్తున్నాయి. ఆటోరిక్షాలు ఇదే తరహా సాంకేతికతతో రానున్నాయి' అని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో దేశంలో ఇంధన దిగుమతికి తెరపడుతుందని.. స్వావలంబన దేశంగా మారుతుందనే విశ్వాసం ఉందన్నారు.

మార్చిలో జీఎస్టీ మోత..

రెండో అత్యధికం ఇదే

దిల్లీ(జనంసాక్షి):దేశంలో వస్తు, సేవల పన్ను వసూళ్లు మరోసారి భారీగా నమోదయ్యాయి. మార్చి నెలకు గానూ రూ.1.78 లక్షల కోట్ల వసూళ్లు జరిగినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ సోమవారం తెలిపింది.గతేడాది ఇదే నెలతో పోలిస్తే వసూళ్లు 11.5 శాతం మేర పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరంలో (2023-24) మొత్తంగా రూ.20.14 లక్షల కోట్ల మేర జీఎస్టీ వసూలైంది.జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత 2023 ఏప్రిల్‌లో అత్యధికంగా రూ.1.87 లక్షల కోట్లు వసూలైంది. ఆ తర్వాత ఇదే అత్యధికం కావడం గమనార్హం. మొత్తం వసూళ్లలో సీజీఎస్టీ వాటా రూ.34,532 కోట్లు, ఎస్‌జీఎస్టీ రూ.43,746 కోట్లు, ఐజీఎస్టీ రూ.87,947 కోట్లుగా ఉంది. సెస్సుల రూపంలో మరో రూ.12,259 కోట్లు వచ్చింది. అంతకుముందు ఏడాది సగటున నెలకు 1.5 లక్షల కోట్లు చొప్పున జీఎస్టీ వసూళ్లు జరగ్గా.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తం 1.68 లక్షల కోట్లకు పెరిగింది.రాష్ట్రాల వారీగా చూస్తే తెలంగాణలో గతేడాది మార్చిలో రూ.4804 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. ఈ ఏడాది ఆ మొత్తం 5,399 కోట్లకు పెరిగింది. 12 శాతం వృద్ధి నమోదైంది. ఏపీలో 16 శాతం వృద్ధి నమోదైంది. గతేడాది రూ.3,532 కోట్లుగా ఉన్న జీఎస్టీ వసూళ్లు రూ.4082 కోట్లకు పెరిగాయి.

వాహన బీమా సంస్థల క్లెయిమ్స్ రేషియో ఎంతెంత?

వాహన బీమా కూడా ఇతర బీమా పాలసీల వంటిదే. పేరులో ఉన్నట్లుగానే అన్ని రకాల మోటర్ వాహనాలకు ఈ బీమా వర్తిస్తుంది. వాహనదారుల భద్రత, ఇతరుల రక్షణ కోసం ప్రభుత్వం వాహన బీమాను తప్పనిసరి చేసింది.అనేక రకాల వాహన బీమా పాలసీలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి వాహనదారుడూ తమ వాహనానికి తప్పనిసరిగా బీమా తీసుకోవాలి.బీమా చేసేటప్పుడు ఏ బీమా సంస్థ వేగంగా, ఎక్కువ శాతం క్లెయింలను సెటిల్ చేస్తుందో తెలుసుకోవడం చాలా ముఖ్యం.

కొత్త ఏడాదిలో లాభాలు జోరు..

ఇంట్రాడేలో ఆల్‌టైమ్ గరిష్ఠాలకు సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. కొత్త ఆర్థిక సంవత్సరాన్ని లాభాలతో ఆరంభించాయి. ఇంట్రాడేలో ఆల్‌టైమ్ గరిష్ఠాలను తాకిన సూచీలు కాస్త క్షీణించి ఓ మోస్తరు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ పెట్టుబడుల మూలంగా సూచీలు లాభపడ్డాయి. సెన్సెక్స్ 74 వేలు, నిఫ్టీ 22,450 ఎగువన ముగిశాయి.సెన్సెక్స్ ఉదయం 73,968 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 74,254.62 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 363.20 పాయింట్ల లాభంతో 74,014.55 వద్ద ముగిసింది. నిఫ్టీ 135.10 పాయింట్ల లాభంతో 22,462 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.40గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, ఎల్‌అండ్ టీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టైటాన్, నెస్లే ఇండియా, భారతీ ఎయిర్‌టెల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, టెక్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 86.64 డాలర్లు, బంగారం ఔన్సు 2,270 డాలర్లు వద్ద ట్రేడవుతున్నాయి.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 3.95	₹ 3.97

బంగారం ధరలు (10 గ్రాములు)

	హైదరాబాద్
₹61,250 (22 క్యారెట్లు)	₹66,820 (24 క్యారెట్లు)
చెన్నై	
₹61,850 (22 క్యారెట్లు)	₹67,470 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹80,500

కొత్త ఆర్థిక సంవత్సరానికి భారీ లాభాలతో స్వాగతం!

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కొత్త ఆర్థిక సంవత్సరాన్ని సోమవారం లాభాలతో ప్రారంభించాయి. ఆసియా మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలుస్తున్నాయి.ఉదయం 9:21 గంటల సమయంలో సెన్సెక్స్ 536 పాయింట్లు లాభపడి 74,188 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 168 పాయింట్లు పెరిగి 22,495 దగ్గర కొనసాగుతోంది.సెన్సెక్స్-30 సూచీలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎస్‌బీఐ, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ టెక్, ఎల్ అండ్ టీ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌యూఎల్, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా మార్కెట్లు గతవారాన్ని స్వల్ప లాభాలతో ముగించాయి. నేడు ఆసియా ప్రధాన సూచీలు సానుకూలంగా ట్రేడవుతున్నాయి. 'దేశీయ సంస్థాగత మదుపర్లు ' రూ.2,691.52 కోట్ల స్టాక్స్‌ను కొన్నారు. మార్చి వాహన విక్రయాలు, వసూళ్లు, పీఎంఐ గణాంకాలపై మదుపర్లు దృష్టి పెట్టొచ్చు. ఏప్రిల్ 3-5 తేదీల్లో జరగనున్న ఆర్‌బీఐ ద్రవ్యపరపతి విధాన సమావేశం కీలకం కానుంది.

హెూరెత్తిన్న బందీల కుటుంబాల నిరసనలు

నెతన్యాహుకు వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతం

జెరూసలెం: ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వేలాది మంది ఆదివారం నిరసన ప్రదర్శన చేపట్టారు.జెరూసలెంలోని పార్లమెంట్ ముందు గుమిగూడి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. హమాస్ చెరలో ఉన్న బందీలను వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. ముందస్తు ఎన్నికలు నిర్వహించాలని ప్రజలు నినదించారు.గతేడాది అక్టోబర్ 7న హమాస్ జరిపిన దాడిలో 1200 మంది ఇజ్రాయెలీలు మరణించిన విషయం తెలిసిందే. దాదాపు 250 మందిని బందీలుగా చేసుకున్నారు. ఈ ఘటన తర్వాత యావత్ ఇజ్రాయెల్ (ఎబతీజీవత్రీ) ఏకతాటిపైకి వచ్చింది. హమాస్‌పై ప్రారంభించిన యుద్ధంలో ప్రభుత్వానికి మద్దతుగా నిలిచింది. కానీ, ఇప్పటికీ పరిస్థితులు ఓ కొలిక్కి రాలేదు. ఇంకా చాలా మంది హమాస్ చెరలో బందీలుగానే ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు రెండు వర్గాలుగా చీలిపోయారు. కొందరు నెతన్యాహు పోరాటానికి మద్దతుగా నిలుస్తుంటే మరికొందరు యుద్ధానికి వెంటనే ముగింపు పలికి బందీలను విడిపించాలని డిమాండ్ చేస్తున్నారు.నవంబర్‌లో కుదిరిన సంధి మేరకు దాదాపు సగం మంది బందీలను హమాస్ విడుదల చేసిన విషయం తెలిసిందే. కానీ, మరింత మందిని తీసుకొచ్చేందుకు మధ్యవర్తులుగా వివిధ దేశాలు చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటి వరకు ఫలించలేదు. దీంతో బందీల కుటుంబాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు తమవారు బయటకు రారంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మధ్యవర్తులు చేస్తున్న ప్రయత్నాలకు నెతన్యాహు ప్రభుత్వమే అడ్డుపడుతోందని ఆరోపిస్తున్నారు.మరోవైపు ఎర్ర సముద్రంలో ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా హూతీ తిరుగుబాటుదారులకు చెందిన రెండు డ్రోన్లను కూల్చి వేసినట్లు అమెరికా ప్రకటించింది. ఒకటి యెమెన్ భూభాగంపై కూల్చగా.. మరొకటి ఎర్ర సముద్రంపై విహరిస్తుండగా దాడి చేసినట్లు తెలిపింది. అంతర్జాతీయ జలాల్లో సురక్షిత ప్రయాణానికి ప్రతిదాడులు చేయక తప్పడం లేదని అమెరికా సెంట్‌కామ్ ప్రకటించింది. దీనిపై హూతీల నుంచి మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటనా రాలేదు.

కేజ్రీవాల్‌కు 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ

అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అనంతరం కోర్టులో హాజరుపర్చగా.. తొలుత ఏడు రోజులు, ఆ తర్వాత నాలుగు రోజుల పాటు ఈడీ కస్టడీకి న్యాయస్థానం అప్పగించింది. సోమవారంతో ఆ కస్టడీ ముగియడంతో కేజ్రీని సోమవారం కోర్టు ఎదుట హాజరుపర్చారు. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థ తరఫున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు.. ఈడీ కస్టడీ పొడిగింపు కోరడం లేదని తెలిపారు. ఆయనను జ్యుడిషియల్ కస్టడీకి అప్పగించాలని కోరారు. విచారణకు ఆప్‌నేత సహకరించడం లేదు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. దర్యాప్తును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే ఆయన డిజిటల్ పరికరాల పాస్‌వర్డ్‌లను చెప్పడం లేదు. కొన్ని రోజుల తర్వాత ఆయనను మళ్లీ కస్టడీలోకి తీసుకుంటాం. అప్పటిదాకా జ్యుడిషియల్ కస్టడీ విధించాలని ఈడీ వాదించింది. ఇందుకు న్యాయస్థానం అంగీకరించింది. దీంతో అధికారులు ఆయనను జైలుకు తరలించనున్నారు.కోర్టు లోపలికి వెళ్లే ముందు కేజ్రీవ్రాల్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ చేస్తున్న చర్యలు దేశానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. ఈ కేసులో ఇప్పటికే ఆప్ నేతలు మనీశ్ సిసోదియా, సంజయ్ సింగ్, ఎమ్మెల్సీ కవిత అరెస్టయి తిహార్ జైల్లో ఉన్న సంగతి తెలిసిందే.

కవిత మధ్యంతర బెయిల్ పిటీషన్

ఆమె రౌస్ అవెన్యూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. కవిత పిటిషన్‌పై సమాధానం చెప్పాలని న్యాయస్థానం ఈడీకి నోటీసులు జారీ చేస్తూ.. విచారణను వాయిదా వేసింది. గత నెల 15న హైదరాబాద్‌లోని తన నివాసంలో కవితను ఈడీ అరెస్టు చేసి మరుసటి రోజు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచిన సంగతి తెలిసిందే. ముందుగా ఈడీ 10 రోజుల కస్టడీకి కోరగా.. న్యాయస్థానం ఏడు రోజులకు అనుమతి ఇచ్చింది. అనంతరం మరో ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరగా.. మూడు రోజులకు అనుమతించింది. ఈడీ కస్టడీ మార్చి 26న ముగియడంతో.. అదే రోజు కోర్టులో దర్యాప్తు సంస్థ అధికారులు ఆమెను హాజరు పరిచారు. ఆ తర్వాత కవితకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో తిహాడ్ జైలుకు తరలించారు. కవిత తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. తన కుమారుడికి పరీక్షలు ఉండటంతో బెయిల్ ఇవ్వాలంటూ కోర్టుకెళ్లారు కవిత. ఏప్రిల్ 16వ తేదీ వరకు బెయిల్ కావాలంటూ పిటిషన్ వేశారు. తీహార్ జైలులో ఉన్న కవితకు 14రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ మార్చి 26 న కోర్టు ఆదేశాలిచ్చింది. లిక్కర్ కేసులో కవిత పేరు లేకున్నా అరెస్ట్ చేశారన్నారు ఆమె తరపు లాయర్. అరుణ్ పిల్లై స్టేట్మెంట్ లోని అంశాలను కోర్టులో ప్రస్తావించారు. 9 స్టేట్మెంట్ లు ఒకరకంగా ఉంటే.. పదో రిప్లే పూర్తి విరుద్ధంగా ఉందన్నారు. 18నెలల ముందు దాఖలు చేసిన చార్జ్ షీటులో నిందితురాలిగా కవిత పేరు లేదన్నారు సింఘ్వీ. ఈడీ విచారణకు సహకరించినా కవితను అరెస్ట్ చేశారని కోర్టుకు తెలిపారు.

జాతీయం అంతర్జాతీయం

జనంసాక్షి

విచారణలో ఆతిశీ, భరద్వాజ్ పేర్లు ప్రస్తావించిన అరవింద్ కేజ్రీవాల్

దిల్లీ: లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టైన సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఈడీ విచారణలో కీలక విషయాలను వెల్లడించారు.నిందితుడైన విజయ్ నాయర్ తన మంత్రి వర్గంలోని ఇద్దరికి రిపోర్టు చేసేవాడని పేర్కొన్నట్లు ఏఎస్‌జీ ఎస్‌వీ రాజు రౌజ్‌అవెన్యూ కోర్టుకు సోమవారం తెలిపారు. ఈవెంట్స్ కంపెనీ ఓన్లీ మచ్ లౌడర్ సీఈవో విజయ్ నాయర్‌ను ఈ కేసులో 2022లోనే అరెస్టు చేశారు. ఆయన ఎప్పటినుంచో ఆప్‌తో కలిసి పనిచేస్తున్నారు.నాయర్ తనకు రిపోర్టు చేయడని విచారణ సమయంలో కేజ్రీవాల్ తెలిపారు. మంత్రులు ఆతిశీ, సౌరభ్ భరద్వాజ్‌కు మాత్రమే అతడు నివేదించేవాడు" అని రాజు న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. తొలిసారి ఈ కేసులో కోర్టు ఎదుట ఈ ఇద్దరి మంత్రుల పేర్లు ప్రస్తావనకు వచ్చాయి. ఆ సమయంలో వారు కోర్టు రూమ్‌లోనే ఉన్నారు. దీనిపై ఓ మీడియా సంస్థ ఆతిశీని ప్రశ్నించగా.. ఆమె ఎటువంటి సమాధానం ఇవ్వకుండానే వెళ్లిపోయారు.గతంలో ఆప్ రాజ్యసభ ఎంపీ ఎన్‌డీ గుప్తా ఈడీ ఎదుట వాంగ్మూలం ఇచ్చే సమయంలో ఒకసారి ఆతిశీ పేరును ప్రస్తావించారు. గోవా పార్టీ ఎన్నికల ఇన్‌ఛార్జిగా ఆమె పని చేశారని వెల్లడించారు.ఆప్ మంత్రి కైలాశ్ గహ్లోత్ ఈడీ విచారణ తర్వాత తొలిసారి మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "నన్ను అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చాను. ప్రభుత్వం సివిల్ లైన్స్‌లో నాకు బంగ్లాను కేటాయించింది. కానీ, నేను వసంత్‌కుంజ్‌లోని ఇంట్లోనే ఉంటున్నాను. నా పిల్లలు అక్కడికి రావడానికి ఇష్టపడలేదు. దీంతో ఆ బంగ్లాలో విజయ్‌నాయర్ ఉంటున్నాడు. ఈడీ ఎలాంటి క్రాస్ క్వశ్చన్స్ అడగలేదు. నాకు జారీ అయిన రెండు సమన్లకే స్పందించి విచారణకు హాజరయ్యాను. మరికొంత సమయం కోరాను. ఇక గోవా ఎన్నికల ప్రచారంలో నేను పాల్గొనలేదు. అక్కడ ఏం జరిగిందో నాకు తెలియదు" అని పేర్కొన్నారు.దిల్లీ మంత్రి కైలాశ్ గహ్లోత్‌కు ఈడీ శనివారం నోటీసులిచ్చింది. విచారణ నిమిత్తం అదేరోజు దర్యాప్తు సంస్థ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. దీంతో ఆయన ఈడీ కార్యాలయానికి వెళ్లారు. కేసుకు సంబంధించి మంత్రిని ప్రశ్నించిన ఈడీ అధికారులు.. ఆయన వాంగ్మూలాన్ని రికార్డ్ చేశారు. గహ్లోత్ ప్రస్తుతం కేజ్రీవాల్ కేబినెట్‌లో హోం, రవాణా, న్యాయశాఖ మంత్రిగా ఉన్నారు. మద్యం విధానంపై ముసాయిదాను తయారుచేసే సమయంలో అప్పటి ఆప్ కమ్యూనికేషన్ ఇన్ ఛార్జి విజయ్‌నాయర్.. గహ్లోత్ అధికారిక నివాసాన్ని వినియోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

తిరుమల ఘాట్ రోడ్డులో తప్పిన పెను ప్రమాదం..

భక్తులకు స్వల్ప గాయాలు

తిరుమల: తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే రెండో ఘాట్ రోడ్డులో బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ కారును ఓవర్ టేక్ చేసే ప్రయత్నంలో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి డివైడర్‌పైకి ఎక్కింది.ఈ ప్రమాదంలో బస్సులోయలో పడకుండా ఓ చెట్టు అడ్డుగా నిలిచింది. దీంతో భక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదానికి గల కారణాలపై తితి దే, ఆర్టీసీ అధికారులు ఆరా తీస్తు న్నారు.

హవాన సిండ్రోమ్ రష్యా గూఢచారులు పనే!

అమెరికా దౌత్యవేత్తలను ప్రపంచ వ్యాప్తంగా భయపెడుతున్న హవాన సిండ్రోమ్ వెనుక రష్యా ఇంటెలిజెన్స్ యూనిట్ హస్తం ఉన్నట్లు తెలుస్తోంది.ఈ మేరకు అమెరికాకు చెందిన ది ఇన్‌సైడర్, సీబీఎస్ పత్రికలు సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్టిగేషన్ రిపోర్టులో ఈ మేరకు ఆరోపించాయి. లాత్వియాకు చెందిన రిగా అనే గ్రూప్ కూడా వీటితో కలిసి పనిచేసింది. మరో వైపు మాస్కో మాత్రం ఈ ఆరోపణలను తోసిపుచ్చింది.తాజా నివేదికల్లో రష్యా ఇంటెలిజెన్స్‌కు చెందిన 29155 అనే యూనిట్ డైరెక్ట్ ఎనర్జీ వెపన్స్ సాయంతో అమెరికా దౌత్యవేత్తలను లక్ష్యంగా చేసుకొన్నారని పేర్కొన్నారు. హవానా సిండ్రోమ్ దాడులు జరిగిన సమయంలో ఆ యూనిట్ సభ్యులు సదరు నగరాల్లోనే ఉన్నట్లు తమ వద్ద ఆధారాలున్నాయని పేర్కొంది. ఆ ఏజెంటు చేసిన పనికి బహుమతులు కూడా అందుకొన్నారని ఈ పత్రికలు పేర్కొన్నాయి. దాదాపు 130 కేసులు ఇప్పటివరకు నమోదైనట్లు అమెరికా మీడియా పేర్కొంది. ముఖ్యంగా ఈ కేసులు రష్యా, తైవాన్, కొలంబియా, వియత్నాం, ఆస్ట్రియా, చైనా వంటి చోట్ల ఇవి నమోదయ్యాయి.మరోవైపు రష్యా అధ్యక్ష కార్యాలయమైన క్రెమ్లిన్ మాత్రం తమకు హవానా సిండ్రోమ్‌తో సంబంధం లేదని సోమవారం తేల్చిచెప్పింది. "ఇదేం కొత్త విషయం కాదు. హవానా సిండ్రోమ్ పేరిట మీడియాలో విపరీతమైన ప్రచారం చేస్తున్నారు. రష్యాపై ఆరోపణలు చేయడానికి దీనిని మొదటి నుంచి వినియోగిస్తున్నారు. ఏనాడు సరైన ఆధారాలను చూపలేదు" అని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. అమెరికా ఇంటెలిజెన్స్‌తో పాటు వివిధ దేశాల దౌత్యకార్యాలయ అధికారులకు ఎదురైన మానసిక ఆరోగ్య లక్షణాలనే హవానా సిండ్రోమ్‌గా వ్యవహరిస్తున్నారు. దానికి గురైన వారిలో బయట ఎటువంటి శబ్దం లేకున్నా భారీ శబ్దం వినిపించడం, మైగ్రెయిన్, వికారం, జ్ఞాపకశక్తి మందగించడం, మైకం వంటి లక్షణాలు కనిపిస్తున్నట్లు గుర్తించారు. ఈ సిండ్రోమ్‌ను తొలిసారి క్యూబాలోని హవానా నగరంలోని అమెరికా దౌత్య కార్యాలయం సిబ్బందిలో గమనించారు. ఆ నగరం పేరు మీదుగా దీన్ని హవానా సిండ్రోమ్‌గా పిలుస్తున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
02 ఎప్రిల్ 2024
తెలంగాణ

ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

7 రోజుల్లో 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు..

వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ఏప్రిల్ 01(జనంసాక్షి):
రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,యాసంగి పంట ధాన్యం కొనుగోలు చేసేందుకు వీలుగా జిల్లాలో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, జిల్లాలో వరి కోతల ఆధారంగా మరో 7 రోజులలో పూర్తిగా 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. యాసంగి సీజన్ కు సంబంధించి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన ప్యాడి క్లీనర్లు, తేమ శాతం మీటర్లు, టార్పాలిన్లు, డిజిటల్ వెయింగ్ యంత్రాలు, మొదలైన సామాగ్రి సిద్ధం చేశామని, వేసవి దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. రైతుల వద్ద నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా చెల్లింపులు జరిగే విధంగా ఏర్పాట్లు చేశామని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకుని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని కలెక్టర్ కోరారు. చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లామార్కెటింగ్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సుల్తానాబాద్ లో ధాన్యం కొనుగోలు ప్రారంభ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు పూర్తి కాగానే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేస్తాం

- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హామీ

- టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రం

పెద్దపల్లి ఏప్రిల్ 01 (జనంసాక్షి) :

సమాజానికి నాలుగో పిల్లర్ గా ఉన్నటువంటి జర్నలిస్టులకు ఎన్నికల పూర్తి కాగానే ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేసినందుకు కార్యచరణ రూపొందిస్తా మని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. సోమవారం పెద్దపల్లిలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా శాఖ అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జర్నలిస్టులు ఆయనతో పాటు పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కు వినతి పత్రాలు అందజేశారు. జిల్లాలో ఉన్నటువంటి అర్హులైన జర్నలిస్టులందరికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తున్న విధంగా 250 గజాల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని మంత్రికిచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ తో సంబంధం లేకుండా జర్నలిస్టుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యాన్ని కల్పించాలని పేర్కొన్నారు. అలాగే జర్నలిస్టులకు రైతు బీమా వలే 10 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రస్తుతం అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో జిల్లా పాసులు గల జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచిత ప్రయాణం కల్పిస్తుండగా, స్టేట్ పాసులు గల జర్నలిస్టులకు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు 1/3 వ వంతు చార్జీలు తీసుకుంటున్నారని, మహిళలకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని పేర్కొన్నారు. అదేవిధంగా జర్నలిస్టులందరికీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని సర్వీసుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. అలాగే జిల్లాలోని ప్రైవేట్ కళాశాలలు, చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 నుంచి 75% వరకు ఫీజుల్లో రాయితీ కల్పించాలని కోరారు. జిల్లా కేంద్రంతో పాటు మంథని, సుల్తానాబాద్ పట్టణాల్లో ప్రెస్ భవనాల నిర్మాణాల కోసం స్థలాలు కేటాయించడంతో పాటు నిధులు మంజూరు చేయాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులు నాలుగో స్తంభం లాంటి వారని, వృత్తిపరంగా వారు ఎన్నో ఎదుర్కొంటున్నారని అన్నారు. వారు కోరిన విధంగా జర్నలిస్టులందరికీ ఇంటి స్థలంతో పాటు ఇండ్లు మంజూరు చేసేందుకు ఎన్నికల తర్వాత కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. అంతేకాకుండా ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా జాయింట్ సెక్రెటరీ బాలసాని రాజయ్య, దాడుల నివారణ కమిటీ, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకింది చంద్రమొగిలి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెల్లి మల్లేశం, కొండ లింగమూర్తి యాదవ్,ఎండి గౌస్ పాషా, పెద్దపల్లి మండల శాఖ అధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, జర్నలిస్టులు సామల హరికృష్ణ, బెజ్జంకి నరేష్, లక్ష్మణ్, బిర్రు రంజిత్ కుమార్, పి కుమార్, జంజిరాల లక్ష్మణ్, నాగపురి తిరుపతి, చేగొండ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

వార్షిక ఉత్పత్తిలో సింగరేణి రికార్డు సాధించడం పట్ల..

- సీఎండీని సన్మానించిన అధికారుల సంఘం..

గోదావరిఖని, 1 ఏప్రిల్ (జనంసాక్షి) :
ఈ సంవత్సరపు బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 70 మిలియన్ టన్నులు సాధించటంతో పాటు అదే స్థాయిలో 700 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసి రికార్డు సృష్టించిన సందర్భంగా ఎన్.బలరాం ను అధికారుల సంఘం హైదరాబాద్ ఆఫీసులో సోమవారం కలసి అభినందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అధికారుల సంఘము అధ్యక్షుడు టి.లక్ష్మీపతిగౌడ్, పి.నర్సింహులు, జనరల్ సెక్రెటరీ పోనుగోటి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్, కిరణ్‌రాజ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ.,అదికారులు పి.మోహనరావు,డాక్టర్ విష్ణు,మదార్, హైదరాబాద్ ఆఫీసులో.. కలసి అభినందించడం జరిగినది.అలాగే సంస్థ డెరెక్టర్లు డి.సత్యనారాయణ డైరెక్టర్ (ఈఅండ్‌యం), ఎన్.వి.కె.శ్రీనివాస్ డైరెక్టర్(పా-ఆపరేషన్స్) జి.వెంకటేశ్వర్‌రెడ్డి (పి.పి), ఆల్విన్ ఈడి.(కోల్ మూవ్ మెంట్)ని కలిసి అభినందించడం జరిగినది.ఈ సందర్భంగా అధికారులకు. సంబంధించిన సమస్యలు దృష్టికి తీసుకొని వెళ్లగా లాప్‌టాప్‌లు ఇవ్వటంతో పాటు ఫీజ్ రీయింబర్స్ మెంట్ వర్తింపచేయాలని అదేశించారు.

శాస్త్రోక్తంగా ధనలక్ష్మిదేవి పూజా..

- హాజరైన జీఎం చింతల శ్రీనివాస్..

గోదావరిఖని, 1 ఏప్రిల్ (జనంసాక్షి) :
సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరాన్ని పురస్కరించుకోని ఫైనాన్స్, అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ధనలక్ష్మిదేవి పూజను శాస్త్రోక్తముగా నిర్వహించటం జరిగింది.కార్యక్రమాన్ని డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మిబాయి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిధిగా ఆర్జీ-1 ఏరియా జియం చింతల శ్రీనివాసు హాజరయి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతు 2023-24 ముగిసి నూతన ఆర్థిక సంవత్సరం 2024-25 గణాంకాలు ఏప్రిల్ నెలలో మొదలయి మార్చితో ముగుస్తాయని కనుక ప్రతి ఆర్థిక సంవత్సరం మొదటి రోజున ఈ విధంగా లక్ష్మిదేవి పూజ చేయడం ఆనవాయితిగా లక్ష్మిదేవి కృప కటాక్షాల కొరకు సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత పెంపొందించుకొని మంచి లాభాలబాటలో ముందుకెళ్ళాలని ఫైనాన్స్,ఎకౌంట్స్ విభాగపు అధికారులందరు ప్రత్యేకంగా ఈ పూజలో పాల్గొని లక్ష్మిదేవి ఆశీస్సులు తీసుకుంటే ఈ ఆర్థిక సంవత్సరం అంతా మంచి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం రాంమోహన్, ఏజియం (పర్సనల్) సి.హెచ్ లక్ష్మినారాయణ, ఏరియా ఇంజనీర్ రాంమూర్తి, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మిబాయి, ఎన్విరాన్‌మెంట్ అధికారి అంజనేయ ప్రసాద్, డిజీఎం ఆడిట్ రాజం, ఎస్టేట్ ఆఫీసర్ బాలసుభ్రమణ్యం, అకౌంట్స్ అధికారిని శ్రీహర్ష, ఇందురి సత్యనారాయణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా కూల్చిన ప్రహారిని పునర్‌నిర్మించిన సింగరేణి అధికారులు..

గోదావరిఖని, 1 ఏప్రిల్ (జనంసాక్షి) :
రామగుండం ఏరియా-1లో బస్‌స్టాండ్ కాలనీలో క్వార్టర్స్‌కు ప్రక్కనవున్న సరెండర్ ల్యాండ్‌లో ఆక్రమణదారుడు ఇల్లు నిర్మించి దానిని కమర్షియల్ భవనముగా మార్చి కాలనీలోపల నుండి రోడ్డు ఉండగ, సింగరేణి కాంపౌండ్‌వాల్ అక్రమంగా కూలగొట్టి పుట్‌పాత్‌ను అక్రమించి మెట్లుకట్టడం చేయడమైనది. వెంటనే సింగరేణి యాజమాన్యం స్పందించి తిరిగి గోడను పునర్ నిర్మించిన, ఆక్రమణ దారుడుపై పోలీసు కేసు నమోదు చేశారు. సందర్భంగా ఎవరైనా సరే అక్రమంగా కంపెనీ ఆస్తులను ధ్వంసం చేసినా, కంపెనీ స్థలాలను ఆక్రమించిన కంపెనీ పరంగా, చట్టపరమైన చర్యలను తీసుకుంటామని ఆర్‌జీ-1 జీఎం చింతల శ్రీనివాసు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆస్తి పన్ను వసూలులో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది..

జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జున్

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 01, (జనంసాక్షి) :
గ్రామ పంచాయతీలలో ఆస్తి పన్ను వసూళ్ల అంశంలో రాజన్నసిరిసిల్ల జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిందని, దీనికి కృషి చేసిన పంచాయతీ శాఖ అధికారులు , సిబ్బంది సహకరించిన ప్రజలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జున్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ మార్చి 30, 2024 నాటికి వసూలు చేసిన ఆస్తి పన్ను వివరాల నివేదిక ప్రకారం జిల్లాలో ఉన్న 255 గ్రామ పంచాయతీల పరిధిలో 7 కోట్ల 5లక్షల రూపాయల ఆస్తి పన్ను వసూలుకు గాను 6 కోట్ల 92 లక్షల రూపాయలు వసూలు చేసి 98.19 శాతం వసూలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక శాతం ఆస్తి పన్ను వసూలు చేసిన జిల్లాగా మొదటి స్థానంలో ఉందని, పెండింగ్‌లో ఉన్న 13లక్షల ఆస్తి పన్ను వసూలు చేయడానికి అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని, ఇదే స్ఫూర్తి రాబోయే సంవత్సరంలో సైతం చూపాలని, ప్రజలు సకాలంలో ఆస్తి పన్ను చెల్లించాలని ఆయన తెలిపారు. ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీలో 40 లక్షలకు గాను 38లక్షలు వసూలు చేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవరాజును, గొల్లపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణలను ప్రత్యేకంగా జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జున్ అభినందించారు. ఆయన వెంట ఎంపిఓ వజీర్ హైమద్ వున్నారు.

ఆర్‌జీ-1లో చివరి నెలలో 150 శాతం బొగ్గు ఉత్పత్తి ..

జీఎం చింతల శ్రీనివాస్..

గోదావరిఖని, 1 ఏప్రిల్ (జనంసాక్షి) :
రామగుండం ఏరియా-1 జీఎం చింతల శ్రీనివాస్ ఉత్పత్తి, ఉత్పాదకత ఏరియాకు సంబంధించిన వివరాలను ప్రకటనలో విడుదల చేశారు.ఈ సందర్భంగా జీఎం చింతల శ్రీనివాస్ తెలియాయజేస్తూ ఆర్‌జీ-1 ఏరియాలో మార్చి మాసంలో 4,01,300 బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 6,01,779 టన్నులతో 150శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు.అదే విధంగా 2023-24 సంవత్సరంకు ఆర్‌జీ-1 ఏరియాకు 43,80,000 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 44,95,256 లక్షల టన్నులతో 103శాతం ఉత్పత్తి సాధించామని తెలిపారు.జిడికే ఓసి.5 నిర్దేశించిన లక్ష్యాలను గడువుకు 29 రోజుల ముందే సాధించుకోవటం జరిగింది.అదే విధంగా చివరి 5 రోజులలు బొగ్గు రవాణా లో రికార్డ్ బద్దలు కొట్టటం జరిగిందని తెలిపారు.చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు నిరుద్యోగ యువతకు ఉపాది కల్పినలో భాగంగా తిలక్‌నగర్ డౌన్ నందు సింగరేణి స్కూల్ పాత భవనాన్ని ఆధునికరించి 'స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్'ను త్వరలో ప్రారంభించుకోవటం జరుగుతుందని జిఎం తెలిపారు.తద్వారా గోదావరి ఖని పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు చక్కటి అవకాశం అవుతుందని అన్నారు.ఇందుకు సంబందించి చైర్మేన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇటి వలే రెండు సార్లు 'స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్' యొక్క నిర్మాణ ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలించారు. ఆర్.జి.1 ఏరియాలో ఇప్పటి వరకు 1680 మంది ఉద్యోగులకు మెడికల్ ఇంవాలిడేషన్ అవగా 1469 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని. అదే విధంగా 131 మందికి 25 లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకో వటం జరిగిందని తెలిపారు,14 మందికి ఎం.ఎం.సి ద్వారా నెలకు 26 వేల చొప్పున ఇవ్వటం జరిగింది.ఇప్పటి వరకు ఆర్.జి-1 ఏరియాలో మొత్తం 1621 మందికి లబ్ది చేకూరటం జరిగిందని జియం గారు తెలిపారు. సి.పి.ఆర్.ఏం.ఎస్ ద్వారా ఇప్పటి వరకు 5624 మందికి మెడికల్ కార్డ్ లను పదవి విరమణ పొందిన కార్మికులకు అందించటం జరిగిదని జీఎం తెలిపారు. వాటిలో 4856 మంది తమ కార్డులు రెన్యూవల్ చేసుకున్నారని, 768 మంది ఇంకా రెన్యూవల్ చేయవలసి వుందని తెలిపారు. సింగరేణి కాలనీలకు శాశ్వత త్రాగు నీరు అందించుటలో భాగంగా జిడికే 1,3 ఇంక్లైన్ ఫ్యాన్ హౌస్ సమీపంలో '35 గ్రామీణ రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్‌ల' నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.18 కోట్ల రూపాయలతో వ్యయంతో 35 గ్రామిణ రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్‌ల నిర్మాణం చేయటం జరుగుతుంది.రానున్న సంవత్సర కాలంలో ఇది పూర్తి చేయబడుతుంది.రామగుండం ఏరియా-1లో నూతనంగా నిర్మిస్తున్న 17 మురుగు నీటి శుద్ధి ప్లాంట్ సివేజ్ ట్రిట్ మెంట్ ప్లాంట్ త్వరలో అందుబాటులోకి రానున్నది. వివిధ కాలనీల నుండి

అట్టహాసంగా గ్రాడ్యుయేషన్ 'డే' వేడుకలు

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 01 (జనంసాక్షి) :
పట్టణములోని స్పందన మోడల్ స్కూల్ లో చదువుతున్న యూకేజీ మరియు ఐదవ తరగతి విద్యార్థులకు సోమవారం కమ్యూనిటీ హాల్‌లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం అట్టహాసంగా పాఠశాల యజమాన్యం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎంబీఐ బీమ్ సింగ్, టూ టౌన్ సిఐ బీ. రవీందర్ విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేయడం ద్వారా పిల్లల్లో మరింత ఉత్సాహం పెరుగుతుందని. చక్కటి లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రస్మా అధ్యక్షులు అబ్బు కేశవరెడ్డి, కరస్పాండెంట్ ఓదేలుయాదవ్, హెచ్ఎం రవీందర్ రావు, వనిత, సునీత, రిజ్వానా, సుధారాణి, పద్మ, ఆర్ వనిత, శీతల్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితునికి సెల్‌ఫోన్ అప్పగించిన సీఐ

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 01 (జనంసాక్షి) : ఇటివల పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి గోదావరిఖని టూ టౌన్ సీఐ బీ. రవీందర్ అందజేశారు. సోమవారం స్టేషన్‌లో బండి విజయ్ చందర్ అనే 8వ కాలనీ నివాసుడు తన మొబైల్ ఫోన్‌ను పోతన కాలనీ నుండి 8వ కాలనీకు వెళ్లే దారిలో ఎక్కడో పడవేసుకుని అట్టి విషయాన్ని గోదావరిఖని టూ టౌన్ పిఎస్‌లో ఫిర్యాదు చేయగా పోలీసువారు సిఈఐఆం పోర్టల్లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ని గుర్తించి బాధితునికి అందజేయడం జరిగిందని సీఐ తెలిపారు. పొగొట్టుకున్న తన 21,000/- రూపాయల విలువగల సెల్ఫోన్ను గుర్తించి అప్పగించినందుకు బాధితుడు పోలీసు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా వారి సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు అందరు సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

ఇదే ఓరవడిని కొనసాగిస్తు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 01 (జనంసాక్షి) :
సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 ప్రాజెక్టుకు నిర్దేశించిన లక్ష్యాయాలను ఇదే ఓరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని ఆర్జీ-3 జీఎం ఎన్. సుధాకర్‌రావు ఉద్యోగులను కోరారు. సోమవారం ఓసీపీ-1 సైట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించినందుకుగాను ఓసిపి-1 ఉద్యోగులు అందరికీ అభినందలు తెలిపారు. నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడంలో భాగస్వాములై అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఉద్యోగులకు జ్ఞాపికతో పాటు స్వీట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఓసిపి-1 ఉపరితల గనికి నిర్దేశించిన 30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి గాను 123 శాతంతో 37 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించినందుకుగాను అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు అభినందనలు తెలిపారు. మున్ముందు కూడా ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో, సమిష్టి కృషితో సాధించు కోవాలని కోరారు. వేసవి కాలములో పెరుగుతున్న ఉష్ణోగ్రత దృష్ట్యా సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగులందరికీ మజ్జిగ ప్యాకెట్లు అందజేస్తుందన్నారు. దీనిలో భాగంగా పలువురు ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేసి, పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి రెడ్డి, ఐఎన్‌టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, మేనేజర్ ఉదయ్ హరిజన్, సేఫ్టీ అధికారి కోటయ్య, పిట్ సెక్రటరీలు డి.టి రావు, జి. వెంకటస్వామి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్జీ -2 ఏరియా లో 102శాతం బొగ్గు ఉత్పత్తి

-ఏరియా ఉద్యోగులను అభినందించిన జిఎంఎల్.వి. సూర్యనారాయణ

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 01 (జనంసాక్షి) :
2023-24 ఆర్థిక సంవత్సరానికి సంభందించిన ఉత్పత్తి, ఉత్పాదకత, ఓవర్ బర్డన్ వెలికితీత, రవాణా వివరాలను సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్య నారాయణ పత్రికా ప్రకటనలో వెల్లడించారు. 20223-24 ఆర్థిక సంవత్సరములో 96,50,000 టన్నులకు లక్ష్యానికిగాను 98,50,043 టన్నులతో 102శాతం బొగ్గు ఉత్పతి సాధించడం జరిగిందని తెలిపారు. ఓవర్ బర్డన్ వెలికితీతలో 6,89,90,000 క్యూబిక్ మీటర్లకు గాను 4,87,15,774 క్యూబిక్ మీటర్ల వెలికితీయడం తీయడం జరిగిందన్నారు. ఆర్జీ-2 ఏరియాలో రైలు, రోడ్ మార్గం ద్వారా 92,07,281 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. ఉపరితల గనులకు ధీటుగా వకిల్‌పల్లి భూగర్భ గని కూడా 100శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినందుకు గని ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కంపనీలోనే 3వ అత్యాధిక ఉత్పత్తిని అందిస్తూ కంపనీ పురోభివృద్ధి కారణమౌతున్న ఆర్జీ-2 ఏరియాలో పని చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగికి, సహకరించిన యూనియన్ నాయకులందరికి అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం మార్గనిర్దేశంలో డైరెక్టర్ల పర్యవేక్షణలో భారీ యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు.

వెయిట్‌లిఫ్టర్ మీరాకు ఒలింపిక్స్ బెర్తు

భారత స్టార్ వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను మరోసారి తన భుజ బలం చూపించింది. ఆసియా క్రీడల్లో కొద్దిలో పతకం చేజార్చుకున్న ఆమె ప్రతిష్ఠాత్మక ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తు దక్కించుకుంది. ఇంటర్నేషనల్ వెయిట్‌లిఫ్టింగ్ ఫెడరేషన్ వరల్డ్ కప్‌లో మీరా అదరగొట్టింది. గ్రూప్ బి 49 కిలోల విభాగంలో మూడో స్థానంలో నిలిచిన మీరా.. విశ్వ క్రీడలకు అర్హత సాధించింది. నిరుడు తొడ కండరాల గాయం కారణంగా మీరా ఆరు నెలలు ఆటకు దూరమైంది. ఈమధ్యే కోలుకున్న ఆమె థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో జరుగుతున్న ఐడబ్ల్యూఎఫ్ వరల్డ్ కప్‌లో బరిలోకి దిగింది. మొత్తంగా రెండు ప్రయత్నాల్లో మీరా 184 కిలోల(81 కిలోలు, 103 కిలోలు) బరువు ఎత్తింది. దాంతో, ఒలింపిక్స్ బెర్తు ఖరారు చేసుకున్న భారత తొలి వెయిట్‌లిఫ్టర్‌గా మీరా నిలిచింది. టోక్యో ఒలింపిక్స్‌లో మీరా వెండి పతకంతో మెరిసిన విషయం తెలిసింది.

అప్పుడు ముగ్గురు.. ఈసారి ఐదుగురు

బంగ్లాదేశ్ క్రికెటర్లు ఆట కంటే తమ ఫన్నీ ఫీల్డింగ్‌తో ఈ మధ్య ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు. శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో ఒకే క్యాచ్‌ను ముగ్గురు జారవిడవడం మరవకముందే.. తాజాగా బంతి కోసం ఐదుగురు పరుగులు పెట్టారు. రెండో ఇన్నింగ్స్ 21వ ఓవర్‌లో లంక ఆటగాడు ప్రభాత్ జయసూర్య గల్లీ దిశగా షాట్ కొట్టాడు. ఆ బంతిని ఆపేందుకు బంగ్లా ఫీల్డర్లు ఒకరివెంట ఒకరు పరుగందుకున్నారు. చివరకు బౌండరీ అయితే ఆపారు. కానీ, ఆలోపే లంక ఆటగాడు రెండు పరుగులు తీశాడు. బంగ్లా ఆటగాళ్లు పరుగులు పెడుతున్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఆ వీడియో చూసినవాళ్లంతా 'బంగ్లా క్రికెటర్లు మామూలోళ్లు కాదు' అని కామెంట్లు పెడుతున్నారు. తొలి టెస్టులో బంగ్లాను చిత్తు చేసిన లంక రెండో మ్యాచ్‌లోనూ పట్టు బిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్‌ను 178 పరగులకే కట్టడి చేసిన శ్రీలంక.. మూడో రోజు ఆట ముగిసే సరికి 6 వికెట్ల నష్టానికి 102 రన్స్ కొట్టింది. దాంతో, పర్యాటక జట్టు ఆధిక్యం 455 పరుగులకు చేరింది. ఏంజెలో మాథ్యూస్(39), ప్రభాత్ జయసూర్య(3)లు నాలుగో రోజు ఆధిక్యాన్ని 500 దాటిస్తే.. బంగ్లాకు ఇక కష్టకాలమే.

మియామి ఓపెన్ డబుల్స్ టైటిల్

బోపన్న జోడీదే

- 44 ఏళ్ల వయసులో 'ఏటీపీ మాస్టర్స్ 1000' టైటిల్ నెగ్గిన ఆటగాడిగా బోపన్న కొత్త చరిత్ర
- బోపన్నకు ఇది 14వ ఏటీపీ మాస్టర్స్ ఫైనల్ కాగా.. ఆరో మాస్టర్స్ టైటిల్

మియామి ఓపెన్ టైటిల్ గెలిచి భారత్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న కొత్త ఆల్‌టైమ్ రికార్డు సృష్టించాడు. పురుషుల డబుల్స్‌లో ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి అదరగొట్టాడు. ఇటీవలే ఆస్ట్రేలియా ఓపెన్ మెన్స్ డబుల్స్ టైటిల్ నెగ్గిన ఈ ఇండో-ఆసీస్ ద్వయం.. ఇప్పుడు మియామి ఓపెన్‌లోనూ జోరు కొనసాగించింది. పురుషుల డబుల్స్ ఫైనల్‌లో 6-7 (7-3), 6-3, 10-6 తేడాతో ఇవాన్ డోడిగ్ (క్రొయేషియా), ఆస్టిన్ క్రాయిసెక్ (అమెరికా) పై బోపన్న జోడీ విజయం సాధించింది. ఈ పోరులో బోపన్న ద్వయం తొలి గేమ్‌లో వెనుకబడ్డా తర్వాత పుంజుకుని వరుస గేమ్స్‌లో ప్రత్యర్థిని చిత్తు చేయడం గమనార్హం.

ఇక ఈ విజయం ద్వారా 44 ఏళ్ల వయసులో 'ఏటీపీ మాస్టర్స్ 1000' టైటిల్ నెగ్గిన ఆటగాడిగా బోపన్న కొత్త చరిత్ర సృష్టించాడు. పెద్ద వయసులో ఏటీపీ మాస్టర్స్ 1000 ఛాంపియన్‌గా నిలిచిన ఆటగాడిగా తన రికార్డు (గతేడాది ఇండియన్ వెల్స్ టైటిల్) ను బోపన్న మెరుగుపరుచుకున్నాడు. బోపన్నకు ఇది 14వ ఏటీపీ మాస్టర్స్ ఫైనల్ కాగా ఆరో మాస్టర్స్ టైటిల్. మొత్తంగా అతడి కెరీర్‌లో ఇది 26వ డబుల్స్ టైటిల్. అలాగే ఈ టోర్నీలో బోపన్న ఫైనల్ చేరిన నేపథ్యంలో భారత దిగ్గజ టెన్నిస్ ఆటగాడు లియాండర్ పేస్ తర్వాత ఏటీపీ నిర్వహించే అన్ని (9) మాస్టర్స్ ఈవెంట్స్‌లో ఫైనల్ ఆడిన రెండో భారత ఆటగాడిగా నిలిచాడు. అలాగే ఓపెన్ చరిత్రలో అన్ని మేజర్ టోర్నీలలో డబుల్స్ టైటిల్స్ నెగ్గిన మూడో ఇండియన్ ప్లేయర్‌గా రికార్డుకెక్కాడు. ఇంతకుముందు లియాండర్ పేస్, మహేశ్ భూపతి ఇలా ఏటీపీ టైటిల్స్ సాధించారు. ఇక తాజాగా మియామి టైటిల్ విజయంతో ప్రపంచ నం.01 ఆటగాడిగా కూడా అవతరించాడు.

రిషబ్ పంత్‌కు 12 లక్షల జరిమానా

విశాఖపట్టణం: ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు భారీ ఫైన్ వేశారు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి జరిమానా విధించారు. లీగ్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఉన్నాయి. లీగ్ చట్టం ప్రకారం రిషబ్ పంత్‌కు 12 లక్షల జరిమానా విధించారు. ఢిల్లీ జట్టు 20 పరుగుల తేడాతో చెన్నైపై విజయం సాధించింది. రిషబ్ పంత్ ఆ మ్యాచ్‌లో 32 బంతుల్లో 51 రన్స్ చేసి తన ఫామ్‌ను చాటుకున్నాడు. అయితే కెప్టెన్‌గా స్లో ఓవర్ రేట్ వేసినందుకు అతనికి జరిమానా వేశారు. ఐపీఎల్ దీనిపై ప్రకటన జారీ చేసింది. లీగ్‌లో తొలి తప్పుగా భావిస్తున్నట్లు పేర్కొన్నది.

ఐపీఎల్ ఫ్రాంచైజీలతో 16న బీసీసీఐ కీలక సమావేశం

ఇండియన్ ప్రీమియర్ లీగ్2024 సీజన్ మొదలవగా.. ఇప్పటి వరకు 13 మ్యాచులు ముగిశాయి. టోర్నీలో పాల్గొన్న పది ఫ్రాంచైజీల యాజమానులతో భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రత్యేక సమావేశానికి పిలుపునిచ్చింది. ఈ సమావేశం ఈ నెల 16న అహ్మదాబాద్‌లో జరుగనున్నది. అదే రోజు నరేంద్ర మోదీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ - గుజరాత్ టైటన్స్ మధ్య మ్యాచ్ జరుగనున్నది. ఈ సమావేశానికి ఐపీఎల్ జట్ల యజమానులతో పాటు సీఈఓలు, ఆపరేషనల్ బృందాలను సైతం సమావేశానికి పిలిచే అవకాశం ఉందని సమాచారం. కీలక సమావేశానికి బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా, ఐపీఎల్ చైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్ సైతం హాజరవనున్నారు. సమావేశానికి ఐపీఎల్ సీఈవో హేమాంగ్ అమిన్ ఆహ్వానం పంపినట్లు విశ్వసనీయ సమాచారం.

సూర్యకుమార్ వచ్చేది అప్పుడే..

ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ వరుస పరాజయాలతో పాయింట్ల పట్టికలో అట్టడుగుకు చేరింది. ఇప్పటి వరకు ఆడిన రెండు మ్యాచుల్లో ఎంఐ ఓటమిపాలైంది. గాయం కారణంగా దూరమైన సూర్యకుమార్ యాదవ్ ఇప్పుడే జట్టుతో చేరబోవడం లేదని తెలుస్తున్నది. ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్‌లకు దూరమైన విషయం తెలిసిందే. సూర్య గైర్హాజరీతో ముంబయి భారీగా మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. హార్దిక్ పాండ్యా సారథ్యం లోని జట్టు ఓటమిపాలైంది. ఇక మూడో మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనున్నది. ఐపీఎల్ 2024 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ జట్టు సొంత మైదానంలో తొలి మ్యాచ్ ఆడనుంది.

సూర్య ఎంట్రీపై అప్‌డేట్ ఇచ్చిన పీయూష్ చావ్లా

వాంఖడే స్టేడియం వేదికగా రాజస్థాన్‌తో తలపడనున్నది. రెండు మ్యాచ్‌లు ఓడి పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న ముంబయి ఈ మ్యాచ్‌లో విజయం తప్పనిసరి. సూర్య ఎప్పటి నుంచి జట్టుతో కలుస్తాడనే చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో జట్టు స్పిన్నర్ పీయూష్ చావ్లా కీలక అప్‌డేట్ ఇచ్చాడు. రాజస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ కనిపించే అవకాశం లేదని తెలుస్తోంది. జాతీయ క్రికెట్ అకాడమీ నుంచి సమాచారం జట్టు ఎదురుచూస్తోందని చెప్పాడు. ఎన్‌సీఏ ఇప్పటికీ సూర్య ఫిట్‌నెస్‌ను పర్యవేక్షిస్తుందని తెలిపాడు. సూర్య కుమార్ ఐపీఎల్-2023లో ముంబయి తరఫున 600పైగా పరుగులు సాధించాడు. డిసెంబర్ 2023 నుంచి క్రికెట్‌కు దూరమయ్యాడు.

టీ20 వరల్డ్ కప్‌కి ముందు

దక్షిణాఫ్రికా పర్యటనలో మూడో టీ20 మ్యాచ్‌లో గాయపడ్డ విషయం తెలిసిందే. ఇంతకు ముందు బీసీసీఐ వర్గాలు సైతం సూర్యకుమార్ ముంబయి ఆడే పలు మ్యాచులకు దూరమయ్యే అవకాశాలున్నాయని తెలిపాయి. ముంబయి ఇండియన్స్ జట్టులో సూర్య కుమార్ కీలకమైన ఆటగాడు కాగా.. 2022 మెగా వేలానికి ముందు సూర్య కుమార్ యాదవ్‌ను ఎంఐ రిటైన్ చేసుకుంది. ముంబయి తరఫున 85 మ్యాచ్‌లు ఆడి 2,641 పరుగులు చేశాడు. ఈ ఏడాది టీ20 వరల్డ్ కప్ జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సూర్య ఫిట్‌నెస్ కీలకంగా మారింది. ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌ను అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా నిర్వహించబోతున్నాయి. పొట్టి ప్రపంచకప్ కోసం ఏప్రిల్ చివరి వారంలోగా ఎంపిక చేయనున్నట్లు సమాచారం. ఐపీఎల్‌లో ఆటగాళ్ల ప్రదర్శన ఆధారంగా భారత జట్టులో బెర్తు లభించే అవకాశం ఉన్నది. ఇక టీ20 ప్రపంచకప్‌కు ముందు సూర్య ఫిట్‌నెట్ ఆందోళనకు గురి చేస్తున్నది. అయితే, త్వరలోనే సూర్యకుమార్ మైదానంలోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

నేను 'జోస్ బట్లర్' కాదు

ఇంగ్లండ్ వైట్‌బాల్ కెప్టెన్ బట్లర్ తన పేరు మార్చుకున్నాడు. అందరూ తనను తప్పుడు పేరుతో పిలుస్తున్నారని, అందుకనే పేరు మార్చుకున్నానని ఈ దాషింగ్ బ్యాటర్ తెలిపాడు. సోమవారం ఈ చిచ్చరపిడుగు ఓ వీడియో విడుదల చేశాడు. అందులో.. నా అసలు పేరు జోస్ బట్లర్. కానీ, అందరూ నన్ను కొన్ని ఏండ్లుగా జోష్ బట్లర్ అని పిలుస్తున్నారు. మా అమ్మ సైతం అదే పేరుతో పిలిచేది. దాంతో, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో నా పేరును అధికారికంగా జోష్ బట్లర్‌గా మార్చుకుంటున్నా అని బట్లర్ తెలిపాడు. ఓపెనర్‌గా విధ్వసంక ఇన్నింగ్స్‌లు ఆడే బట్లర్ ఇంగ్లండ్ జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. రెండు వరల్డ్ కప్‌లు గెలిచిన ఇంగ్లండ్ జట్టులో అతడు సభ్యుడు. 2022లో బట్లర్ సారథ్యంలోని ఇంగ్లీష్ జట్టు టీ20 వరల్డ్ కప్‌ను ఎగరేసుకుపోయింది. టీ20 స్పెషలిస్ట్ అయిన బట్లర్.. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. 16వ సీజన్ అంతంత మాత్రంగానే ఆడిన అతడు 17వ సీజన్‌లోనూ నిరాశ పరుస్తున్నాడు. రెండు మ్యాచుల్లో స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగాడు. అయినా ఓవర్ యాక్షన్ స్టార్ రియాన్ పరాగ్ మెరుపులతో రాజస్థాన్ వరుసగా రెండో విజయం ఖాతాలో వేసుకుంది.

మోడీ ఫోటో పెట్టుకుంటే గెలవలేరు

- అందుకే రామజపం చేస్తున్న బిజెపి
- కరీంనగర్ అభివృద్ధికి బండి చేసిందేమీ లేదు
- మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు

సిద్దిపేట, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :
పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నేతలు ప్రధాని మోదీ ఫొటోతో గెలిచే పరిస్థితిలో లేరని..అందుకనే అయోధ్య రాముడి ఫొటోతో ప్రచారం చేసుకుంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రామజపం చేస్తున్న తీరే ఇందుకు నిదర్శనమని అన్నారు. రాముడు అందరివాడన్నారు. 5 ఏళ్లలో కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ఎంపీ బండి సంజయ్ ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని చెప్పారు. తాను జిల్లాను ఎలా చేశానో ప్రజల అందరికీ తెలుసునని చెప్పారు. సోమవారం నాడు కోహెడ మండలంలోని శనిగరం పెద్ద చెరువును ఆకస్మికంగా సందర్శించారు. శనిగరం గ్రామంలో తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని , అక్కడ అవసరమైన బోర్ వేల్స్ వేసుకోవడంతో పాటు అదనపు మోటార్లు ఏర్పాటు చేసుకోవాలని గ్రామ సెక్రెటరీతో పాటు స్పెషల్ ఆఫీసర్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు పాఠశాలల్లో తరగతి గదులకు కలర్స్ వేయడంతో పాటు టాయిలెట్స్ నిర్మాణం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎండాకాలంలో ఈసారి ముందుగానే భూగర్భ జలాలు పడిపోయాయన్నారు. కాంగ్రెస్ కరువు తెచ్చిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటున్నారని.. కానీ బీఆర్ఎస్ తెచ్చిన కరువు ఇదని ఎద్దేవా చేశారు. గ్రామానికి , మండలానికి, నియోజకవర్గానికి సంబంధించిన ప్రజలకు ఏ సమస్య వచ్చిన తాను 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రతి గ్రామగ్రామాన పర్యటించి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. కొంతమంది భూ పంచాయతీలల్లో తనను ఇన్వాల్వ్ చేస్తున్నారని.. వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ స్టాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

కడియంకు టిక్కెట్ ఇప్పించిందే నేను

- మాజీ ఎమ్మెల్యే ఎర్రబెల్లి విమర్శలు
- అతిపెద్ద కుట్రదారు కడియం అన్న పెద్ది

వరంగల్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :
కడియం శ్రీహరికి ఎమ్మెల్యే టికెట్ ఇప్పించింది తనేనని బీఆర్ఎస్‌ను వీడిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపైమాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫైర్ అయ్యారు. అలాగే మంత్రి పదవి వచ్చేలా చేసింది కూడా తానేనని పేర్కొన్నారు. అయినా పార్టీకి ద్రోహం చేసి వెళ్లాడని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో శ్రీహరికి ఏం తక్కువ చేయలేదు. డిప్యూటీ సీఎంగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ, ఎంపీగా అవకాశాలు ఇచ్చింది పార్టీ అని అన్నారు. ఆయన పదవులు రావడం కోసం ఎంతో కృషి చేశానని చెప్పారు. వరంగల్ సమావేశంలో మాట్లాడుతూ..ఎన్నో అవకాశాలు కల్పించిన తల్లి లాంటి పార్టీకి బిడ్డ కోసం తీవ్ర ద్రోహం చేశారని మండిపడ్డారు. కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండాల్సింది పోయి స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌లో చేరడం ఆయన వక్రబుద్ధికి నిదర్శనమన్నారు. ప్రతి ఎన్నికల్లో కడియం గెలుపునకు కృషి చేశానని, వచ్చే ఎన్నికల్లో కడియం శ్రీహరి ఓటమే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు. ఇలాంటి అవకాశ వాదులకు ప్రజలు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇదిలావుంటే వరంగల్ జిల్లాలోనే అతిపెద్ద రాజకీయ కుట్రదారు కడియం శ్రీహరి అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ధ్వజమెత్తారు. వరంగల్‌లో ఆయనను ఓడించి రాజకీయ ప్రతీకారం తీర్చుకుంటామని సుదర్శన్ రెడ్డి తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో సుదర్శన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. అన్ని రకాల పదవులు అనుభవించిన కడియం శ్రీహరి.. ఇవాళ కేసీఆర్‌ను మోసం చేసి పార్టీని వీడారు. డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీగా పదవులు అనుభవించి చివరకు వరంగల్ జిల్లాలోని బీఆర్ఎస్ నేతలను నట్టేట ముంచారు కడియం శ్రీహరి. ఈ జిల్లాలోనే అతిపెద్ద రాజకీయ కుట్రదారు కడియం శ్రీహరి పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త కసితో పని చేయాలి. కేసీఆర్ ఆపదలో ఉన్నారు. కవిత జైల్లో ఉన్నారు. కేసీఆర్‌పై అనేక కుట్రలు జరుగుతున్నాయి. తనకు 32 ఏండ్ల రాజకీయ అనుభవం ఉంది. కడియం లాంటి మోసగాడిని తన జీవితంలో చూడలేదు. తమ కోరిక ఏందంటే.. ఈ పార్లమెంట్ ఎన్నికలతో కడియం శ్రీహరి రాజకీయ సన్యాసం తీసుకునేట్టు చేయడమే అని సుదర్శన్ రెడ్డి తేల్చిచెప్పారు. గతంలో కడియం శ్రీహరిని ఓడగొట్టిన దాని కంటే ఎక్కువ కసితో బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలి. అధికారం శాశ్వతం కాదు. వరంగల్‌లో జరిగే రాజకీయం వేరు. రేవంత్ రెడ్డి కుట్రలో భాగంగానే కడియం కాంగ్రెస్ కండువా కప్పుకున్నాడు. కడియం శ్రీహరి టీఆర్ఎస్ పార్టీలో అడుగు పెట్టక ముందే ఘనపూర్‌లో గులాబీ జెండా ఎగిరింది. వరంగల్‌లో బీఆర్ఎస్ ఓడిపోతుందని చెప్పి, ఆ టికెట్ తన బిడ్డకు ఇష్టం లేకనే పార్టీ నుంచి తప్పుకున్నట్లు కడియం శ్రీహరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. అందుకే కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసమే ఆ పార్టీలో చేరానని తెలిపారు. రేపు కాంగ్రెస్ పార్టీలో కూడా అలానే అనిపిస్తే.. చివరకు కేఏ పాల్ పార్టీలోకి అలానే వెళ్తావా..? అని సుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు. నాగుపాముకు, కడియంకు తేడాలేదు. పార్టీలోకి కడియం వచ్చిప్పుడు వ్యతిరేకించిన వారిలో తాను కూడా ఉన్నాను. మేం త్యాగాలు చేస్తే పదవులు అనుభవించారు కడియం. ఆయనకు కేడర్ పది మంది కంటే ఎక్కువ లేరు. 75 ఏండ్ల వయసులో ఉన్న నీవు కొత్త తరానికి ఏం మేసేజ్ ఇస్తున్నావు. ఇదేనా నీ రాజకీయ పరిణితి. ఏ పార్టీ గెలిచే అవకాశం ఉంటే ఆ పార్టీలోకి వెళ్లడమేనా నీ రాజకీయ తెలివి అని సుదర్శన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

కాళేశ్వరం కట్టిన ఎల్ అండ్ టిని అడగండి

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :
కాళేశ్వరం ప్రాజెక్టును కట్టింది ఎల్అండ్ టీ నిర్మాణ సంస్థ అని, నిర్మాణ లోపాలుంటే వెళ్లి ఆ సంస్థను అడగాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎన్ని ప్రాజెక్టులను కట్టిన ఘనత ఆ సంస్థకు ఉందన్నారు. నిర్మాణ లోపాలు ఉంటే దానిని అడిగి తెలుసుకోవాలన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎల్అండ్ టీ సంస్థ దేశంలోని అనేక ప్రాజెక్టులు నిర్మించిందని అన్నారు. లోపాలుంటే ఆ సంస్థను ప్రశ్నించాలని అధికార పక్షానికి సూచించారు. కాంట్రాక్టర్లు, అధికారుల వల్ల ప్రాజెక్టులో లోపం జరిగి ఉండవచ్చన్నారు. నాలుగు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పర్యటించిన ఏకైక ప్రాజెక్టు కాళేశ్వరమని అన్నారు. ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ బాగుందన్నట్టు కాంగ్రెస్ నేతల స్టేట్ మెంట్లు ఉంటున్నాయని చెప్పారు. ప్రతి పక్ష నేత హోదాలో కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తారని, ఆయన పర్యటనలు తప్పపట్టడం కరెక్ట్ కాదని చెప్పారు. కాంగ్రెస్ ఎన్నిరోజులు ఉంటుందో బీఆర్ఎస్ కూడా అన్ని రోజులే ఉంటుందన్నారు.

రాజన్నను దర్శించుకున్న కొండా

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 1 (జనంసాక్షి) : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు మంత్రికి అర్చకులు ఘన స్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సిరిసిల్లలోనూ ఫోన్ ట్యాపింగ్

పోలీస్ కిషనర్‌కు కెకె ఫిర్యాదు

హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :
ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హైదరాబాద్ కమిషనర్‌ను కలిసి కాంగ్రెస్ సీనియర్ నేత కేకే మహేందర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. బషీర్ బాగ్ ఓల్డ్ సీపీ ఆఫీస్‌లో సీపీని కలిసి ఆధారాలు సమర్పించారు. సిరిసిల్లలో వార్ రూం ఏర్పాటు చేసి ఫోన్లు ట్యాప్ చేశారని కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. సిరిసిల్ల వార్ రూం ఏర్పాటు వెనక కేసీఆర్,కేటీఆర్ హస్తం ఉందన్నారు కేకే మహేందర్ రెడ్డి. తన ఫోన్ తో పాటు.. మిగతా పార్టీనేతల ఫోన్లు ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు కేకే మహేందర్ రెడ్డి.కేకే మహేందర్ రెడ్డి వెంట..మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

నిరుద్యోగులకు భారంగా టెట్ ఫీజులు

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం

హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) : టెట్ ఫీజుల పెంపుపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం తగదని హితవుపలికారు. సీటెట్‌తో పోల్చితే టెట్ ఫీజులు రెట్టింపు ఉన్నాయని విమర్శించారు. అధిక ఫీజులకు నిరసనగా బీఈడీ, డీఈడీ వాళ్లు పోరాడుతున్నా, అభ్యర్థులు రోడ్లెక్కి ఉద్యమిస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ రావు లేఖ రాశారు. 'టెట్ ఫీజులు భారీగా పెంచడం వల్ల నిరుద్యోగులకు నష్టం కలుగుతున్నది. ఎస్సీ, ఎస్టీ దివ్యాంగ విద్యార్థులకు ఇచ్చే రాయితీని ప్రభుత్వం విస్మరించింది. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం బాధాకరం. దీన్నీ బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. బీఆర్ఎస్ హయాంలో ఒక పేపర్, రెండు పేపర్లు రాసినా రూ.400 మాత్రమే ఫీజు ఉండేది. ప్రస్తుతం ఒక పేపర్‌కు రూ.వెయ్యి, రెండు పేపర్లకు రూ.2 వేలు వసూలు చేస్తున్నారు. సీబీఎస్సీ నిర్వహించే సీటెట్‌తో పోల్చితే డబుల్‌గా ఉండటం గమనార్హం.రిజర్వ్‌డ్ విద్యార్థులకు ఫీజు రాయితీ కల్పించకుండా, జనరల్ కేటగిరీ విద్యార్థులతో సమానంగా ఫీజు అమలు రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధం. సీటెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు సీబీఎస్ఈ ఫీజు రాయితీ అమలు చేస్తున్నది. మన రాష్ట్రంలో ఏపీసెట్, ఐసెట్ ప్రవేశ పరీక్షల్లోనూ ఫీజుల రాయితీ అమలు చేస్తున్నారు. టెట్‌లో మాత్రం తెలంగాణ ప్రభుత్వం రాయితీ ఇవ్వడం లేదు. ఫీజు రాయితీ కల్పించకపోవడాన్ని నిరసిస్తూ బీఈడీ, డీఎడ్ అభ్యర్థులు పోరాడుతున్నారు. పుస్తకాలు వదిలి రోడ్లపైకి వచ్చి ఉద్యమిస్తున్నారు. అయినా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం.. ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన' అని లేఖలో పేర్కొన్నారు.

నేను పక్కా లోకల్ మనిషిని

ఇక్కడే పుట్టాను..ఇక్కడే పెరిగాను : నటుడు బాబూమోహన్ వెల్లడి

వరంగల్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :
తాను పుట్టింది వరంగల్‌లోనేనని ప్రజాశాంతి పార్టీ తెలంగాణ అధ్యక్షుడు బాబు మోహన్ వెల్లడించారు. ఈ నగరంతో తనకు మంచి అనుబంధం ఉందన్నారు. హనుమకొండలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ఈ నగరానికి ఎప్పుడు వచ్చినా తన అడ్డా మాత్రం కరుణపురంలోనే అని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రజాశాంతి పార్టీ నుంచే తాను ఎంపీగా పోటీ చేస్తానని బాబూ మోహన్ స్పష్టం చేశారు. తాను వేరే పార్టీ నుంచి పోటీ చేస్తానని కొందరు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. చీప్ రాజకీయాలు చేయవద్దంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ ప్రజలు తనను గెలిపించాలని... అ

అత్యధిక సీట్లు సాధించేందుకు కృషి చేయాలి

- బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ సీట్లు భాజపా గెలిచేందుకు బిజెపి కిసాన్ మోర్చా శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పదాధికారులు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుల సమావేశంలో పాల్గొన్నారు. ఆయన శాసనసభ ఎన్నికల్లో అనేక వాగ్దానాలు రైతులకు ఇచ్చి నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ప్రధానంగా రెండు లక్షల రూపాయల లోపు వ్యవసాయ రుణమాఫీ హామీ చేస్తానని ఎన్నికలకు ముందుమాట ఇచ్చి రేవంత్ రెడ్డి మాట తప్పారని తెలిపారు. రైతు భరోసా మాటే మరిచారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడిన అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరలను పెంచడంతోపాటు కిసాన్ సమ్మాన్ నిది ద్వారా రైతులకు దేశవ్యాప్తంగా 6000 రూపాయల సహకారం అందిస్తున్న ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి అన్నారు. సహకారం అందిస్తున్న ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానిది అన్నారు. నరేంద్ర మోడీ రైతుల ప్రధానిగా చరిత్రలో నిలిచిపోతారని, తెలంగాణలో కిసాన్ మోర్చా గ్రామస్థాయిలో పర్యటించి రైతు జాగరణ చేయాలని, కిషన్ రెడ్డి కిసాన్ మోర్చా శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 5న అన్ని జిల్లా కేంద్రాలలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టనున్న రైతు సత్యాగ్రహం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి పాపయ్య గౌడ్ బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిలు పడమటి జగన్ మోహన్ రెడ్డి మరిపల్లి అంజయ్య యాదవ్ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి కిరణ్ గౌడ్ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శులు గోవర్ధన్ గౌడ్ మహిపాల్, నరసింహారెడ్డి చిలుకూరి రమేష్ వివిధ జిల్లాల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఇన్చార్జిలు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీకి సాటునీటి కష్టాలు

- రైతులకు మద్దతుగా బిజెపి,బిఆర్ఎస్ ఆందోళనలు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1 (జనంసాక్షి) : లోక్ సభ ఎన్నికల సమయంలో అధికార కాంగ్రెస్ పార్టీకి సాగునీటి కష్టాలు వెంటాడుతున్నాయి.తీవ్రమైన నీటి కొరత కారణంగా పంట పొలాలు ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతూ రోడ్డెక్కుతుండడంతో, అధికార పార్టీ నేతలకు ఎటూ పాలుపోని పరిస్థితి ఏర్పడుతుంది.రైతుల నిరసనలను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు బీఆర్ఎస్, బిజెపి పార్టీలు వారికి మద్దతుగా ఉద్యమాలకు సిద్ధపడుతుండడంతో కాంగ్రెస్ పార్టీని కలవరపరుస్తున్నది. శ్రీరామ్ సాగర్, కాళేశ్వరం, ఎగువ మానేరు, దిగువ మానేరు లాంటి జలాశయాల కింద ఇంతకాలం సాగునీటి కష్టాలు లేకుండా పంటలు పండించిన రైతులు ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులతో ఆగ్రహానికి గురవుతున్నారు. వారు వేసుకున్న పంటలు ఎండిపోకుండా చూడడానికి రైతులు కొన్ని ప్రాంతాలలో బావులలో పూడిక పనులు చేపట్టగా, మరి కొన్ని ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకువచ్చి పొలాలకు నిరందిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైతుల నుండి వ్యక్తమవుతున్న నిరసనలకు మద్దతుగా ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి నిరసనలకు మద్దతుగా ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి నేతలు రంగంలోకి దిగుతుండడంతో ఈ వ్యవహారం రాజకీయ రంగు పులుముకుంటోంది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, ఎండిపోయిన పంటలకు ఎకరాకు 25 వేల పరిహారం, రెండు లక్షల పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలనే డిమాండ్లతో రెండు ప్రతిపక్ష నాయకులు రైతులకు మద్దతుగా దీక్షలు చేస్తున్నారు. శ్రీరామ్ సాగర్ నీటిని వరద కాలువకు విడుదల చేసి ఎండిపోతున్న పంటలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆరోపిస్తూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట రైతు దీక్ష చేపట్టనున్నారు. సోమవారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెస్తూ అన్ని మండల కేంద్రాలలో అధికారులకు బిజెపి నేతలు వినతి పత్రాలు అందజేశారు. మంగళవారం ఒకరోజు నిర్వహించే రైతు దీక్ష అనంతరం బిజెపి నేత సంజయ్ కల్లాల్లోని వరి ధాన్యం కొనుగోళ్లపై దృష్టి సారించనున్నారు.అవసరమైతే కల్లాల వద్దే బస చేయాలంటున్నారు. ఓవైపు రైతులు, మరోవైపు విపక్షాల దాడితో బయటపడే మార్గాల కోసం కాంగ్రెస్ నేతలు మల్ల గుల్లలు పడుతున్నారు.

రైతులకు భరోసా కల్పించడం కోసమే కరీంనగర్‌లో రైతుదీక్ష

- మొదటి నుండి రైతుల కోసం కొట్లాడి రైతులకు అండగా ఉన్న పార్టీ బిజెపి
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 01 (జనం సాక్షి) : రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని, సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, రైతులకు అండగా నిలవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తూ, మొద్దు నిద్రలో ఉందని ప్రభుత్వాన్ని మేల్కొల్పడానికి, రైతులకు భరోసా కల్పించడానికి మంగళవారం కరీంనగర్లో రైతు దీక్ష చేపడుతున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ తెలిపారు. సోమవారం కరీంనగర్ లోని శుభ మంగళ గార్డెన్లో ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణకు సంబంధించిన బాధ్యులకు తగిన దిశా నిర్దేశం చేశారు. అనంతరం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. మొదటి నుండి రైతుల కొసం కొట్లాడి, రైతులకి అండగా ఉన్న పార్టీ బిజేపి అన్నారు. నాడు కెసిఆర్ రైతాంగానికి వ్యతిరేకంగా వ్యవహరించి, వరి వేస్తే ఉరి , రైతులను గోస పెడితే ముందుండి కొట్లాడింది బిజేపి పార్టీ అని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ విధానాలనే అవలంబిస్తుందన్నారు. సాగునీళ్లు లేక రైతులు అల్లాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందని, కరువు ఉందని కుంటిసాకులు చెప్పుకుంటూ తప్పించుకోవాలని చూస్తుందన్నారు. రైతుల కోసం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. రైతుల 2 లక్షల రుణమాఫీ , ఎకరాకు 15 వేల రైతుబంధు, కౌలు రైతులకు రైతుబంధు ఏమైందని ఆయన ప్రశ్నించారు. కుంటి సాకులు చెప్పకుండా ఎన్నికలలో ఇచ్చిన హామీలని కాంగ్రెస్ నెరవేర్చాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి హోదాలో కెసిఆర్ రామడుగు వచ్చి పంటనష్టం ఇస్తానన్న నేటి పంటనష్టం రాలేదని, కెసిఆర్ కి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని కరీంనగర్ రైతులకి క్షమాపణ చెప్పిన తరువాతనే కరీంనగర్ లో కెసిఆర్ అడుగుపెట్టాలన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ బాధ్యులు పాల్గొన్నారు.

కడియం దుర్మార్గుడు, అహంకారి

- ఘనపురానికి వస్తే చెప్పుతో కొడతామంటున్నారు.
- డబ్బుల కోసమే రిజర్వాయర్ సృష్టి
- మూడు నెలల కిందటే కాంగ్రెస్ లోకి వెళ్లే కుట్ర
- శ్రీహరిపై జనగామ ఎమ్మెల్యే పల్లా ఫైర్

జనగామ బ్యూరో, మార్చి 01(జనంసాక్షి): స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరిపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫైర్ అయ్యారు. కడియం మోసగాడు., దుర్గార్ముడు., అహంకారి అని తీవ్ర విమర్శలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం హన్మకొండలోని కేఎల్ ఎన్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పల్లా హాజరై మాట్లాడారు. 2004 నుంచి మొదలు ఇప్పటి వరకు స్టేషన్ ఘనపురం నియోజకర్గ శ్రేణులు బీఆర్ఎస్‌ను సిద్దిపేట నియోజకవర్గానికి ధీటుగా అన్ని ఎన్నికల్లో గెలిపించారన్నారు. కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరేందుకు మూడు నెలల నుంచే కుట్ర జరిగిందన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పడే సీఎం రేవంత్ కడియం శ్రీహరి ఒక్కడినే తీసుకుని అసెంబ్లీ లోపలికి వెళ్లాడని, ఆ తరువాత అసెంబ్లీ లాబీలో కలిసినప్పుడు.. సీఎం రేవంత్ రెడ్డి నన్ను కాంగ్రెస్ లోకి రమ్మంటున్నాడు. నా బిడ్డ కావ్యకు ఎంపీ టికెట్ ఇస్తానని చెప్పాడు కానీ నేను రానని చెప్పిన అని కడియం సిగ్గు లేకుండా చెప్పాడన్నారు. బిడ్డ కావ్యకు ఎంపీ టికెట్ ఇప్పించేందుకు అందరినీ మోసం చేశాడన్నారు. సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ను కించపర్చి వాళ్లకు కడియం టికెట్ రాకుండా చేస్తే వాళ్లు వేరే పార్టీలకు పోయారన్నారు. ఇక తాటికొండ రాజయ్యపై దుష్ప్రచారం చేసి ఆయన పార్టీ నుంచి వెళ్లేలా కుట్రలకు తెరలేపాడన్నారు. ఇక కావ్య అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా ఉద్యమకారులు పోరాడితే వాళ్లు చాలా చిన్న పిల్లలు అని, ఈ కులం, ఆ కులం అని తప్పుదోవ పట్టించి వాళ్లను చెల్లా చెదురు చేశాడన్నారు. కడియం శ్రీహరిని స్టేషన్ ఘన్పూర్ ప్రజలు 2004, 2009లో ఓడించారని పల్లా గుర్తు చేశారు. అయితే 2004లో, 2012లో ఆనాటి రాజయ్య రాజీనామా చేసినా నియోజకవర్గ ప్రజలు గులాబీ జెండాకు పట్టం కట్టారన్నారు. అయితే మొన్నటి అసెంబ్లీ ఎలాగైనా టికెట్ దక్కించు కోవాలన్న కుట్రతో మొదటి నుంచి డాక్టర్ రాజయ్యపై కుట్రలకు తెరలేపాడని, దుష్ప్రచారం చేస్తే అధిష్టానం ఆయనను పక్కన బెట్టి కడియంకు టికెట్ ఇచ్చారని, అయితే కడియం దుర్మార్గుడు, అహంకారి, ఆయన మనకు ఏం చేయడు అనుకున్నా కూడా..అందరం బాధను దిగమింగుకున్నామని, కేసీఆర్ చెప్పాడని, గులాబీ జెండా వేసుకున్నాడని ఆయన గెలుపు కోసం కష్టపడి పనిచేశామని, ఓట్లువేసి గెలిపించి అసెంబ్లీకి పంపామని గుర్తు చేశారు. అలాగే నాకు, దాస్యం వినయ్ భాస్కర్ కు , మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఇలా ఎంతో మందిని కడియం మోసం చేశారని గుర్తు చేశారు. స్టేషన్ ఘన్ పూర్ కు అండగా ఉంటా. నాది స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గమని, నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని పల్లా స్పష్టం చేశారు. నేను ప్రస్తుతం జనగామలోనే నివాసముంటు న్నానని, పోలీసు, రెవెన్యూ, ఇతర ఏ పనులు ఉన్నానా దగ్గరకు రావాలని సూచించారు. పార్టీని వీడి పోయినోళ్లంతా ద్రోహం చేశారన్నారు.

పొద్దు తిరుగుడు కోటా విడుదల చేయాలి

- రైతులు ఇబ్బంది పడుతున్నారు
- రైతు సమన్వయ సమితి సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి

సిద్దిపేట, ఏప్రిల్ (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం పొద్దుతిరుగుడు కొనుగోలు కోటా విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు సమన్వయ సమితి సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి అన్నారు.. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కోట విడుదల చేసి పొద్దుతిరుగుడు కొనాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట మార్కెట్ యార్డులో నిరసన తెలుపుతున్న రైతులకు బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం రైతులతో కలిసి వారు మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఆరుతడి పంటలను, వాణిజ్య పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించిందని..... అందుకే ఎక్కువమంది రైతులు వాణిజ్య పంటలవైపు మల్లారని గుర్తు చేశారు.. అయితే కేంద్ర ప్రభుత్వ కోట ముగియడంతో సిద్దిపేట మార్కెట్ యార్డులో పొద్దుతిరుగుడు కొనుగోలు నిలిచిపోయాయని అన్నారు.. మార్కెట్ యార్డుకు తీసుకువచ్చిన పొద్దుతిరుగుడు కొనుగోలు చేయకపోవడంతో ఇక్కడే పడిగాపులు కాయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వ కోటా విడుదల చేసి పొద్దుతిరుగుడు కొనేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.. లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

కెసిఆర్ కుంభకర్ణ నిద్రలేచి వచ్చాడు

- మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడు
- విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 01 (జనం సాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం స్వచ్ఛమైన ప్రజా పాలన అందిస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు సోమవారం హనుమకొండలోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ కుంభకర్ణ నిద్రలేచి వచ్చాడని అన్నారు. రైతులతో ఏనాడు ప్రత్యక్షంగా కలవని కెసిఆర్ రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కూతురు కవిత జైలుకెళ్లిన నాటి నుండి మతిస్థిమితం కోల్పోయి కేసీఆర్ మాట్లాడుతున్నాడని కే ఆర్ నాగరాజు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకులం కాదు సేవకులమని అదే బాటలో నిజమైన పరిపాలన అందిస్తున్నట్లు వివరించారు. కాళేశ్వరం కెసిఆర్ కు ఏటీఎం లెక్క పని చేసిందని అన్నారు. చట్టసభల్లోకి వచ్చే మాట్లాడని కేసీఆర్ ప్రజలకు ఏం న్యాయం చేస్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రభుత్వం అని వివరించారు. రైతుబంధు ద్వారా కోట్ల రూపాయల స్కాం జరిగిందన్నారు. గత ప్రభుత్వ అవినీతి అక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి ఒక్కొక్కటి బయటికి తీస్తున్నాడని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై కాగ్ ఇచ్చిన నివేదికను గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందన్నారు. 2014 నుంచి 2023 వరకు 6000 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని దీనికి కారణం గత ప్రభుత్వ విధానాలు అన్నారు కెసిఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం కావాలని బయటకు వచ్చి చేసేది ఏం లేదని ఎమ్మెల్యే నాగరాజు చెప్పారు ప్రజలు కాంగ్రెస్ పక్షాన ఉన్నారని కడియం శ్రీహరిని కాంగ్రెస్ లోకి తీసుకోవడం అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే నాగరాజు వివరించారు. గడీల పాలన బద్దలు కొట్టినాకనే చాలామంది కాంగ్రెస్ లోకి వస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్ మారినేని రవీందర్రావు, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ ఆంగోతు అరుణ, వెంకట్ రెడ్డి, దేవేందర్రావు, శేఖర్ రావు, కృష్ణారెడ్డి, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

చెన్నూర్, ఏప్రిల్, 01 (జనం సాక్షి) : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పార్లమెంట్ ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి పలు సూచనలను సలహాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కడియం శ్రీహరిని కలిసిన కాంగ్రెస్ సీనియర్ నేతలు

జనగామ బ్యూరో, ఏప్రిల్ 01(జనంసాక్షి) : స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి కడియం కావ్య ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సోమవారం ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు పి ఏ సి ఎస్ చైర్మన్ గంగిడి నరసింహారెడ్డి, చీమలపాటి రవీందర్, నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు గారి మహేందర్ రెడ్డి, రఘునాథపల్లి ఎంపీటీసీ సభ్యురాలు పేర్ని రవి, ఉష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని ఆయన కోరారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105